బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
వినోదానికి కథలు, సీరియల్సు, విజ్ఞానానికి వివిధ శీర్షికలు, ప్రతి పేజీలో రంగులతో పిల్లలను, పెద్దలనురంజింప చేసే 'బాలరంజని' తప్పక చదవండి..

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాద్ బుధవారం 4-2-87 సంపుటం : 73 సంచిక : 299 పుటలు : 8 + రంగుల రాట్నం వెల : 90 పైసలు

For Distinctive craftsmanship in gold jewellery Rely on Bapalal. A renowned name for over 70 years
బాపాలాల్ & కో జ్యూయలర్స్
29 ఎమ్.జి. రోడ్, చెన్నై-600 003
ఫోన్: 564397 & 564398
టెలి: BAPALALCO

అకాలీదళ్‌లోని అన్ని వర్గాలూ రద్దు: సిక్కుప్రధానాచార్యులు హుకుంనామా

అమృతసర్, ఫిబ్రవరి 3: అకాలీదళ్ పేరుతో చలామణి అవుతున్న అన్ని పార్టీలను రద్దు చేస్తూ బడుగుడు సిక్కు ప్రధానాచార్యులు మంగళవారం రాత్రి జారీచేసిన హుకుంనామా సంబంధిత వర్గాల్లోనే కాక మొత్తం రాజకీయవర్గాల్లో తీవ్ర సంచలనం సృష్టించింది.

పంజాబ్‌లో పెత్తనం చలాయిస్తున్న అకాలీదళ్ (ఎల్) వర్గం నాయకుడు, ముఖ్య మంత్రి శ్రీ సుర్జిత్ సింగ్ బర్నాలాను ఈ హుకుంనామా ఇరకాటంలో పడేసింది.

స్వర్ణదేవాలయభవన సముదాయంలో రోజంతా చర్చలు ముమ్మరంగా జరిగిన పిమ్మట బడుగుడు సిక్కు ప్రధానాచార్యులు ఈ హుకుంనామా జారీ చేశారు. అకాలీదళ్ పేరుతో చలామణీ అయ్యే అన్ని వర్గాల రాష్ట్రస్థాయి అధ్యక్షులు, జిల్లా శాఖల అధ్యక్షులు ఈనెల 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపుగా రాజీనామా చేయాలని కూడా ఈ హుకుంనామా ఆదేశించింది.

రాజీనామాలు అందినఅనంతరంఐక్యతకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ హుకుంనామా వివరించింది. అకాలీ జాతీయోద్యమానికి పూర్వం నుంచీ అకాలీదళ్ ప్రధానాచార్యులు ప్రొఫెసర్ దర్శన్‌సింగ్, భాయీ జస్వంత్ సింగ్, భాయీసాహిందర్‌సింగ్, గియానీ పూరన్‌సింగ్, గియానీ కాశ్మీర్‌సింగ్‌లు కూడా ఈ హుకుంనామా వర్తిస్తుంది. శ్రీ అకాలీదళ్‌లో ఎటువంటి అధైక్యత లేని కారణంగా దానికి ఈ ఆదేశాలు వర్తించవు.

అకాల్‌తఖ్త్ ప్రధానాచార్యులు ప్రొఫెసర్ దర్శన్‌సింగ్, భాయీ జస్వంత్ సింగ్, భాయీసాహిందర్‌సింగ్, గియానీ పూరన్‌సింగ్, గియానీ కాశ్మీర్‌సింగ్‌లు ఈ హుకుంనామాపై సంతకాలుచేశారు.

"అకాలీదళ్ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమేకాదు. అదినిక్కుపరిధికు చెందిన ఒక సంస్థ, మానవ సంక్షేమానికి, సైతానికి అది ప్రతీకగా నిలిచింది" అని హుకుంనామా వివరిస్తూ ఇంకాఇలా తెలిపింది.

"గత కొంత కాలంగా రాజకీయ పరిస్థితుల కారణంగా నైతికేనేమి, స్వార్థపరశక్తులవల్లనైతేనేమి అకాలీదళ్ పార్టీ చిన్నచిన్న ముక్కలుగాకింద చీలిపోయింది. ఫలితంగా దానిశక్తికోల్పోయింది. యిది నిక్కులు విచారించాల్సిన విషయం".

ప్రధానాచార్యులు ఇచ్చిన ఆదేశాలను శిరసావహించగలమని ఇప్పటికే వివిధ అకాలీవర్గాలు ప్రకటించాయి.

సిక్కు ప్రధానాచార్యులు గత కొంత కాలంగా అకాలీదళ్‌కు చెందిన అన్ని వర్గాల నాయకులతోనూ ముమ్మరంగా చర్చలు జరుపుతున్నాయి. యునైటెడ్ అకాలీదళ్ అధ్యక్షుడు దాదా జోగిందర్ సింగ్, మునుపటి తల్వాండీ అకాలీదళ్ నాయకుడు శ్రీ జగదేవ్‌సింగ్ తల్వాండి, దాదర్ అకాలీదళ్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ గుర్దేవ్‌సింగ్ దాదర్, పరకొండడ అధికార అకాలీదళ్ (ఎల్) నాయకులతో కూడా వీరు చర్చలు జరిపారు.

అకాలీదళ్‌లో ఐక్యతాసాధనే తమ ధ్యేయమనీ, అకాలీ ప్రభుత్వంలో చోక్యంచేసుకునే ఉద్దేశం తమకు లేదని ప్రధానాచార్యులు స్పష్టంచేశారు.

అకాలీదళ్‌లోని అన్నివర్గాల ప్రయోజనాలను పరిరక్షించడం జరుగుతుందని వీరే హామీ ఇచ్చారు.

సిక్కు ప్రధానాచార్యులు ఇంతకు మించి వివరాలు వెల్లడించలేదు. అయితే అకాలీదళ్‌కు చెందిన అన్ని వర్గాల నాయకులతో ఒక అధ్యక్షమండలిని ఏర్పాటు చేసే యోచనపై వీరు దృష్టి కేంద్రీకరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

ఎమర్జన్సీ సమావేశం

రాష్ట్రంలో తలెత్తిన తాజా రాజకీయ పరిణామాలను (హుకుంనామా) పరిశీలించడానికి పార్టీ కార్యవర్గ సభ్యులు సంహోదార్లు, జిల్లా విభాగాల అధ్యక్షులు బుధవారం సాయంత్రం అత్యవసరంగా సమావేశం కావాలనిముఖ్యమంత్రి, అకాలీదళ్ అధ్యక్షుడు శ్రీబర్నాలా ఆదేశించినట్లు పండిగఢ్ వార్తలు తెలుపుతున్నాయి.





బ్రెజ్నేవ్ అల్లుడి అరెస్టు

మాస్కో, ఫిబ్రవరి 3: దివంగత సోవియట్ అధినేత లియోనిడ్ బ్రెజ్నేవ్ అల్లుడు యూరిచుర్కిన్‌పోడ్‌ను అవినీతి లంచగొండితనం అభియోగంపై అరెస్టు చేశారు.

బ్రెజ్నేవ్ హయాంలో చుర్కిన్‌పోడ్ ప్రధమ డిప్యూటీ ఇంటీరియర్ మినిస్టర్‌గా వుండేవారు.

అయన అరెస్టుకు గురించివిలేఖరులు విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ జెన్నాడి గెరాసిమోవ్‌ను ప్రశ్నించగా "అవును అయన అరెస్టు చేయబడ్డారు. అవినీతి, లంచగొండితనం అయనపై గల అభియోగాలు. దర్యాప్తు సాగుతున్నది. అని జవాబిచ్చారు.

అవినీతి అణాచివేతకు ఎన్. టి. ఆర్. దీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 3: అవినీతిని నిర్మూలించే విషయంలో కృతనిశ్చయంతో వున్నామనీ, అవినీతిపరులైన ప్రభుత్వోద్యోగులను కఠినంగా శిక్షించడం జరుగుతుందనీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు ఉద్ఘాటించారు.

అవినీతి నిరోధకశాఖ (ఎ. సి.బి) అధికార్ల నాల్గవ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి అవినీతిపై ఎ.సి.బి. వారు ఎంతగా వ్యవస్థీకృతమైతే అది కొనసాగుతూనే వుండటం శోచనీయమని అన్నారు.

"అవినీతిని నిర్మూలించడం నాపై విశ్వాసం ఉంచిన ప్రజల ఎడల నాకు గల విద్యుక్తధర్మం" అని అయన అన్నారు.

వివిధదశాబ్దాల అవినీతి పద్ధతులను కనిపెట్టి లంచగొండి ఉద్యోగులను పట్టుకోవడంలో అధికారులు కొత్త వ్యూహాలూ, పద్ధతులు అవలంభించాలని ముఖ్యమంత్రి కోరారు. ఎ.సి.బి. కార్యక్రమాలకు పూర్తి మద్దతు యిస్తున్నామంటూ మెదల్చాలు, ముఖ్యమంత్రి సిద్ధం గెలుచుకొన్న వారిని అయన అభినందించారు.

ఎ.సి.బి.వారి ప్రచురణలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

ఎ. సి. బి. డైరెక్టర్ జనరల్ శ్రీ సుశీల్‌కుమార్ తమ స్వాగతోపన్యాసంలో తమ శాఖ విజయాలను వివరించారు. అదనపు డైరెక్టర్ శ్రీ పి.ఎస్ రవి వందన సమర్పణ చేశారు.

30 వేలు మాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 3: ఇంటి ముందు పార్కు చేసిన స్కూటర్‌లో పెట్టిన రు. 30 వేల నగదు రాత్రి మాయమయిన సంగతి తెలియవచ్చింది.

వి. పాండురంగయ్య అనే వ్యక్తి నేటి ఉదయం మర్మాగూడ ప్రాంతంలోని తన బావ ఇంటికి స్కూటర్‌పై వెళ్ళాడు. లోపల మాట్లాడేందుకు స్కూటర్‌ను డైరెక్టుగా పార్కుచేసి వెళ్ళి తిరిగి వచ్చేటికి అందులో పెట్టిన రు. 30 వేలను ఎవరో కొట్టేశారు. మాదన్నపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాతావరణం

గరిష్ఠ ఉష్ణోగ్రత	30 డి.సె.
కనిష్ఠ ఉష్ణోగ్రత	17 డి.సె.
గాలిలో తేమ	20 శాతం

గూర్ఖాలాండ్ ఆందోళన సస్పెన్షన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: ప్రత్యేక గూర్ఖాలాండ్ కోసం డార్జిలింగ్ ప్రాంతంలో రెండు సంవత్సరాలుగా సాగిస్తున్న ఆందోళనకు రెండు నెలల పాటు నిలుపు చేస్తున్నట్లు గూర్ఖా నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ నాయకుడు శ్రీ సుభాష్ గీషింగ్ ప్రకటించారు.

భారతదేశంలో స్థిరపడిన గూర్ఖాలకు పూర్తి పౌరహక్కులు ప్రసాదిస్తూ నోటిఫికేషన్ జారీ చేసే ఎన్నాళ్లు పరిశీలించగలమని కేంద్ర ప్రభుత్వం హామీ యిచ్చిన మీదట ఆందోళన సస్పెండ్ చేయబడింది.

భారత గుర్ఖాలకు కిరాయి సైనికులు, విదేశీయులు అనే అపప్రథ రాకుండా చూడటానికి భారత గూర్ఖా రెజిమెంట్ పేరిట ఒక ప్రత్యేక పటాలాన్ని ఏర్పాటు చేయాలన్న ఫ్రంట్ డిమాండ్‌ను కూడా కేంద్రం పరిశీలించగలదు.

హోంమంత్రి శ్రీ బూటాసింగ్ జరిపిన చర్చలలో ఈ మేరకు ఒక అవగాహన కుదిరింది. ఆందోళన సస్పెన్షన్ అమలు జరిగేట్లు చూడటానికి శ్రీ గీషింగ్ బుధవారంనాడు డార్జిలింగ్ వెళ్తున్నారు.

తమ ఉద్యమం శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా కొనసాగుతుందని శ్రీ గీషింగ్ శ్రీ బూటాసింగ్‌కు హామీ ఇచ్చారు. చర్చిన బెంగాల్ ప్రభుత్వపు ఏరికోరో కేంద్రానికి, ఫ్రంటుకు మళ్ళీ యిప్పుడు చర్చలు ప్రారంభమైనాయి కాబట్టి ఆందోళన పూర్తిగా విరమించాలని శ్రీ బూటాసింగ్ కోరాడు.

భారత రాజ్యాంగం క్రింద జాతీయ భాషా విభేదాలతో నిమిత్తం లేకుండా అందరికీ సమాన హక్కులు ఉన్నాయని, రాజ్యాంగ పద్ధతులలో శాంతియుతంగా ప్రజలు తమ కోర్కెలు సాధించుకోవచ్చునని శ్రీ బూటాసింగ్ అన్నారు.

పౌరసత్వానికి సంబంధించి శ్రీ గీషింగ్ సవివరమైన ప్రతిపాదనలను దేశీయాంగ శాఖకు సమర్పించాలని ఈ చర్చలలో అంగీకరించబడింది.

ఫిబ్రవరి 7వ ప్రధాని డార్జిలింగ్ వచ్చినప్పుడు గూర్ఖాప్రాంత్ హార్దిక స్వాగతమివ్వనుందని శ్రీ గీషింగ్ చర్చల అనంతరం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.

ప్రత్యేక గూర్ఖాలాండ్, నేపాలీ భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూలులో చేర్చటం, నేపాలీకి అధికారభాషలలో ఒకటిగా గుర్తించటం ముప్పుగు ఫ్రంట్ డిమాండులను గురించి ఈ ప్రకటనలో ఎలాంటి ప్రస్తావన లేదు.

విలేకరులు ఈ విషయాలను గురించి ప్రశ్నించగా తమ ప్రకటనలో పేర్కొన్నదానికి మించి చెప్పేదేమీ లేదని శ్రీ గీషింగ్ అన్నారు.

నగరంలోని యూసుఫ్‌పురా మురికివాడల్లో పర్యటిస్తున్న కేంద్ర సంక్షేమమంత్రి శ్రీమతి దాజ్‌పేయి.

మురికివాడల పట్ల రాష్ట్రప్రభుత్వం అశ్రద్ధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 3: జంటనగరాలలోని మురికివాడల్లో నివసించే ప్రజల పరిస్థితి దయనీయంగా వున్నదనీ, వారి సమస్యలు పరిష్కరించే విషయమై రాష్ట్రప్రభుత్వం సరయిన శ్రద్ధచూపటంలేదని కేంద్ర సంక్షేమ-పర్యావరణ శాఖమంత్రి శ్రీమతి రాజేంద్ర కుమారి బాజ్‌పాయ్ విమర్శించారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ సంఘం యూసుఫ్‌పురాలో మంగళవారం రాత్రి ఏర్పాటుచేసిన జంటనగరాల మురికివాడల సంక్షేమ సమావేశంలో శ్రీమతి బాజ్‌పాయ్ ప్రసంగిస్తూ పై విషయం చేశారు. గత 1984లోనే పర్యావరణ సంబంధించిన సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టామనీ, అయితే దీనిని సవరణలు చేయమని సూచనలు అందినమీదట ఒక కమిటీని ఏర్పాటుచేశామని ఆమె తెలిపారు.

కమిటీ నివేదిక అందగానే అందులోనే సిఫారసులను అనుసరించి సవరణలతో బిల్లును తెస్తామనిఆమె పేర్కొంటూ పర్యావరణ శాఖ ఏర్పాటు చేయటం మాత్రం స్వాగతించేదేనని అయితే పర్యావరణ పరిరక్షణ కోసం వినియోగించే అవసరాలు లేకపోలేదని ఆమె చెప్పారు.

గ్రామ-పట్టణ స్థాయి ప్రజల సంక్షేమంకోసం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు సమకూరుస్తుంటే అయితే ఏ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలో రాష్ట్రాలే నిర్ణయించుకోవాలనీ, కొన్ని రాష్ట్రాలు అలాచేయకుండా దోరపాలేసుకుంటున్నాయని ఆమె పేర్కొన్నారు.

ప్రజలందరికీ సామాజిక - ఆర్థిక న్యాయాన్ని కల్పించాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని శ్రీమతి బాజ్‌పాయ్ అంటూ 1990 నాటికి దేశమంతటా పాందాలికలందరికీ ఆశ్రయాన్ని చేయాలని నిశ్చయించినట్లు చెప్పారు.

శ్రీశైలం నుంచి కృష్ణా జలాలను జంటనగరాలకు తరలించవచ్చనీ, శ్రీనివాసరావు కమిటీ రిపోర్టు అమలుపరచమని కాని శాసనసభలో చెప్పినప్పుడు శ్రీనివాసరావు కమిటీ నివేదిక లేనే లేదని శ్రీ ఎన్టీ ఆర్ అన్నారని శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. జానారెడ్డి పేర్కొంటూ 'రాష్ట్రానికి ఏం చెప్పాల్సివస్తే అన్నదాపు పరిశీలించి అమలుపరుస్తాం' అని వ్యాఖ్యానించారు. శ్రీ జానారెడ్డి ముఖ్యమంత్రిని ముమ్మారు తూగారు "దాన్యాయమా" అని వ్యాఖ్యానించారు.

జంటనగరాలకు గోదావరి జలాలో, కృష్ణా జలాలో తరలించే కార్యక్రమం చేపట్టితే తెలుగుగంగకు కేటాయించిన దాంట్లో 10 శాతం నిధులు కేటాయించుకుంటామని అయన అన్నారు.

ఉద్యోగార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం కలుగజేస్తోందని అయన ఆక్షేపించారు.

ఈ సభకు శ్రీ కె. ఎం. ఖాన్ అధ్యక్షత వహించారు.

నక్సలైట్ కార్యకర్త హత్య

చండీగఢ్, ఫిబ్రవరి 3: పంజాబ్ రాష్ట్రంలోని పేర్కొన్న ప్రాంతాల్లో గడిచిన 24గంటల కాలంలో ఉగ్రవాదులు ఒక నక్సలైట్ కార్యకర్తనుకాల్చిచంపారు. మరో నలుగురిని గాయపరచారు. అదనపు జిల్లా న్యాయమూర్తి విచారణకు నిర్ణయించారు.

ఇదిలాఉండగా పరిహద్దు జిల్లా గురుదాస్‌పూర్‌లోని మరో 8 గ్రామాల్లో కర్ఫ్యూ విధించారు.

అమృతసర్ సమీపంలోని సంసారా గ్రామంలోని పంజాబ్ పోలీసు దాడులను, పోలీసుల్ఫాన్‌లో కూడా ఇదే ప్రయత్నాలను దోచుకోవడానికి జరిగిన ప్రయత్నాన్ని అప్రమత్తంగా ఉన్న గార్డ్, గ్రామస్థులు కలిసి విఫలం చేశారు.

జాతీయ భద్రతా చట్టంకింద గత నవంబర్‌లో అరెస్టయిన నక్సైట్యఅకాలీదళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ రంజిత్ సింగ్ బ్రహ్మపురాను, అయన అల్లుడు శ్రీ జస్వంత్‌సింగ్‌ను కపూర్తలా జైలు నుంచి సోమవారం రాత్రి విడుదల చేశారు.

మండల, జిల్లాపరిషత్తుల్లో జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్ సౌకర్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 3: షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, మహిళలు, వెనుకబడిన తరగతులకు ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్తులు, జిల్లా పరిషత్తులు, జిల్లా అభివృద్ధి సంక్షేమ సంఘాల చట్టం, 1987లో రిజర్వేషన్ కల్పించారు.

జనాభాలోని వారిపాలి నిష్పత్తి ప్రాతిపదికగా ఈ రిజర్వేషన్ నిబంధనలు ఉండుంది. షెడ్యూల్డు కులాలకు 15 శాతం, షెడ్యూల్డు తెగలకు 6 శాతం, మహిళలకు 9 శాతం వెనుకబడిన తరగతులవారికి 20 శాతం రిజర్వేషన్ ఉండుందని ఇప్పటి నిబంధనల ఒక అధికారి పత్రిక పేర్కొన్నది.

మచిలీపట్నం, ఫిబ్రవరి 3: ఉపరితలపై నుంచి, సుంకర వృష్టి పరితంగా కోవిడ్ వార్డులో పనులు ప్రారంభమైనట్లు, మచిలీపట్నంలో 28 మంది మృతిచెందినట్లు.

భారత్-పాక్ చర్చల్లో పురోగతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: సరిహద్దుల వద్ద సేనలను మోహరించిన భారత్-పాకిస్తాన్‌లు ఉద్రిక్తతను తగ్గించటానికి కార్యదర్శుల స్థాయిలో ప్రారంభించిన సంప్రదింపులలో ఒక ఒప్పందానికి చేరువ అవుతున్నట్లు కనిపిస్తున్నది.

"ఉద్రిక్తతను తగ్గించటానికి తీసుకొనదగు చర్యలను రూపొందించటంలో ముందుకు సాగుతున్నట్లు ఉభయపక్షాలూ గుర్తించాయి" అని అధికార ప్రతినిధి ఒకరు పత్రికలవారితో అన్నారు.

నార్గపరోజు ప్రొద్దుట, మధ్యాహ్నం రెండు విడతల చర్చలు జరిగిన విషయాన్ని విదేశాంగ కార్యదర్శి అబ్దుల్ సత్తార్ మన విదేశాంగ మంత్రి శ్రీనరసింహారావుకు వివరించి కనిపించి 45 నిమిషాలు మాట్లాడారు. ఈ సమావేశానికి భారత ప్రతినిధి బృందం నాయకుడు శ్రీ గీన్ సాల్వెజ్ ఉభయ దేశాల రాయబారులు కూడా హాజరైనారు.

ఆ తరువాత ఉభయబృందాలూ రాత్రి తిరిగి సమావేశమైనాయి.

నేవల్ ఉపసంహరణ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారా అని ఆంతరమందు విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా "చర్చలలో ప్రగతిని ఉభయవర్గాలూ గుర్తించాయని చెప్పనుచేయటిదాకా చేచివుండండి" అని విదేశాంగ ప్రతినిధి అన్నారు.

రెండురోజుల్లో ముగుస్తాయనుకున్న చర్చలు అయిదవ రోజుకు కూడా పొడిగించబడుతున్నాయనీ, అందువల్ల ఈ రాత్రి కేదో ఒకటి తెలుస్తుందని ఆశిస్తున్నట్లు అయన అన్నారు.

కొద్ది పెట్టుబడి, అధిక దిగుబడికై కృషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3: వ్యవసాయ రంగంలో ఉత్పత్తి తగ్గకుండా పెట్టుబడులను తగ్గించేందుకు మార్గాలను అన్వేషించడంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, శాస్త్రవేత్తలు కీలక పాత్ర వహించాలని ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ అబిడ్ హుసేన్ సూచించారు.

దేశంలో వ్యవసాయం ప్రస్తుతం పెట్టుబడులో కూరుకుపోవున్నదనీ, అందువల్ల పెట్టుబడులను తగ్గించేందుకు కృషిజరగాలని అయన అన్నారు.

యాజమాన్య పద్ధతులద్వారా ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనీ, అంతేగాక శాస్త్ర విజ్ఞానం ద్వారా అతివృష్టి, అనావృష్టిలను తట్టుకొనేవిధంగా పంటల రక్షణకు అవకాశాలు వున్నాయని అయన చెబుతూ, ఈ మార్గాలలో వ్యవసాయ శాస్త్రవేత్తలు విశ్వవిద్యాలయాలు ప్రధాన పాత్ర వహించవలసి వున్నదని అయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ 20వ స్నాతకోత్సవంలో శ్రీ అబిడ్ హుసేన్ మంగళవారం స్నాతకోపన్యాసంఇస్తూ దేశంలోనిరంతరమైన సాగుకోసం తెచ్చే అవకాశం దాదాపు అయిపోయిందన్నారు. రాబోయే 20 ఏళ్ళలో వ్యవసాయానికి సీడు గూడా లభ్యమయ్యే అవకాశం క్షీణించే అవకాశం ఉన్నదని అయన అంటూ, కనీసం నీటి వనరులో పంటలు పరిరక్షిస్తే దిగుబడినిచ్చే విధంగా పరిశోధనలు జరపవలసి ఉన్నదన్నారు.

1950-51లో దేశంలో 51 మిలియన్ టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి కాగా, 1984 నాటికి అది 152 మిలియన్ టన్నులకు పెరిగిందనీ, 1986లో ఆహారధాన్యాలు ఉత్పత్తి దాదాపు 151 మిలియన్ టన్నులు ఉండగలదనిఅంచనా వేసినట్లు శ్రీ హుసేన్ తెలిపారు.

1950-51లో హెక్టారుకు సగటున 552 కిలోల ఆహార ధాన్యాలు ఉత్పత్తికాగా, 1983-84 నాటికి హెక్టారుకు 1163 కిలోలకు పెరిగిందని అయన చెప్పారు.

వ్యవసాయ రంగంలోరాబోయే గడ్డు స్థితిని శాస్త్రవేత్తలు గుర్తించి, వాటి పరిష్కారానికి తమ పరిశోధనలను కేంద్రీకరించాలనీ, వారి పరిశోధన ఫలితాలు గూడా సామాన్య, అల్పకమతాల పరిస్థితులలో అందరికీ అందుబాటులో ఉండాలని అయన సూచించారు.

స్నాతకోత్సవానికి లభ్యమైన పరిచిన విశ్వవిద్యాలయ అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి వ్యవసాయ పట్టభద్రులకు పట్టాలను బహూకరించారు. అంతేగాక ప్రతిభావంతులైన కొందరు విద్యార్థినీ విద్యార్థులకు గవర్నర్ బంగారు పతకాలను, పుస్తకాలను అందజేశారు. విశ్వ విద్యాలయంలో గణనీయ కృషి చేసిన ఉపాధ్యాయులు డాక్టర్ జి. సుబ్రహ్మణ్యం, శ్రీమతి ఎ. మహాలక్ష్మి, డాక్టర్ కె. సంప్రసాదరావు, డాక్టర్ కె. వి. సుందరరావు, డాక్టర్ వి. రవీంద్రరెడ్డి, డాక్టర్ వి. విజయలు గవర్నర్ రు. 500 వంతున నగదును మెమెంటో, యోగ్యతా పత్రాలను అందజేశారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎ. అప్పారావు స్వాగతం చెబుతూ, కొత్తగా పురికల్ పరిస్థుల వద్ద చేపట్ట పరిశోధన కేంద్రాల స్థాపనకు విశ్వవిద్యాలయం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిందనీ, అవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని చెప్పారు.

నిరసన ప్రదర్శన

ఒక ప్రక్క విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం జరుగుతుండగా, వ్యవసాయ పట్టభద్రులకు ప్రభుత్వం ఉపాధి కల్పించకుండా వారిని నిరుద్యోగులుగా ఉంచినందుకు నిరసనగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థుల సంయుక్త కార్యాచరణ సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి.

తమ కోర్కెలు పరిష్కరింపబడే వరకు ఈ రోజునుండి నిరవధిక సమ్మె జరుపుతున్నట్లు సంయుక్త కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ జి. విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

రాష్ట్రప్రభుత్వంచే వ్యవసాయ అధికారుల నియమకం చెంతనే జరగాలనీ, వ్యవసాయఅధికారుల నిష్పత్తిని 1:1:3 దామాషాలో భర్తీచేయాలని వారు కోరుతున్నారు.

ఏటా మూడు కళాశాలలనుండి 300 మంది వ్యవసాయ పట్టభద్రులు వస్తున్నారనీ, వ్యవసాయశాఖలో గత ఏడేళ్ళుగా ఒక్క విద్యార్థిని గూడా చేర్చకోవడం జరగలేదని అయన తెలిపారు.

విద్యార్థులు తమ కోర్కెలతోగూడిన విజ్ఞప్తి పత్రాన్ని గవర్నర్‌కు సమర్పించారు.

కాలేజీలో ఆత్మహత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 3: దాగ్ అండర్ పేటలోని ఒక జూనియర్ కాలేజీలో ఒక ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్ ఉరి పోసుకొని చనిపోయాడు. ఈ ఆత్మహత్యకు గల కారణాలింత వరకు తెలియలేదు.

శ్రీరామచంద్ర జూనియర్ కాలేజీలో ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేసే ఎం. వి. వి. సత్యనారాయణ (30) కిటికీకి ఉరివేసుకు వేలాడుతుండగా మంగళవారం ఉదయం కనుగొన్నారు. సోమవారం సాయంకాలం బయటకు వెళ్ళిన గంటలు గడుచుతూ అర్ధరాత్రి దాటినా సత్యనారాయణ కూడా ఇంటికి చేరకపోయేసరికి అతనికి ఆందోళన కలిగి రాత్రి పోయేసరికి అతను మళ్ళీ కాలేజీకి ఎప్పటివాడో తెలియదని కళాశాల వర్గాలు తెలిపాయి.

కళాశాల మొదటి అంతస్థు నిర్మాణదశలో వున్నదనీ, అక్కడ ఒక వైలాన్ తాడు మెడకు బిగించుకొని ఆత్మహత్య చేసుకున్నారని ఆ వర్గాలు తెలిపాయి. ఆత్మహత్యకు కారణాలేమిటో తెలియకపోయినప్పటికీ, అతను చాలా సెన్సిటివ్ అయినందువల్ల ఆత్మహత్య చేసుకొని వుంటాడని తాము భావిస్తున్నట్లు వారు తెలిపారు.

భార్యా ఇద్దరు పిల్లలతో రామంతపూర్ సమీపంలోని శ్రీనివాసపురంలో నివసించే సత్యనారాయణ పశ్చిమ గోదావరి జిల్లాకు చెందినవాడు. ఆత్మహత్య కుగల కారణాల విషయమై అండర్ పేట పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

అన్నిరంగాలలోనూ పురోగమనమే

వరంగల్, ఫిబ్రవరి3: రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన విప్లవ సందేశం పక్షకాలను ఆకర్షణ పక్షకాలుగా అభివర్ణించడం సబబుకాదని రాష్ట్రహోం శాఖామాత్యులు శ్రీవసంత నాగేశ్వరరావు మంగళవారం పత్రికా విలేఖరుల సమావేశంలో స్పష్టం చేశారు.

మంత్రి శ్రీయతిరాజారావు కూడా ఆయన వెంట వచ్చారు. శ్రీ వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ గతనాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్రం అన్ని రంగాలలోను పురోగమించిందని, 1982-83 బడ్జెటు కాలానికి కేటాయించిన అర్థిక మొత్తాలతో పోల్చి చూస్తే ఈ విషయం స్పష్టమౌతుందని తెల్పారు.

1982-83 బడ్జెటు కాలంలో ఇరిగేషన్ కాలవ కు. 230 కోట్లు కేటాయిస్తే 1986-87 బడ్జెటు కాలానికి రు. 360 కోట్లు కేటాయించడరి జరిగిందని, అలాగే అదనంగా 2.99 లక్షల హెక్టార్ల భూమిని సాగులోకి తేవడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంలో ఆయన రాబోయే బడ్జెటు కాలంలో ఇరిగేషన్‌కు రు. 500 కోట్లు కేటాయించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పిన మాటలను గుర్తు చేశారు.

1982-83లో బడ్జెటు కేటాయింపు రు. 540 కోట్లు ఉంటే 1986-87 బడ్జెటు కాలానికి అది రు. 1200 కోట్లకు పెరిగిందని, నాలుగు సంవత్సరాల క్రితం కేవలం రు. 150 కోట్లు కేటాయిస్తే ప్రస్తుత బడ్జెటు కాలానికి రు. 540 కోట్లు కేటాయించారని ఆయన వివరించారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశ కొనసాగింపునకు ప్రపంచ బాంకు నుండి రు. 240 కోట్ల సహాయం తీసుకోవడం జరిగిందని, శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు పరియు తెలుగు గంగ మున్నగునవి రాష్ట్రాభివృద్ధిని తెల్పే అంశాలని శ్రీ వసంత నాగేశ్వరరావు చెప్పారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా వరంగల్లులో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం.

అధ్వాన్నస్థితిలో ఆలూరు సంతమార్కెట్

ఆలూరు, ఫిబ్రవరి 3 : ఆలూరు పట్టణంలో కూరగాయం మార్కెట్‌లో కనీస సౌకర్యాలుకూడా కొరవడి అధ్వాన్న స్థితిలోవుంది.

దాదాపు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటైన యీ మార్కెట్ ప్రస్తుత జనాభా అవసరాలను తీర్చేదిగాలేదు. దానికి ఒకసారి జరిగే సంతలో స్థానికులే కాక పరిసరాలలోని 20 గ్రామాలవారు కూడా వస్తారు వీరికి పశువుల బేరాలు కూడా విపరీతంగావుంది.

ఒకొక్క దుకాణంద్వారా దాదాపు 50 మంది గుమికూడి వుంటారు. మార్కెట్‌లోవున్న రెండు దుకాణ సముదాయాలలో బిచ్చగాళ్లు కాపురం వుండున్నారు. ఈ మార్కెట్ ఆవరణలోనే మాంసం మార్కెట్ కూడా వుండటంలో మరింత యిబ్బందిగా ఉంది.

మహిళలకు, పురుషులకు విడిగా మరుగుదొడ్లు వున్నప్పటికీ పారిశుద్ధ్య లోపంవల్ల దుర్గంధపూరితంగావున్నాయి. పైగా మార్కెట్ సమీపంలోనే మురుగు కాలువ పారుతుండటంతోమరింత అసౌకర్యంగావుంటోంది. అక్కాలువలోపందులు కూడా విహరిస్తుంటాయి.

సంతజరిగే బుధవారం తప్ప మిగిలిన రోజుల్లో మార్కెట్ అంతటా మరుగుబొడ్డిగా వాడుచున్నారు. తగినంత ఆదాయం వున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల సంత మార్కెట్ అభివృద్ధి చెందటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. తరచు దొంగతనాలుకూడా జరుగుచున్నాయి. వీరని అరికట్టి తగిన సౌకర్యాలు కల్పించాలని ప్రజలు మొర పెడుతున్నారు.

బియ్యం పంపిణీ సరిగా లేదు

అనుపబడ్డికార్డులవారికిసబ్సిడీబియ్యం సరఫరా సక్రమంగా జరగటం లేదని పలు గ్రామాలవారు ఆరోపిస్తున్నారు.

చాక డిపోలవారు బియ్యం, పామాలిన్ నూనెలను నేరుగా మార్కెట్‌కు తరలిస్తున్నారని, అధిక ధరలకు అమ్ముకుంటున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి.

అలూరు పట్టణంలో తె.దే. మండల నాయకుడు శ్రీ బంగారప్ప చౌదరి పలిగాన సదరు లంచం నీ చేయటం లేదని వార్డుల ప్రజలు నిరసన విభాగం సి.బి.శ్రీ సాయిబాబాకు ఫిర్యాదు చేశారు. శ్రీ చౌదరి పార్టీ అండ చూసుకొని సదరుకుల పంచాయితీలో అక్రమాలు చేస్తున్నారని వారు ఆరోపించారు.

మార్కెటులోవున్న రెండు దుకాణ సముదాయాలలో బిచ్చగాళ్లు కాపురం వుండున్నారు. ఈ మార్కెట్ ఆవరణలోనే మాంసం మార్కెట్ కూడా వుండటంలో మరింత యిబ్బందిగా ఉంది.

మహిళలకు, పురుషులకు విడిగా మరుగుదొడ్లు వున్నప్పటికీ పారిశుద్ధ్య లోపంవల్ల దుర్గంధపూరితంగావున్నాయి. పైగా మార్కెట్ సమీపంలోనే మురుగు కాలువ పారుతుండటంతోమరింత అసౌకర్యంగావుంటోంది. అక్కాలువలోపందులు కూడా విహరిస్తుంటాయి.

సంతజరిగే బుధవారం తప్ప మిగిలిన రోజుల్లో మార్కెట్ అంతటా మరుగుబొడ్డిగా వాడుచున్నారు. తగినంత ఆదాయం వున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల సంత మార్కెట్ అభివృద్ధి చెందటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. తరచు దొంగతనాలుకూడా జరుగుచున్నాయి. వీరని అరికట్టి తగిన సౌకర్యాలు కల్పించాలని ప్రజలు మొర పెడుతున్నారు.

నల్లగొండజిల్లా ప్రజా పరిషత్‌కు ఎం.ఎల్ యూనిటీ సెంటర్‌పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 3: రాబోయే నల్గొండ ఎన్నికలలో నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్ష పదవికి, రాష్ట్రంలోని 30 మండలాలలోనూ యూనిటీ సెంటర్ ఆఫ్ కమ్యూనిస్టు రివల్యూషనరీస్ ఆఫ్ ఇండియా (ఎం.ఎల్) పోటీ చేస్తుందని, మరికొన్ని మండలాల విషయం యోచిస్తున్నామని యు.సి.సి, ఆర్.ఐ. (ఎం.ఎల్) రాష్ట్ర కార్యదర్శి శ్రీ వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు.

రాయితీల కాంగ్రెస్ పాలనలోవున్న పంచాయతీరాజ్ వ్యవస్థనే తె.దే ప్రభుత్వం కొద్ది మార్పులతో పునరుద్ధరించి ప్రజల వ్యవస్థగా రూపొందించిందని శ్రీ వినోద్ అన్నారు. రాష్ట్రంలో గతంలో అధికారంలోవున్న, ప్రస్తుతం అధికారం చలాయిస్తున్న ఈ రెండుపార్టీలలక్ష్యం స్థానిక భూస్వాములను సమీకరించటమే నని వివరించారు.

భూస్వామ్య ప్రాబల్యంకొనసాగటం ప్రజాస్వామ్య పంథాకాదని, స్థానిక సంస్థల నిజమైన ప్రయోజనాన్ని తెలియచేయటానికే తాము పోటీచేస్తున్నామని ఆయన వివరించారు.

తె.దే ప్రభుత్వం కాంగ్రెస్ జాడలోనే పయనిస్తూ రాష్ట్రంలో పోలీసు రాజ్యం నెలకొల్పిందని, యీ ప్రజా వ్యతిరేక పాలనపట్ల ప్రజల భ్రమలు తొలగిపోయాయని ఆయన అన్నారు. కేంద్రంలో వున్న అధికారాన్ని వినియోగించటంతో కాంగ్రెస్ (ఐ) రాష్ట్రంలో అధికార పార్టీగానే చలామణీ అవుతోందని, తిరిగి అధికారం పొందటానికి పాటుపడుతున్న యత్నాలను అమలు చేయాలని, తె. దే. పార్టీని కూడా ఓడించాలని ఆయన పిలుపు యిచ్చారు.

భూస్వామ్య వ్యవస్థ రద్దు, దున్నేవానికే భూమి, అందరికీ ప్రజాస్వామ్య హక్కులు వంటి లక్ష్యాలతో తమ ప్రచారం ప్రారంభిస్తామని శ్రీ వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు.

శాసన సభ్యుల గార్డులు ప్రజలను కొట్టటానికి కాదు : వసంత

ఆలూరు, ఫిబ్రవరి 3: శాసన సభ్యులకు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయటం వారితో ప్రజలను, రాజకీయ నాయకులను కొట్టించటానికి కాదని గుర్తించాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు అన్నారు.

హంహర్విల్లో జి.వి. ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన బహిరంగ సభలోఆయనముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. భూస్వాములు పెత్తందారీతనం యికపై సాగదని, అలాటివారికి రానున్నమండల ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు.

ఆలూరు తాలూకా రాజకీయంగా పూర్తిగా వెనుకబడిపోయిందని, తె.దే తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అమలు కానీయకుండా కొందరు అడ్డుపడుతున్నారని సభకు అధ్యక్షత వహించిన శ్రీ వి. శ్రీరాములు ఆరోపించారు. సభలో శ్రీయుతులు తె.ఇ. కృష్ణమూర్తి వరూ5, రాజారత్నరావు, శ్రీమతి సుబ్బరత్నమ్మ తదితరులు ప్రసంగించారు.

అమెరికా ప్రతినిధి మృతి

జెనీవా, ఫిబ్రవరి, 3: నిరాయుధీకరణపై సమితి సమావేశంలో పాల్గొనే అమెరికా ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ టోనాల్‌లోవిట్ అదివారం గుండెపోటుతో మరణించారు.

ఈ సమావేశాలు మంగళవారం ఇక్కడ ప్రారంభమయ్యాయి.

మాటలకు, చేతలకు పొంతనలేదు

వేములవాడ, ఫిబ్రవరి 3 : తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదనంతర రాష్ట్రంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొని ఉన్నాయని ప్రతి ఏడూ కరువు కాటకాలతో ప్రజలు బిక్కుబిక్కుతో కాలం వెళ్ళదీస్తున్నారని వేములవాడ మండల కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ ఎ. సుధాకర్‌రావు విమర్శించారు.

ఆయన ఒక పత్రికా ప్రకటన చేస్తూ శ్రీ రామారావు చెప్పే మాటలకు చేసే చేతలకు ఎక్కడా పొంతన కుదరటం లేదని కరువు నుండి ప్రజల దృష్టి మరల్పడానికే శ్రీ రామారావు ప్రతిపాది అదిగో ఎన్నికలు ఇదిగో ఎన్నికలంటూ ప్రకటన చేస్తున్నారని కాని నిజానికి ఎన్నికలు జరపాలన్న ఆలోచన మున్యా మంత్రికి లేదని శ్రీ సుధాకర్‌రావు విమర్శించారు.

తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలు జరిపిస్తామన్న నాటినుండి ప్రతిరోజూ మండలాల రిజర్వేషన్ల విషయమై నానా రకాల ఊహాగానాలు బయలుదేరి ఒక రంగే ఒకరికి ద్వేషభావం పెరుగుతున్నదని మండలాల రిజర్వేషన్ల విషయమై ప్రస్తుత ప్రభుత్వానికి ఒక నిర్దిష్టమైన అభిప్రాయం లేకపోవడమే ఈ మన స్వర్థతకు కారణమని శ్రీ రావు పేర్కొన్నారు.

శ్రీ రామారావు కరెంటు బకాయిలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. అధికారంలో ఎలాంటి ఆదేశాలు రాలేదని అలాగే రాష్ట్రంలో అనావృష్టి వలన గ్రామం కొరతతో ప్రజలు అల్లాడుతుంటే స్వంత పార్టీ విషయం కోసం సినిమాల్లో నటిస్తూనటం ముఖ్యమంత్రి అవినీతికాన్ని తెలుపుతున్నదని శ్రీ రామారావు తమ పిచ్చిచేష్టల ద్వారా ఎప్పుడో మరిచిపోయిన తుగ్లక్‌ను జ్ఞప్తికి తెస్తున్నారని శ్రీ సుధాకర్‌రావు తీవ్రంగా విమర్శించారు.

5వ తేదీన ఆర్టీసీ కార్మికుల ధర్నా

ఆళ్ళగడ్డ, బనగానపల్లె, నంద్యాల, కొట్టూరు, పత్తికొండ, ఆదోని, యమ్మిగనూరు, ఆర్టీసీ డిపో కార్మిక ప్రతినిధులు పరిష్కారమై ఇరువర్గాల్లో డివిజనల్ మేనేజరు అంగీకరించిన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని ఒక మెమొరాండం సమర్పించాలని నిర్ణయించినట్లు, కర్నూలు డిపో ఆర్గనైజింగు సెక్రటరీ శ్రీ పెద్దన్న తెలిపారు. అపరిష్కారంగా వున్న సమస్యలను పరిష్కరించలేకపోతే ఫిబ్రవరి 5న నిరసన తెల్పుతూ డిపో వద్ద ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

పోలీసు రక్షణలో జరిగిన ప్రేమ వివాహం

వేములవాడ, ఫిబ్రవరి 3 : ఇటీవల పోలీసు రక్షణలో పెండ్లిండ్లు జరగడం ఎక్కువవుతూ వచ్చింది. నిజామాబాదు జిల్లా కుంగంపేట యువతి శోభ, కామారెడ్డికి చెందిన రమేష్ ప్రేమించుకున్నారు. పెద్దలు వప్పుకోలేదు. కాని వాడు వట్టువదల లేదు. పరవారి యిక్కడికి పోలీసు రక్షణకు వచ్చి తమ ప్రేమాయణం వివరించి అక్షింతలు వేయించుకున్నారు.

తె.దే. నాయకులు శ్రీగుడిసే కాంతయ్య, శ్రీ బొందిల సదయ్య, శ్రీ ఎం.ఎ. వసీర్ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో దర్శకర్త శ్రీ దివాకర రావు, ఏ.పి. స్వామి పోలీసుల సహకారంతో హిందూధర్మశాస్త్రప్రకారం పెండ్లి జరిపించారు.

వరుని తరపున పబ్లిసిటీ సెక్రటరీ శ్రీ భూపాలరావు, వధువు తరపున పర్చిజ్ యిన్స్పెక్టరు శ్రీ కృష్ణారావు పెండ్లి పెద్దలుగా వ్యవహరించారు. వధువు తండ్రి నిజామాబాదు జిల్లా కమ్మరిపల్లి మండల రెవిన్యూ అధికారి అని తెలిసింది.

శింగనమలలో కుటుంబ సంక్షేమ శిబిరం

శింగనమల, ఫిబ్రవరి 3 : ఈ నెల 5వతేదీన మండల కేంద్రం శింగనమల ప్రాథమిక ఆరోగ్యకేంద్రమందు ఉచిత కుటుంబ సంక్షేమ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తరిమెల వైద్యాధికారి శ్రీ పి. ముసిలేంద్ర నాయుడు తెలిపారు.

శ్రీంకు మినీ ఆపరేషన్లు అవసరమైన వారికి ఇదే రోజు జరుగుతాయని, ఆపరేషన్ చేయించుకున్న వారికి ప్రభుత్వ పారితోషికములోపాటు, శింగనమల మండల రెవిన్యూ అధికారి శ్రీ సుబ్బరాయుడు వారి సిబ్బందికలసి ఒక స్టాల్ ఏర్పాటుచేసి యివ్వటం జరుగుతుంది. పీఠలోపాటు పుదిన రవాణా సౌకర్యం కూడా కల్పించబడగలదని వైద్యాధికారి తెలిపారు.

ఈ సదవకాశాన్ని మండలంలోని స్త్రీలు సద్వినియోగపరచుకోవాలని కూడా ఆయన అన్నారు. (కం)

ఆదోని నియోజకవర్గంలో తె.దే. విజయం ఖాయం

ఆదోని, ఫిబ్రవరి 3 : ప్రజాబలం తమవైపు వున్నందున ఆదోని నియోజక వర్గంలో అన్ని మండలాలలో తెలుగుదేశం పార్టీకి విజయంఖాయమని స్థానికతె.దే. పార్టీ నాయకులు ధీమాలో నున్నారు. శ్రీ ఎన్టీఆర్‌పై ప్రజాభిమానం మొక్కటోలేదని. పార్టీ సంక్షేమ పథకాలు, అభ్యర్థుల దాదాలు పార్టీకి విజయం తప్పక చేకూర్చగలవని వారు అభిప్రాయ పడుతున్నారు.

కొన్ని మండల్లో తె.దే. ఓడిపోయిందని. అందుకే రిజర్వేషన్లు చేస్తున్నారన్న విషయాన్ని ఖండిస్తూ, రిజర్వేషన్ల విషయంలో పార్టీ ప్రమేయం లేదని, సంఘంలోని అన్ని వర్గాల వారికి ప్రాతినిధ్యంఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, త్వరలోనే ప్రభుత్వం రిజర్వేషన్లు ప్రకటించే అవకాశముందని ఆదోని పట్టణ తె.దే పార్టీ అధ్యక్షుడు శ్రీ వై. పాండురంగ విఠల్ అన్నారు. ఆదోని కౌతాళం మండల్లో తె.దే. ఘనవిజయాన్ని సాధించగలదని ఆయన అన్నారు.

తెలుగుదేశం కార్యకర్తలు చౌక డిపో డీలర్లు, అధికారులపై ఒత్తిడి తెస్తున్నారన్నవిషయాన్నిఖండిస్తూ,ప్రజలందరికీ అత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ జరగాలనేదే పార్టీ ఉద్దేశ్యమనిఏడీలరుఅక్రమాలకుపాల్పడుతున్నారో అట్టివారిని తొలగించమని అధికారులను కోరుతున్నామని, గ్రామాలలో ఆ గ్రామానికి చెందిన డీలరు వుండటం మేలని పార్టీ అభిప్రాయ పడుతోందని ఆదోని మండల తె.దే. పార్టీఅధ్యక్షుడు శ్రీ ఫక్రుద్దీన్ అన్నారు.

మార్కెటు బిల్లు సవరణపట్ల తె.దే. పార్టీనాయకులు హర్షాన్ని వ్యక్తంచేస్తూ, మార్కెటు కమిటీ చైర్మన్ పదవీకాలం 2 సంవత్సరాలు చేయడంవలన చైర్మన్ల అక్రమాలు, అన్యాయాలు నివారించడం జరుగుతుందని, మార్కెటు సెస్సు 2 శాతం పెంచడం వలన మార్కెటు యార్డులు అభివృద్ధిచెందే అవకాశముందని, గోదాములు నిర్మించి రైతులు పంటలను నిలువచేసే అవకాశాలు ఇవ్వడానికి ఉపయోగపడగలదని తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ కె. మీనాక్షి నాయుడు అన్నారు. పొరుగు రాష్ట్రాలలో మార్కెటు సెస్సు 2 నుండి 4 శాతం వుందని మనరాష్ట్రంలోనే తక్కువ అని అయన అన్నారు.

లైచిగేరి గ్రామానికి చెందిన తె.దే పార్టీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ మహానందరెడ్డి, శ్రీ పంపన్న పార్టీకి రాజీనామాచేసి కాంగ్రెస్(ఐ)లో చేరారని కాంగ్రెస్ నాయకులు ప్రకటించడం హాస్యాస్పదం అని అన్నారు. వారు తె.దే పార్టీ కార్యకర్తలు కాదని, లైచిగేరి తె.దే పార్టీ అధ్యక్షుడు శ్రీ కె. ఉరుకుందప్ప, కార్యదర్శి శ్రీ వి.నాగిరెడ్డి అని కాంగ్రెసు నాయకులు ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని శ్రీ కె. మీనాక్షినాయుడు అన్నారు.

ఆదోని 1, 3 వార్డులు రిజర్వు చేయాలి

ఆదోని మున్సిపాలిటీలోని మొదటి, మూడవ వార్డులందు హరిజనులు ఎక్కువగా వున్నందున వాటిని రానున్న ఎన్నికలలో రిజర్వుడు స్థానాలుగా ప్రకటించాలని మాజీ కౌన్సిలరు శ్రీ అంజయ్య, శ్రీవి. విజయరాజు కోరారు.

మార్చిలో జరిగే మునిసిపల్ ఎన్నికలకు 1,3 వార్డులు జనరల్ వార్డులుగా ప్రకటించడం పట్ల వారు అత్యంత దాన్ని తెలిపారు. గతంలో అవి రిజర్వుడు స్థానాలుగా వున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రస్తుతం 1 వార్డులోని 1961 ఓటర్లలో 1500 హరిజనులున్నారని, దానిని రిజర్వుడు సీటుగా ప్రకటించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా 3వ వార్డులో ఎక్కువ హరిజనులున్నందున జనరల్ సీటును మార్చారని, దానిని వెంటనే రిజర్వుడు స్థానంగా ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు.

చౌకడిపోలకు సీలు

ఆదోని, ఫిబ్రవరి 3 : కౌతాళంలో టి.డి.పి, కార్యకర్తల అధ్వర్యం లోని చౌక డిపోలు ప్రజలకు నిత్యావసరవస్తువులు సక్రమపంపిణీచేయడంలేదని గ్రామాలు మార్కెట్‌లో 10వస్తాం కెక్కెర అమ్ముకోవడం జరిగెందని తెలిసింది. విద్యాదుమేరకు అధికారులు తనిఖీ చేసి డిపోను సీలు చేయడం జరిగింది. దాని తెలుగుదేశం కార్యకర్తలు అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు, సీలును మాఫీ చేయటకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. (కం)

డాక్టర్ల అశ్రద్ధకు విద్యార్థి బలి: సూర్యాపేట బంద్

సూర్యాపేట, ఫిబ్రవరి 3 : సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యానికి మరోవ్యక్తి బలైపోయాడని ఆరోపిస్తూ నేడు సూర్యాపేటలో విద్యార్థులు, ప్రజలు బంద్ నిర్వహించారు. వారు పెద్ద ఎత్తున వూరేగింపు కూడా జరిపారు.

సోమవారం సాయంత్రం 7 గంటలకు బైపాస్ రోడ్‌పై స్కూటర్‌పై వెడుతున్న శ్రీ మిట్టపల్లి సురేష్ అనే విద్యార్థిని ఎట్ల బండి తీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని అనుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు కానీ, చికిత్స స్వీకరించడానికి సహా ఏసిబ్బంది కూడా లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

అవస్థితిలో తగిన వైద్య సహాయం అందక శ్రీ సురేష్ అనుపత్రిలోనే మరణించాడు. దీనితో కోపోద్రిక్తులైన ప్రజలు, విద్యార్థులు డాక్టర్ల నిర్లక్ష్యానికి నిరసనగా నినాదాలు చేస్తూ పెద్దఎత్తున వూరేగింపు జరిపారు. వారు ఇచ్చిన బంద్‌నిలుపు మేరకు దుకాణాలు, హోటళ్లు, సినిమా లు విద్యాసంస్థలు మూతపడ్డాయి.

గతంలో ఒక రిక్షాకార్మికుని భార్య కూడా డాక్టర్ల నిర్లక్ష్యంవల్ల మరణించిందని ఆరోపిస్తూ ప్రజలు బంద్ పాటించారు. ప్రభుత్వ అనుపత్రి డాక్టర్లపై ముఖ్యంగా ఇన్‌చార్జి డాక్టర్ రాయన్నపై చర్య తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయిందని, యిప్పుడు వారి నిర్లక్ష్యానికి ఒకో వ్యక్తి బలైపోయాడని ప్రజలు విమర్శిస్తున్నారు.

అయితే సంఘటనపై డాక్టర్లను విచారించగా తాము అప్పుడే డ్యూటీనుండి వెళ్ళిపోయామని. విషయం తెలియగానే వెళ్లామని వైద్యులు చెప్పారు.

ట్రాక్టరు ప్రమాదంలో బాలుని మృతి

కొండాపురంమలగిరి వద్ద ఇంటి రామారంకు చెందిన శ్రీ లక్ష్మయ్య ట్రాక్టరును లారీ ఢీకొనటంతో జి. వీరయ్య అనే 13 ఏండ్ల బాలుడు మరణించాడు. 20 మంది గాయపడ్డారు, అరవపల్లి ఎస్.ఐ. శ్రీస్వామి కేసు నమోదు చేశారు. (కం)

కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 3-13478/85 తేది : 19-1-87

2-ఎ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, చిట్టమూరు మండలం, చిట్టమూరు గ్రామంలోవున్న భూమి ప్రదాహితకార్యాలయ అంటే బలహీనవర్గముల వారికి శ్మశానము స్థలములు కొరకు అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరువారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894, భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎదుట నిమిత్తం ఇందుమూలంగా నోటీసు జారీచేయబడింది. నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉపవిభాగంద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు చిట్టమూరు మండల రెవిన్యూ అధికారికి, ఆయన నిమ్మందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉపవిభాగం క్రింద నెల్లూరుజిల్లా కలెక్టరువారు చిట్టమూరు మండల రెవిన్యూ అధికారిని ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు మండలము: చిట్టమూరు గ్రామము : చిట్టమూరు

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారుని పేరు	భూమి విస్తీర్ణం ఎ. సెం.	పారుతున్న పైరు వివరము
508/1సి	పెట్ట	మెరిగం పాపయ్య	0-26	సాగుభూమి

(సం.) జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 3-14/87, తేది : 16-1-87

2-ఎ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేట మండలం, కారది గ్రామంలోవున్న భూమి ప్రదాహితకార్యాలయ అంటే బలహీనవర్గముల వారికి ఇంటి నివేశనములు కొరకు అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరువారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894, భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎదుట నిమిత్తం ఇందుమూలంగా నోటీసు జారీచేయబడింది. నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉపవిభాగంద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు సూళ్లూరుపేట మండల రెవిన్యూ అధికారికి, ఆయన నిమ్మందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టములోని 17వ విభాగపు (4)వ ఉప విభాగము క్రింద ఈ విషయంలో పత్యరమే చర్య తీసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా నెల్లూరు జిల్లా కలెక్టరు వారు చట్టములోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు మండలము: సూళ్లూరుపేట గ్రామము : కారది

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారుని పేరు	భూమి విస్తీర్ణం ఎ. సెం.	పారుతున్న పైరు వివరము
199/ఎ1ఎ	మాగాణి	ఎద్దల చెట్టయ్య	0-11	సాగుభూమి
ఎ1బి	"	ఎద్దల నాగమ్మ	0-33	"
ఎ2	"	టి. కృష్ణస్వామి మొదలి	0-27	"
200/ఎ1	పెట్ట	మనేని వెంకటస్వామి	0-25	"
బి	"	కె. చంద్రమోహన్	0-06	"
సి	మాగాణి	చిన వీరాస్వామి	0-09	"
200/డి	"	కృష్ణస్వామి మొదలి	0-08	"
201/ఎ2	"	"	0-69	"
బి3	"	చిన వీరాస్వామి	0-19	"
బి4	"	బి. ఉమాపతి	0-30	"
జి	"	యం. వెంకటస్వామి	0-13	"
ఇ	"	పి. కన్నెమ్మ	0-07	"
ఎన్	"	ఎద్దల నాగమ్మ	0-14	"
199/ఎ2	పెట్ట	ఎద్దల చిట్టెయ్య	0-80	"
198/ఎ	"	టి. జయరామమొదలి	0-16	"
198/బి	మాగాణి	పి. కన్నెమ్మ	0-13	"
బి1	"	ఎద్దల చిట్టెయ్య	0-13	"
బి2	"	టి. పిన్నయ్య	0-11	"
బి3	"	చిన వీరాస్వామి	0-32	"
జి	"	టి. కోదండరామ మొదలి	0-12	"
జి2	"	టి. బాలసుబ్రహ్మణ్యం	0-13	"
జి3	"	యం. వెంకటస్వామి	0-12	"
197/ఎ	"	జి. నాగమ్మ	0-22	"
ఇ	"	యం. వెంకటస్వామి	0-20	"
ఎ1	"	టి. బాలసుబ్రహ్మణ్యం	0-18	"
ఎ2	"	చెమిటి రాజయ్య	0-16	"
బి	"	టి. కృష్ణస్వామి మొదలి	0-38	"
		మొత్తం:	5-46	

(సం.) జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 1-7949/86, తేది : 22-1-87

5 ఎ - నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు ఎ.4.64 విస్తీర్ణము గల భూమి ప్రదాహిత కార్యాలయ అంటే పేదవారికి ఇంటి నివేశనములు దారిమిమిత్తం అవసరమైవుందని భూసేకరణచట్టములోని 3, 7 విభాగముల క్రింద కలెక్టరు వారి కర్తవ్యాలను నిర్వర్తించేందుకు కోటపల్లి గూడూరు మండల రెవిన్యూ అధికారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీ చేయవలసినదిగా ఆదేశించడమైనది అని నెల్లూరు జిల్లా కలెక్టరువారు ఆ చట్టములోని 6వ విభాగము క్రింద ఇందుమూలముగా ప్రకటించుచున్నారు. ఆ చట్టములోని 17వ విభాగపు (1)వ ఉపవిభాగము క్రింద నెల్లూరు జిల్లా కలెక్టరువారు ఆ చట్టములోని 9వవిభాగపు(1)వ ఉప విభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట ఆ భూమిని స్వాధీనం చేసుకొనవలసినదిగా కూడా ఆదేశించుచున్నారు. ఆ భూమి ప్లానును కోటపల్లి గూడూరు మండలరెవిన్యూ కార్యాలయములో ఉండడమైనది. దానిని కార్యాలయపు పని వేళలలో ఏ సమయములోనైన తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు మండలము: కోటపల్లిగూడూరు గ్రామము:కొత్తఅనులూరు

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారు	భూమి విస్తీర్ణం (ఎ.సెం.)	పారుతున్న పైరు వివరము
390.2, 391, 392 బి	మాగాణి	ముప

పూటగా పట్టుకొన్న వారి విడుదలకు డిమాండ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 3: పూటగా పట్టుకొబడిన, పంపంతంగా ఎత్తుకు పోబడిన వారందరినీ, వారి ఆచూకీ, ఎవరి ఆధీనంలో వుంచబడినా తక్షణం విడుదల చేయాలని విశాఖపట్నం జిల్లా మండలి ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది.

రాజకీయంగా బ్లాక్‌మెయిల్ చేసే నిమిత్తం వ్యక్తులను పూటగా పట్టుకుంటున్న సంఘటనలు పెరిగి పోవడం దృష్ట్యా ఈ తీర్మానం చేయబడింది.

రవీంద్ర భారతిలో

రోజూ సా॥ 6-30 గం॥కు

4-2-87 బుధవారం

భరతనాట్యం

విద్యా సుబ్రహ్మణ్యం

పద్మినీ రామచంద్రన్

అందరూ ఆహ్వానితులు

తెలుగు సమాచారం
ఆర్.పి./7/87

కమీషనర్
సాంస్కృతిక వ్యవహారాలశాఖ

ఎయిమ్‌కో

గ్రాన్యుటాక్స్ 10జి

(పారెట్ 10జి)

ఈ శక్తివంతమైన కీటకనాశని పైట్‌గ్రబ్స్‌ను సమూలంగా నాశనం చేస్తుంది

ఇప్పుడు 5 కి.గ్రా. పోలీజార్ ప్యాకింగ్‌లో

పత్తి నాశించే పచ్చదోమ, పొలుసువురుగు, అర్జెపురుగు, పేనుబంక పురుగులపై అత్యంత ప్రభావము గలియున్నది వేరుశనగ, జొన్న మరియు పొగాకు పైరులలో కూడ (వినియోగించవచ్చును)

పరి పైరు నందలి కాండము తొలుచుపురుగు, మసికంక పురుగు దోమపోటు వేరుపురుగుల పైన అత్యంత శక్తి వంతమైనది దోమపోటుపై ఫ్యుమిగెంట్ చర్యగలదు.

ఎయిమ్‌కో మిథైల్ పెరాథియాన్ 50 ఇ.సి. లి 2% డస్ట్, క్వినాల్‌ఫాస్ 25% ఇ.సి. డి.డి.వి.పి. 76% ఇ.సి. పెంథోయేట్ 50% మరియు 50 రకాల శక్తి వంతమైన కీటకనాశనులను కూడా తయారుచేస్తుంది.

భారత రైతుకు ఎయిమ్‌కో వారి సేవ

AMCO PESTICIDES AIMCO

ఆల్ ఇండియా మెడికల్ కార్పొరేషన్
'అఖండ్ జ్యోతి' 8వ రోడ్డు, కాంతాక్రూజ్ (తూ)
బొంబాయి 400 055
టెలి: 6124831 గ్రామ్ 'ZINCTOX'

Parkerson 8490 T&R

ఆల్ ఇండియా మెడికల్ కార్పొరేషన్
డోర్ నం. 59/12/7, పోలిటెక్నికల్ పోస్టాఫీసు, నాయుడుతోట, విజయవాడ - 8
ఫోన్ నం.75405, హైదరాబాద్ ఫోన్ నం. 557135

DEPARTMENT OF ATOMIC ENERGY
DIRECTORATE OF PURCHASE AND STORES

On behalf of the President of India, the Director, Directorate of Purchase and Stores, Department of Atomic Energy, Bombay, invites sealed tenders as detailed below. The price of the tender documents is indicated in brackets against each item.

1. DPS : BARC : FAB : 391 due on 12.2.87 (Rs. 250)
Manufacture, guarantee and supply of Heavy Duty Master Slave Manipulator as per Purchaser's tender document-Qty. 2 Pairs.

2. DPS : NPB : 500 MWe : MTL : 11 due on 18.2.87 (Rs. 250)
Supply of Vacuum Degassed Quality S.S. Plates, Type 410 in thickness of 85mm to 210mm as per purchasers tender specification-Qty. 25/50 Pieces.

3. DPS : HWP : FAB : 211 due on 26.2.87 (Rs. 75)
Supply and Guarantee of SS 304 Machined fittings as per purchaser's tender document-Qty. As per tender document.

4. DPS : KARP : FAB : 14 due on 26.2.87 (Rs. 250)
Machining of components out of SS-304-L bar with accuracy better than ± 0.02 mm in critical dimensions and internal bore finish better than 0.4 microns as per purchaser's tender document-Qty. As per tender document.

5. DPS : IGCAR : IEE : 2134 due on 4.3.87 (Rs. 250)
Supply of Ultrasonic Test System-Qty. 1 No.

6. DPS : KAPP : EB : IEE : 23 due on 3.3.87 (Rs. 50)
Supply of Lekage & Flow indicating Guages-Qty. 65 Nos., Sight glasses-Qty. 10 Nos.

7. DPS : RAPS : O&M : IEE : 206 due on 3.3.87 (Rs. 75)
Supply of Explosive Gases Monitoring system as per purchaser's specifications-Qty. 1 No.

8. DPS : BARC : IEE : 8482 due on 2.3.87 (Rs. 75)
For the supply of High Performance Aminoacid analyser as per Purchaser's specifications.

9. DPS : BARC : IEE : 8777 due on 2.3.87 (Rs. 75)
Supply of IBM PC Or Computers as per purchaser's specifications-Qty. 5 Nos.

10. DPS : BARC : IEE : 8459 due on 2.3.87 (Rs. 75)
Supply of H.P.L.C. System as per purchaser's specifications-Qty. 1 No.

11. DPS : AMD : IEE : 484 due on 3.3.87 (Rs. 75)
Supply of Digital image processing system.-Qty. 1 No.

12. DPS : RAPS : O&M : IEE : 207 due on 4.3.87 (Rs. 50)
Supply of Thermal imaging camera as per purchaser's specifications-Qty. 1 No.

13. DPS : NFC : IEE : 310 due on 5.3.87 (Rs. 50)
Supply of Optical Digital as per purchaser's specifications-Qty. 1 Unit.

14. DPS : NPB(V) : IEE : 7 due on 5.3.87 (Rs. 50)
Supply of Long Distance Microscope as per purchaser's specifications-Qty. 1 No.

15. DPS : BARC : IEE : 8533 due on 6.3.87 (Rs. 50)
Supply of Spectrofldurimeter as per purchaser's specifications-Qty. 1 No.

16. DPS : BARC : FAB : 387 due on 6.3.87 (Rs. 75)
Procurement of material, fabrication, inspection, testing, packing, guarantee and delivery of Cement Agitator Assembly as per purchaser's tender document-Qty. 108 Nos.

Tender documents at the rates mentioned above can be obtained from Accounts Officer, Department of Atomic Energy, Directorate of Purchase and Stores, either at Public Relations Cell, Sector Market (East Zone), Anushakti Nagar, Bombay-400094 or at Local Purchase Section, Directorate of Purchase & Stores, Department of Atomic Energy, 1207, Veer Savarkar Marg, Prabhadevi, Bombay-400028 between 11 a.m & 3.30 p.m. on all working days. Import Licence will be provided only if the items are not available indigenously. (Except item Nos. 1, 3, & 16). Postal requests should be accompanied by a money order or Postal orders crossed in favour of pay and Accounts Officer towards the prescribed cost of tender document and addressed to Accounts Officer at the Public Relations Cell. The right to accept or reject the lowest or any tenders in part or full without assigning any reason is reserved.

davp 645(400186

బాలానగర్ ఉగ్రవాదనగర్ చిత్తారాంనగర్‌లో పిరిపిసాయి ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి శ్రీ రాజీవ్ గాంధీ.

ఎగుమతులఅభివృద్ధి వ్యూహాలకుపిలుపు

కంరత్తా, ఫిబ్రవరి 3: చిన్నతరహా కాక నాణ్యత, ధరలు నిర్వాసం ఎగుమతి దారులు తమ ఉత్పత్తులను విషయంలో అంతర్జాతీయ పోటీ వివరణాత్మకమైన ఎగుమతి వ్యూహాలను వ్యూహాలను కూడా మెరుగు పరచ తక్షణమే రూపొందించుకోవాలని కేంద్ర కోవాలని శ్రీ ముస్లీ అన్నారు. వాణిజ్య సహాయ మంత్రి శ్రీ ప్రియ రంజన్‌దాస్ మున్షీ పిలుపు యిచ్చారు.

"రంజు పరిశ్రమం రంగంలో ఇంజనీరింగ్ ఎగుమతుల సమస్యలు అవకాశాలు"పై పదన్నును ఆయన ప్రారంభించారు. రంజు ఇంజనీరింగ్ పరిశ్రమకు ప్రత్యేక సమస్యలను పరిశీలించి నిర్దిష్ట ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతికి సూచనలు యివ్వాలని పదన్ను నిర్మాణాత్మకమైన ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతుల అభివృద్ధి మండలి తూచ్చు విభాగం వారిని శ్రీ ముస్లీ కోరారు. ఈ ప్రయత్నం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుండి వివిధ సహాయాలు అందుకోవచ్చునని ఆయన అన్నారు.

భారతదేశంలో ఉత్పత్తి రంగం మెరుగుపడుట, అంతర్జాతీయ పోటీ, లాభార్జనల నిమిత్తం వివిధ పథకాల ద్వారా అంతర్జాతీయ ధరంకే ముడి పదార్థాలను సరఫరా చేయాలని నిర్ణయించుచున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయాల అమలునకు వివరమైన మార్గ దర్శక సూత్రాలను ఖరారు చేయవలసి వుందని ఆయన చెప్పారు.

ఉత్పాదక వస్తువుల ఎగుమతి అభివృద్ధికి కూడా ప్రభుత్వం కొన్ని పథకాలు రూపొందించిందని, ఇంజనీరింగ్ పారిశ్రామికులు వీటన్నిటినీ వినియోగించుకుని దేశంలో ఉత్పత్తి రంగాన్ని అభివృద్ధి పరచుకొనటమే

అహ్మదాబాద్‌లో కర్ఫ్యూ ఎత్తివేత

అహ్మదాబాద్, ఫిబ్రవరి 3: ఇక్కడ దాదూనగర్‌లో గత సాయంత్రం విధించిన కర్ఫ్యూను శనివారం ఉదయం 8 గంటలకు ఎత్తివేశారు.

ఆ ప్రాంతంలో శుక్రవారం జరిగిన అల్లర్లలో ఐదుగురు చనిపోయారు. అక్కడ అదనపు పోలీసు బలగం వుంచారు.

అల్లర్ల సందర్భంగా 10 మందిని అరెస్టు చేశారు. మున్సిపల్ ఎన్నికలలో బి. జె. పి. మద్దతు యిచ్చిన అభ్యర్థి గెలుపొందగా విజయోత్సవ ఊరేగింపు జరిపారు, అప్పుడు అల్లర్లు జరిగాయి.

5 నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3: ప్రముఖ త్యాగరాజసంగీతనృత్య కళాకారులనుకూడా కర్నాటక సంగీత విద్వాంసులు శ్రీనేదు శ్రీ త్యాగరాజగానసభవారు ని ర్వ నూరి కృష్ణమూర్తి అధ్యక్షతన హిస్తున్నారు. ప్రస్తుతం 200 మంది శ్రీ త్యాగరాజస్వామి 104వ ఆరాధ విద్యార్థులు వీణ, గాత్రం, భరత, నోత్సవాలు స్థానిక త్యాగరాజ గానసభలో కూచిపూడి వృత్యాలు అభ్యసిస్తున్నారు. యీ నెల 5,6,7 తేదీలలో నిర్వహించ త్వరలో వాయులీన, మృదంగ శిక్షణ నున్నారు. కూడా ప్రారంభించనున్నారు.

5వ తేదీ ఉదయం 7 గంటలకు గత సంవత్సరమే 29వ శ్రీ త్యాగ డాక్టర్ నూకలచెర్ల సత్యనారాయణ రాజగానసభ ప్రాంగణంలోనే ప్రముఖ త్యాగరాజుగా 'ఉంఛవృత్తి' పూరేగింపుతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. మార్మోగించిన 'పంచరత్న సేవ'నిర్వహిస్తాడు. సాయంత్రం 6 గంటలకు ఉత్సవాధ్యక్షుడు శ్రీ నేదునూరి కృష్ణ మూర్తికి సన్మానం చేస్తారు.

సంగీతోత్సవాన్ని రాష్ట్రహైకోర్టుజడ్జీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి ప్రారంభిస్తారు. ప్రతిరోజు ఉదయం త్యాగరాజ మందిరంలో అభిషేకం, సుందరకాండపారాయణ, పూజ చేస్తారు.

దక్షిణ భారతంలో సంగీత త్రిమూర్తులలో ఒకరైన త్యాగరాజ స్వామి నిర్మించిన తిరువయ్యూరులో వలె ప్రతి సంవత్సరం తెలుగువారైన ఆయన ఆరాధన ఉత్సవాలను నిర్వహించాలనే సత్సంకల్పంతో యీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం డాక్టర్ బాలమురళీకృష్ణ అధ్యక్షతన యీ ఉత్సవాలు జరిగాయి.

ఈ ఉత్సవాలను మాత్రమేకాక శ్రీ త్యాగరాజ సంగీత నృత్య కళాశాలనుకూడా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 200 మంది విద్యార్థులు వీణ, గాత్రం, భరత, కూచిపూడి వృత్యాలు అభ్యసిస్తున్నారు. త్వరలో వాయులీన, మృదంగ శిక్షణ కూడా ప్రారంభించనున్నారు.

గత సంవత్సరమే 29వ శ్రీ త్యాగరాజగానసభ ప్రాంగణంలోనే ప్రముఖ మార్దంగికుడు శ్రీ కోలంక వెంకట్రాజు రూపొందించి సమర్పించిన శ్రీ త్యాగరాజ విగ్రహాన్ని, జైపూర్ నుండి తెచ్చిన నీలరాయి లక్ష్మణాంశ నేదు విగ్రహాలను ప్రతిష్ఠించి, శ్రీ త్యాగరాజ మందిరాన్ని రూపొందించారు.

ఈ 104వ ఆరాధనోత్సవాలు మూడు రోజులలో 25 సంగీత, నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. 7వతేదీ ఉదయం 10 గంటలకు శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహిస్తారు. 5వతేదీ సాయంత్రం 6-45 గంటలకు శ్రీ నేదునూరి కృష్ణ మూర్తి గాత్ర సంగీతం, 7వతేదీ సాయంత్రం 7-30 గంటలకు మహాదుర్గా సాధ్యాయ శ్రీ నూకల చినసత్యనారాయణ గాత్ర సంగీతం, రాత్రి 9,30 గంటలకు కుమారిసుధారాణి 'అధ్యాత్మరామాయణం' ఆంధ్రనాట్యంలో ప్రదర్శన వంటి కార్యక్రమాలు యీ ఆరాధనోత్సవాలలో సమర్పిస్తున్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

ఈ క్రింది రకముల తంబీలాలను టి.టి.డి. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, తి. టి. రోడ్, తిరుపతి-517501 వద్ద 19-3-1987 వ. 11గంటలకు బహిరంగ వేలములో విక్రయింపబడును

మొదటి రకము ... 2060 కేజీలు
రెండవ రకము ... 17310 కేజీలు
మూడవ రకము ... 30000 కేజీలు
హుండీ తంబీలాలు ... 175 కేజీలు

వివరములను హెచ్చింగ్ ఆఫీసర్, టిటిడి, హిల్‌వ్యూ, గెస్టుహౌస్ వెనుక అలిపిరి, తిరుపతి-517 507 వారి నుంచి తెలుసుకొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 1-9673/86, తేది : 22-1-87

5 ఎ - సమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు ఎ.2.25 విస్తీర్ణము గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి ఇంటి నివేశములు దారినిమిత్తం అవసరమైవుందని భూసేకరణచట్టములోని 3, 7 విభాగముల క్రింద కలెక్టరు వారి కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుకూరుపేట మండల రెవిన్యూ అధికారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీ చేయవలసినదిగా ఆదేశించడమైనది అని నెల్లూరు జిల్లా కలెక్టరువారు. ఆ చట్టములోని 6వ విభాగము క్రింద ఇందుమూలముగా ప్రకటించుచున్నారు. ఆ చట్టములోని 17వ విభాగపు(1)(2)వ ఉపవిభాగము క్రింద నెల్లూరు జిల్లా కలెక్టరువారు ఆ చట్టములోని 9వవిభాగపు(1)వ ఉప విభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజుల లోపల ఆ భూమిని స్వాధీనం చేసుకొనవలసినదిగా కూడా ఆదేశించుచున్నారు. ఆ భూమి ప్లాను ఇందుకూరుపేట మండల రెవిన్యూ కార్యాలయములో ఉండవలసినది. దానిని కార్యాలయపు పనివేళలలో ఏ సమయములోనైన తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు మండలము: ఇందుకూరుపేట గ్రామము: కొరుమామిడి

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారు	భూమి విస్తీర్ణం (ఎ.సెం.)	సాగుభూమి లేక బీడు
280	మాగాణి	లోట రమణయ్య (మొదలగువారు)	2-04	సాగుభూమి
281/ఎ	"	లోట రమణయ్య	0-30	"
		మొత్తం:	2-34	

(సం.) జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 2-13354/85 తేది : 19-1-87

2-ఎ సమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మండలం, వద్దేడు గ్రామంలోవున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బలహీనవర్గముల వారికి ఇంటి నివేశన స్థలములు కొరకు అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరువారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894, భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎదుట నిమిత్తం ఇందుమూలంగా నోటీసు జారీచేయబడియుంది. నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉపవిభాగంద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు బుచ్చిరెడ్డిపాలెం మండల రెవిన్యూ అధికారికి, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉపవిభాగం క్రింద నెల్లూరుజిల్లా కలెక్టరువారు బుచ్చిరెడ్డిపాలెం మండల రెవిన్యూ అధికారిని ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు మండలము: బుచ్చిరెడ్డిపాలెం గ్రామము: వద్దేడు

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారుని పేరు	భూమి విస్తీర్ణం ఎ.సెం.	సాగుభూమి లేక బీడు
348/1ఎ	మెట్ట	పలవాటి బాలయ్య	2-25	సాగుభూమి
		మొత్తం:	2-25	

(సం.) జన్నత్ హుస్సేన్
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. నెం. 2-7911/86, తేది : 22-1-87

2-ఎ సమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరుజిల్లా, శ్రీరామపురం మండలం, పబ్బులేటిపల్లి గ్రామంలోవున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బలహీనవర్గముల వారికి ఇంటి నివేశన స్థలములు కొరకు అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరువారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894, భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎదుట నిమిత్తం ఇందుమూలంగా నోటీసు జారీచేయబడియుంది. నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉపవిభాగంద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు శ్రీరామపురం మండల రెవిన్యూ అధికారికి, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉపవిభాగం క్రింద నెల్లూరుజిల్లా కలెక్టరువారు శ్రీరామపురం మండల రెవిన్యూ అధికారిని ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : నెల్లూరు మండలము : శ్రీరామపురం గ్రామము: పబ్బులేటిపల్లి

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారుని పేరు	భూమి విస్తీర్ణం ఎ.సెం.	సాగుభూమి లేక బీడు
66/4	మెట్ట	మద్దినేని వెంకటయ్య	0-36	సాగుభూమి
66/5	"	మద్దినేని రామస్వామి	0-45	"
66/6	"	1. మద్దినేని శేషమ్మ		
		2. మద్దినేని సుబ్బమ్మ	0-77	"
		3. మద్దినేని సుబ్బమ్మ		
66/7	"	1. మద్దినేని రామయ్య		
		2. మద్దినేని సుబ్బారాయుడు	0-85	"
		3. మద్దినేని సుబ్బమ్మ		
		4. మద్దినేని శ్రీరాములు		
66/9	"	1. మద్దినేని శేషమ్మ	0-14	"
		2. మద్దినేని సుబ్బమ్మ		
66/10	"	1. మద్దినేని శ్రీరామయ్య	0-07	"
66/12	"	మద్దినేని నారయ్య	0-23	"
66/11	"	మద్దినేని వెంకటయ్య	0-05	"
		మొత్తం:	2-92	

(సం.) జన్నత్ హుస్సేన్
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29. Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 236992 Editorial : 235867

కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 1-9791/86, తేది : 22-1-87

5 ఎ - సమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు ఎ.2.34 విస్తీర్ణము గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పేదవారికి ఇంటి నివేశములు దారినిమిత్తం అవసరమైవుందని భూసేకరణచట్టములోని 3, 7 విభాగముల క్రింద కలెక్టరు వారి కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుకూరుపేట మండల రెవిన్యూ అధికారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీ చేయవలసినదిగా ఆదేశించడమైనది అని నెల్లూరు జిల్లా కలెక్టరువారు. ఆ చట్టములోని 6వ విభాగము క్రింద ఇందుమూలముగా ప్రకటించుచున్నారు. ఆ చట్టములోని 17వ విభాగపు (1)వ ఉపవిభాగము క్రింద నెల్లూరు జిల్లా కలెక్టరువారు ఆ చట్టములోని 9వవిభాగపు(1)వ ఉప విభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజుల ముగిసిన మీదట ఆ భూమిని స్వాధీనం చేసుకొనవలసినదిగా కూడా ఆదేశించుచున్నారు. ఆ భూమి ప్లాను ను తోటపల్లిగూడూరు మండల రెవిన్యూ కార్యాలయములోఉండవలసినది. దానిని కార్యాలయపు పనివేళలలో ఏ సమయములోనైన తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు మండలము: ఇందుకూరుపేట గ్రామము: కొరుమామిడి

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారు	భూమి విస్తీర్ణం (ఎ.సెం.)	సాగుభూమి లేక బీడు
280	మాగాణి	లోట రమణయ్య (మొదలగువారు)	2-04	సాగుభూమి
281/ఎ	"	లోట రమణయ్య	0-30	"
		మొత్తం:	2-34	

(సం.) జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు.

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 2-13354/85 తేది : 19-1-87

2-ఎ సమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరుజిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మండలం, వద్దేడు గ్రామంలోవున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బలహీనవర్గముల వారికి ఇంటి నివేశన స్థలములు కొరకు అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరువారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894, భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎదుట నిమిత్తం ఇందుమూలంగా నోటీసు జారీచేయబడియుంది. నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉపవిభాగంద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు తోటపల్లిగూడూరు మండల రెవిన్యూ అధికారికి, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 3వ విభాగపు (సి) ఉపవిభాగం క్రింద నెల్లూరుజిల్లా కలెక్టరువారు బుచ్చిరెడ్డిపాలెం మండల రెవిన్యూ అధికారిని ఆ చట్టంలోని 5-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు మండలము: బుచ్చిరెడ్డిపాలెం గ్రామము: వద్దేడు

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారుని పేరు	భూమి విస్తీర్ణం ఎ.సెం.	సాగుభూమి లేక బీడు
520/2	మెట్ట	పగడాల రేవయ్య	0-87	బీడు
521/1-2	"	పగడాల రేవయ్య	0-26	"
521/1-5	"	ఇందంకి తిరపాలి	0-20	"
		మొత్తము:	1-32	

(సం.) జన్నత్ హుస్సేన్
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు

భూ సేకరణ ప్రకటన

ఆర్. సి. హెచ్. 1/7949/86, తేది : 22-1-87

2-ఎ సమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన నెల్లూరుజిల్లా, తోటపల్లి గూడూరు మండలం, సౌరు అనుబంధ గ్రామంలోవున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బలహీనవర్గముల వారికి ఇంటి నివేశన స్థలములు కొరకు అవసరమైనట్లు నెల్లూరు జిల్లా కలెక్టరువారు భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా 1894, భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎదుట నిమిత్తం ఇందుమూలంగా నోటీసు జారీచేయబడియుంది. నెల్లూరు జిల్లా కలెక్టరువారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉపవిభాగంద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు తోటపల్లి గూడూరు మండల రెవిన్యూ అధికారికి, ఆయన సిబ్బందికి, పనివారికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టములోని 17వ విభాగపు (4)వ ఉప విభాగము క్రింద ఈ విషయంలో సత్వరమే స్వాధీనపరుచుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా నెల్లూరు జిల్లా కలెక్టరు వారు చట్టములోని 5-ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించనరాదని ఇందుమూలంగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు మండలము: తోటపల్లి గూడూరు గ్రామము: సౌరు

సర్వే నెంబరు	భూమి యొక్క వివరము	అనుభవదారుని పేరు	భూమి విస్తీర్ణం ఎ.సెం.	సాగుభూమి లేక బీడు
394/ఎ	మాగాణి	దుప్పరపల్లి గోపాలకృష్ణయ్య	0-80	సాగుభూమి
		మొత్తం:	0-80	

(సం.) జన్నత్ హుస్సేన్,
జిల్లా కలెక్టరు, నెల్లూరు.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938–1972.

ఒరులయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

రాజకీయ ప్రచారం

రాష్ట్రంలో మండలాల ఏర్పాటుకి సంబంధించిన బిల్లు మీద గవర్నరు సంతకం పెట్టడం ఆలస్యం అయినదనీ, ఈ ఆలస్యం ఉద్దేశపూర్వకంగానే జరిగినదనీ, గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషి "కేంద్రం ప్రతినిధిగా" ప్రవర్తిస్తున్నారనీ తెలుగుదేశం నాయకులు కొందరు ఆరోపించారు. చివరికి గవర్నరు శాసనంమీద సంతకం పెట్టనే పెట్టారు. ఆలస్యాలకి కారణాలు ఏమిటో తెలిపే వివరణలు వెలువడనూ వెలువడ్డాయి. నిజానిజాలు కాలక్రమంమీద తెలియగలవు. ఇంతలో ప్రస్తుతపు వాగ్వివాదం కేంద్రం – రాష్ట్రాల సంబంధాలనిగురించి ఆలోచనలకే కాకుండా వ్యాఖ్యలకికూడా దారితియ్యగలదు. భారతదేశంలో వైవిధ్యం చాలా ఎక్కువ కాబట్టి ఇక్కడ "ఫెడరల్" వ్యవస్థ తప్పదనే ఎక్కువమంది ఒప్పుకుంటారు కాని రాజ్యాంగంలో "యూనిటరీ" వ్యవస్థ నిర్మాణానికే ప్రాముఖ్యం ఇవ్వబడినదనికూడా చెప్పబడుతూ ఉంటుంది. రాష్ట్రాలు విశ్వాసంతో కలిసిచేసుకున్న ఏర్పాటు ఫెడరల్ వ్యవస్థ సృష్టికి తోడ్పడితే ఐకమత్యానికి ప్రాధాన్యం ఇచ్చే ఏర్పాటు యూనిటరీ వ్యవస్థ సృష్టికి కారణం కాగలదు.

ఏదిఏమయినప్పటికీ ఎవరో కొందరు అపసరణవాదులు తప్ప భారతదేశం అంతటా సమైక్య భావానికి కావలిసినంత బాసట లభిస్తోంది. ఒకనాటి అపసరణవాదులు నేడు కేంద్రంతో బాగా సహకరిస్తూ ఉంటే ప్రాంతీయ రాజకీయ పక్షాలు కాస్తా జాతీయ రాజకీయ పక్షాలుగా మారే లక్షణాలని ప్రదర్శిస్తున్నాయి. వికేంద్రీకరణానికి అంతు ఎక్కడ? వివిధ వర్గాలమధ్య ఘర్షణలు కదలికలోనే నిలకడచూపే స్థితిని చేరుకోవచ్చు. ఇటువంటిస్థితి అభివృద్ధికి సహాయపడగలదు. ఆరోపణలు చేసేవారూ, వాటికి సమాధానంగా మాట్లాడేవారూ ఏమనుకుంటున్నప్పటికీ జనసామాన్యంలో ఎక్కువమంది అనుకునేదే చివరికి ముఖ్యం కాగలదు. మహారాష్ట్రలోశివసేన బాగా బలం పుంజుకుంటున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి. ఈ రాజకీయపక్షం కులాసికి ప్రాధాన్యంఇచ్చేదిగా మొదలయ్యి, ఆతరువాత దక్షిణాదివారికి వ్యతిరేకంగాఉండేదిగా పేరుపొంది చివరికి ఒక హైందవ–పక్షంగా వెలిసింది. తరువాతిఅవతారం ఎలాగ ఉంటుందో ఇప్పుడు చెప్పటం కష్టం. రాజకీయాలలో ప్రచారం ఎన్ని విధాలుగానయినా జరగవచ్చు.

తీవ్రవాదులకు పాకిస్తాన్ ఆశ్రయం

[illegible] సిక్కు తీవ్రవాదులు అక్రమంగా పాకిస్తాన్‌లో [illegible] చేస్తున్నారనీ, వారికి ఆయుధాలు కూడా లభించి ఉండ[illegible] 10శాతం [illegible] పాకిస్తాన్ నాయకులు 'అంతరంగికంగా' అంగీకరించటం [illegible] నిజమేనని "న్యూయార్క్ టైమ్స్" పత్రిక వెల్లడించింది. తీవ్రవాదులకు పాకిస్తాన్ శిక్షణ ఇస్తోందనీ, ప్రోత్సహిస్తోందనీ వచ్చిన ఆరోపణలను పాకిస్తాన్ నాయకులు [illegible]రు. ఈ పత్రిక పెషావర్ విలేఖరి ఈ వార్తను [illegible] పాకిస్తాన్‌పై భారతదేశం చేసిన ఆరోపణలు [illegible] తేలుతోంది. భారతదేశం తన వాదనకు మద్దతుగా [illegible] పట్టుబడిన తీవ్రవాదులు తెలిపిన సంఘటనలను [illegible]న్నారనీ, ఇవి పాకిస్తాన్ ప్రభుత్వం దోషి అని [illegible] చేయగల సాక్ష్యాలుగా తోచడం లేదనీ అమెరికాకు చెందిన ఒక దౌత్య అధికారి చెప్పారనికూడా ఈ పత్రిక ప్రచురించింది. అమెరికా ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ఎప్పుడూ ప్రోత్సహిస్తున్నదే కనుక దౌత్యాధికారి ఆవిధంగా చెప్పడంలో ఆశ్చర్యం లేదు. నిష్పాక్షికంగా పరిశీలించే అమెరికావారు పాకిస్తాన్ దోషి అని నిర్ధారించుకోగలరని స్పష్టం అవుతుంది. సిక్కు తీవ్రవాదులకు తమ దేశం ఆశ్రయం ఇవ్వదని పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్–జియా చెప్పడం పూర్తిగా అసత్యమని లోకానికి వెల్లడయింది. పైగా పంజాబులోని పరిస్థితిని అసరాగా తీసుకోవాలన్న ప్రయత్నంలో భాగంగా సరిహద్దులలో పాకిస్తాన్ తన సైన్యాన్ని మోహరించింది. అయితే భారతదేశం ఇందుకు తగిన సమాధానం చెప్పింది. తనసేనలను కూడా సరిహద్దులకు పంపి, పాకిస్తాన్ ఆటను సాగనీయలేదు. కాని భారతదేశం తన సేనలను ఉపసంహరిస్తేనే తాము కూడా ఉపసంహరిస్తామని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి రెండురోజుల క్రితం ప్రకటించారు. భారతదేశం రాజస్థాన్ సరిహద్దులలో సైనిక విన్యాసాలను జరుపుతున్నందున తాము జాగ్రత్త చర్యలు తీసికోవలసి వచ్చిందని పాకిస్తాన్ వాదిస్తోంది. ఈ విన్యాసాలు ఎప్పుడూ జరిగేవేనని ఆ దేశానికి తెలియని విషయం కాదు. ఈ విషయంలోకూడా పాకిస్తాన్ ఇతర దేశాలను మభ్యపెట్టాలని చూడడం సహజమే.

పాకిస్తాన్‌నుంచి సిక్కు తీవ్రవాదులను రానీయకుండా భారత ప్రభుత్వం గట్టి చర్యలను తీసికోవాలని భావించడం, అప్పుడే కొన్నింటిని అమలుచేయడం జరిగింది. పాకిస్తాన్ ఇప్పటికైనా కవ్వింపు చర్యలను విరమించి, పొరుగుదేశమైన భారతదేశంతో సఖ్యంగా మెలగడానికి పూనుకోవడం మంచిది.

పార్టీటైం ముఖ్యమంత్రిగారు!

ప్రాథమిక, మధ్యమిక, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు చెప్పకోవడం అన్నది. వారివారిని జీతాలతో, తమ ప్రయోజనం కోసం, అవసరాల కోసం, పిల్లల ఉజ్జ్వల భవిష్యత్తు కోసం తమవిధులనుపక్కనపెట్టి ఎక్స్‌ట్రా సంపాదన కోసం కష్ట పడడం నేరం. అలాగే డాక్టర్లు గూడ తమ విధులను కార్యక్రమ ప్రచారం నిర్వహిస్తూ సొంతం రోగుల్ని నిర్లక్ష్యం చేయడం, రోగులను పరీక్షించి పరిక్ష చేయడం క్షమించరాని నేరం. అలాంటి వారిని చట్టాలను పాటుచేసి నిషేధించడం జరుగుతుంది, అంటే వారు వారి విధులను తప్పు, పార్టుటైం చప్పుచేసి సంపాదించుకోరాదు.

అలాగే ప్రజారోగ్యం వ్యవస్థలో అధ్యాపకులు ఇచ్చిన సలహా ప్రకారం ఆ వ్యవస్థ వృద్ధిని బాగుకి చూసిన అ వ్యవస్థను నష్టం చేస్తూ. ఉన్న ఉపాధిని నిర్దాక్షిణ్యంగా తీసివేసి నిరుద్యోగుల సంఖ్యను అంతా పెంచడం న్యాయ సమ్మతం కాదు, ఇంకోవాడు ఉద్యోగ విరమణ 58 నుండి 55 తగ్గించడం లేక 33 సంవత్సరాల వరకు ఉద్యోగం చేస్తే ఉద్యోగ విరమణ చేయాలనడం ఎంత వరకు సమంజసం? జీవితంలోయిలాంటి ఒడుదుడుకులు పట్టుకోలేక ఎంత మందో కాలానికి బలైన విషయం మన కందరకు విదితమే.

సృష్టిలో అందరూ సమానులైన వారు వారి మధ్య అడ్డుగోడలను నిర్మించి, రాజకీయంగా కాని, ఆర్థికంగా కాని, సాంఘికంగా కాని ప్రజలు పొందుటకు ప్రయత్నించడం హేయమైనపని. పూర్వాపరాలు, సాధ్యాసాధ్యాలు ఆలోచించకుండా తీసుకున్న రిజర్వేషన్ల నిర్ణయంవల్ల ప్రజాతంత్రం దడుపుకొంటున్న విద్యార్థిలోకంలోనికి పెనుతుఫాను చెలరేగింది. 48 శాతం ఉన్న రిజర్వేషన్లను 71 శాతానికి పెంచడంవల్ల తమకు అన్యాయం జరుగుతుందని, వారి భవిష్యత్తు అంధకారం అవుతుందని విద్యార్థి లోకం ప్రజాస్వామ్యమైన ఆందోళనను చేపట్టినది బజారున పడ్డది. సమైక్యంగా, పోరాడవలసిన విద్యార్థి లోకాన్ని నిలువునా మూడు వర్గాలుగా చీల్చినందువల్ల వారు పోరాటాలు సంఘర్షణలు తంపడి తలలు నిప్పులు కొట్టుకున్నారు.

రిజర్వేషన్లు 39 సంవత్సరాల నుండి కొనసాగుతున్నా నిరుపేదలు, పిరుగు వర్గాల ప్రజలకు ఎడుగు బొడుగు కన్పించడంలేదు. నిరుద్యోగ సంపన్న కుటుంబాల పిల్లలే రిజర్వేషన్ల వల్ల కలిగే ఫలితాలను నిర్లక్ష్యంగా నూటికి 90 శాతం అనుభవిస్తున్నారు. ఇప్పుడా దోపిడీ విధానాన్ని ఆపాలి. అలాగే వలిమిలిని పెంచితే అని నిరసనలు లభించి నిరసనలు ఉధృతంగా సమర పోరాటం, వారిలోని ధనవంతుల పిల్లలకే ఉపయోగపడగలదని గత అనుభవం వల్ల స్పష్టమౌతుంది.

మండల, మండాయరీలు, మునిసిపల్ కార్పొరేషన్ల, జిల్లా పరిషత్తు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లను 48 శాతాన్ని 71 శాతం వరకు పెంచడం జరిగినట్లుగా కన్పిస్తుంది. అయితే దాని వల్ల రాష్ట్రానికి చెందనే కలిగిన నష్ట మేమిటంటే, అంతరాలు పట్టణ ప్రాంతాల్లోను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎంతో అన్యోన్యంగా, ఆప్యాయంగా, సోదర భావంతో కలిసి మెలిసి జీవిస్తున్న యువకు పొరుగువారి జీవితాల్లో రిజర్వేషన్ల రగడ కార్చిచ్చులా వ్యాపించి వారిలో విద్వేషాగ్నిని రగిలించింది. ఇదెంతయినా విచారించవలసిన విషయం.

మన ప్రజాస్వామ్య అద్భుతమైన లక్షణ మేమిటంటే, ప్రజలకు మాత్రం పరమోన్నతమైనది. రిజర్వేషన్లు ఉండాలి. కాని, కేంద్రంలోని ప్రధాన మంత్రులకు, వారి మంత్రులకు, రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులకు, వారి మంత్రులకు పరమోన్నతమైనది కాని. రిజర్వేషన్లు కాని పనికిరావు. మరో విధంగా ఏమిటంటే, ప్రభుత్వోద్యోగులైన అధ్యాపకులు, డాక్టర్లు, మరెవరైనా పార్టుటైం ఉద్యోగానికి అట్టలు కాదు. వారు మరో బాధ్యతను స్వీకరించకూడదు. కాని ముఖ్యమంత్రి గారికి అనియమ నిబంధనలు వర్తించవా? ముఖ్యమంత్రిగారు ఎన్నైనా చేయవచ్చు (సిబ్బంది ధర్మ ఏ తప్పు చేయదు) అడిగే హక్కు ఎవరికీ లేదు.

భారతదేశంలో అనేక యువ రాష్ట్రాలు కంటె ఆంధ్ర రాష్ట్రం వెనుకబడి ఉంది. పారిశ్రామికాభివృద్ధి కుంటుపడింది. గ్రామీణాభివృద్ధి సంతృప్తికరంగాలేదు. పేదలు, పరుగు వర్గాల ఆదాయం పెరుగలేదు. ఇది కాక పనస్వస్తుపుల ధరలు అనుదినం పెరుగుతూ ఉన్నాయి. కిరోసిన్యం రెండు రూపాయిలకిస్తున్నామంటే ఆ రెండు రూపాయలైనా పేదప్రజల దగ్గరుండాలి గదా? ఆ రెండు రూపాయలు వారి వద్ద ఉంటే పత్రికల్లో నిత్యం చదువుతున్నట్లు మహబూబునగర్‌లో ఆకలిచావులుండేవికావు. గదా? కేవలం విద్యుంధినే మనిషి ప్రగతికలేదు. మనిషి మనుగడకు యింకా ఎన్నో వస్తువులు కావాలి. సాంఘికంగా చూస్తే సరియైన భక్షణేతరమైంది. లారీ డ్రైవర్ సరణాలు, దోపిడిలు, అత్యహత్యలు, దౌర్జన్యాలు పెరుగుచయ్యాయి. వరద దోపిడులు, కరువుపీడితుల ఆక్రందనాలు పత్రికల్లో కోకొల్లలు.

దక్షిణాది రాష్ట్రాల్లో ప్రభుత్వ అంతర్గతంగా చూస్తే ఆంధ్ర రాష్ట్రంలోనే నిరక్షరాస్యులసంఖ్య ఎక్కువ. అంతే కాదు భారతదేశంలోని 21 రాష్ట్రాల్లో ఆంధ్రరాష్ట్రంలోని నిరక్షరాస్యుల సంఖ్య 17 వ స్థానంలో ఉంది. అక్షరాస్యతలో యింత వెనుకపడి ఉన్నా, మన విద్యారంగంలోని విప్లవాత్మకమైన మార్పులను గురించి, ప్రగతిని గురించి అనుదినం పత్రికల్లో ప్రకటనలు చేస్తూనే ఉండడం ఆశ్చర్యాన్ని, అగ్రహాన్ని కలిగిస్తున్నవి.

కాబట్టి మన విద్యాశాఖామాత్యుడు, ముఖ్యమంత్రిగారు విద్యారంగంలోవిప్లవాత్మకమైన మార్పులను గురించి మాట్లాడే ముందు యథార్థ పరిస్థితులను తెలుసు కోవాలి. పనిపుల కొట్టాలుగా ఉన్న ప్రాథమిక పాఠశాలలను, అస్తవ్యస్తంగా నున్న మాధ్యమిక పాఠశాలలను, వాటికి కావలసిన వసతులను సౌకర్యాలను కలుగచేయాలి. విద్యార్థులు ఉపాధి కోసం ప్రణాళికా బద్ధమైన విద్యను ప్రోత్సహించాలి. ఒక్కో చిన్న విషయానికి, ఒక్కో కమిటీని నియమించి, ఆ కమిటీ రిపోర్టుల కోసరం, కాలం గడుపుతూ కూర్చున్నందు వల్ల రాష్ట్ర పురోగతి కుంటుపడుతుందే కాని ముందుకు సాగదు.

కళాశాలల్లో విశ్వ విద్యాలయాల్లో క్రమ శిక్షణ రాహిత్యం పెరిగి, విద్యార్థి లోకంలో అశాంతి వ్యాపించి, అధ్యాపక వర్గంలో కర్తవ్యనిష్ఠ సన్నగిల్లింది. దోధన, పరిశోధన రంగాల్లో కార్యక్రమం ప్రకారం, సరంత్రప్తికరంగా పని జరగడం లేదు. వారిలో క్రమ శిక్షణను నెలకొల్పి విద్యారంగాన్ని తీర్చిదిద్ది దానిని సాంఘిక ఆర్థిక పురోభివృద్ధికి రోడ్డుదేటట్లుగా చేయవలసిన బాధ్యత, రాష్ట్రంలో 30 లక్షలకు పైగా నిరుద్యోగులు తమ జీవిత యాత్రను సజావుగా సాగించలేక గత మత మవుతుంటే, వారికి రోడు యింతా కళాశాల, విశ్వ విద్యాలయాల నుండి పట్టభద్రుల సంఖ్యను పెంచుతూ పోవుటంటే. విద్యావిధానం రవిష్యత్తు అంధకార మయ్యేటట్లు కదా? ఉన్న దానిని మార్చడమే విప్లవాత్మకరంగానే కదు. విద్యకో, విద్యార్థులకు వైద్యుక్తిక అత్యున్నతి, సాంఘిక పురోభివృద్ధి సాధించ కలిగినప్పుడే అది విప్లవాత్మకమౌతుంది. వారి జీవితాలను వెలుగులను ప్రసాదిస్తుంది. వైద్యరంగంలో గూడ మన జనరల్ గదన్నమెంటు అనుపక్రమ స్థితిగతులు దాడుణంగా ఉన్నాయంటే. సామాన్యులు, నిరుపేదలుగూడ ప్రభుత్వ ఆసుపత్రులకు పోవడానికి భయపడి ప్రయత్నించటం అనుపక్రమంకే పోతున్నారు.

మనరాష్ట్ర పురోభివృద్ధికి రథసారథి ముఖ్యమంత్రిగారే. ఇటువంటి కీలక నీయమైన స్థితిలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలోగల కష్టపడి రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలి. తోటి మంత్రులను ఉత్తేజితులను కావించి, అధికారులను ప్రోత్సహించి, రాష్ట్రాభ్యున్నతికోసంపనిచేసే పని చేయించాలి. ప్రజల మధ్యకివెళ్ళి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొంటూ, రాష్ట్ర ప్రయోజనాల కోసమే దృష్టిని కేంద్రీకరించాలి. కాని పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, ఎన్నికల నిధుల నిమిత్తం సినిమాల్లో నటించడం హాస్యాస్పదం. ఇంతకుముందు, ఎం.జి. రామచంద్రన్ సినిమాల్లో నటించడంచు కొంటే, అప్పటి ప్రధానమంత్రి దూర్జటీదేశాయ్ అయనను మర్యాదగా మందలించిన విషయం తెలిసినదే. సినిమా జీవితం వేరు. అసలు జీవితం వేరు. వ్యక్తిగతంగా ధనార్జనేజీవితధ్యేయంగా భావించుకొని, సినిమాల్లో నటించాలనుకొంటే ఎవరికీ అభ్యంతరముండదు. ఒకరాష్ట్రానికి ముఖ్యమంత్రిగాఉండి సినిమాల్లోపాల్గొంటుంటే చేయడం రాష్ట్రంలో అసులలో ఉన్న నియమ నిబంధనలకు, సాంప్రదాయాలకు విరుద్ధం. అలా చేయవలసిన కొన్నప్పుడు ముఖ్యమంత్రి పదవిని త్యజించి, దానిని మరొకరికి అప్పచెప్పడం కనీస మర్యాద.

— ప్రొ॥ జి. సుందరరెడ్డి

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. మాఘ మాస శు. షష్ఠి : బుధవారం
1987 జ.సం. ఫిబ్రవరి 4. బుధవారం. శు. షష్ఠి: ప. 8.14
అశ్వని: రా. 3.45, వర్జ్యం : రా. 11.32 మొదలు. 1.13 వరకు.
1987వ సం. ఫిబ్రవరి 5: గురువారం శు. సప్తమి : ప. 9.07
భరణి. తె. 5.44 వర్జ్యం : ప. 2.09 మొదలు 3.53 వరకు.

4-2-1987 బుధవారం శక. సం. 1908 – మాఘం – 15

మేషం: మీ మాట చెలామణి అవుతుంది. ఇతర కార్యాలలో పనులుంటాయి.

వృషభం: ఉద్యోగాన కొంత మెరుగు, అందే ఎంతో కాలంగా నెరవేరని పనులు సానుకూల పడుతాయి. ఉత్తమ పంచాయతీ దినం.

మిథునం: వెనుకముందు లాలోచించి, చేసిన పనులన్నీ గాని, వ్యవహారాలకి గాని విఘాతంరాదు, మీద తెల్లని ధాన్య వ్యాపారస్థులకు మేలైన దినం.

కర్కాటకం: "అర్థాష్టమ శని చేత," బాధలు తప్పడం లేదు ఒకవైపు యిబ్బంది పరిష్కారానికాన లేకపోగా, దినదిన గండంగా ఉండటం గమనించే ఉంటారు.

సింహం: అప్పుల బాధ అధిక మవుతుంది. ఆదాయ మందు లోపం కనిపిస్తుంది, అనవసర ఖర్చులు పరిధి దాటిన అగత్యం ఉంటుంది. రాజకీయ వాదులకు మేలుగాదు.

కన్య: ఈ దినమంతా, అనుకోనివి ఒకటి, అయ్యే దొకటి. దూర బంధువులు యింటికి రావటం, తద్వారా వ్యయమున్నది.

తుల: విశిష్ట వస్తు సేకరణకు అనుకూలం. మీ యింట శుభ ప్రియభాషణలుంటాయి. సహనీయతను కలిగి కొనడం జరుగుతుంది.

వృశ్చికం: పూజ్యుల పరిచయం ఏర్పడుతుంది, విద్యా వినోదాలలో కొంచెపడు కాలక్షేపం, విందు వినోదాలలో కొంచెపడు కాలక్షేపం.

ధనుస్సు: రాజకీయ వాదులు, గట్టి ప్రయత్నాలు చేస్తే లాభ దాయకం. మీ మాట చెలామణి అవుతుంది. ఇతర కార్యాలలో పనులుంటాయి.

మకరం: మీ మాటకు నలుగురలో చెలామణికి ఆక్షేపణ లేదు. మీ వృత్తి వ్యాపారంలో పనుంది. ఇంట కార్యాల ప్రసక్తికి ఆస్కారం.

కుంభం: వ్యాపారం బాగా సాగి పోవుటకు ఆక్షేపణ లేదు. లాభదాయకమైన దినం. వృత్తి యందు విరామం, ఉద్యోగ మందు "ప్రమోషన్"కు కొంచెపడు ఆస్కారం.

మీనం: నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడ నున్నది. పత్రికా వ్యాపారాన మేలున్నది. దూర వ్యాపారాన కొంత మేలు చేకూరుతుంది. ఆరోగ్య స్థితి మెరుగు.

అధికార మందు వృద్ధి చేకూరుతుంది. అవసరాలు తీరుతాయి. దూర బంధువులు యింటికి రానున్నారు. మరి కొంతయున్నాయి. అధిక వ్యయం తప్పదు.

ఉద్యోగాన కొంత మెరుగు, అందే ఎంతో కాలంగా నెరవేరని పనులు సానుకూల పడుతాయి. ఉత్తమ పంచాయతీ దినం.

వెనుకముందు లాలోచించి, చేసిన పనులన్నీ గాని, వ్యవహారానికి గాని విఘాతంరాదు, మీద తెల్లని ధాన్య వ్యాపారస్థులకు మేలైన దినం.

– విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

లేఖలు

బలపర్దపమునకు "శతావరిమూలం"

అయ్యా, శ్రీం సౌందర్యపోషణకు గల్పవటం దాదిక్కు, ఆదాన్ను నిలుపుటకు, బలమును పెరుగుటకు, యౌవనమును నిల్పుటకు మందులు కూడింపమని సోదరీమణులు గతంలో వ్రాసారు ప్రశ్నలు. నాకు పత్రికాలోకి; చేరటేని స్థితిలో వుండినాను. అందువలన ఆలస్యమైనది. క్షమార్హుడను.

గల్పవటమైన స్త్రీలకు ఆదాన్ను నిరోధించుటకు బలమును పెరుగుటకు యౌవనమును (స్త్రీ, పురుషులకు) నిల్పుటకు "శతావరిమూలం" చూర్ణము ప్రేమ్లు పాలలో సేవించిన మైదాకికి మంచిది.

అతిమాత్ర వ్యాధికి ఈ చూర్ణ సేవన మంచిది. అయితే మధు మేహ రోగులు దీని వాడరాదు. దీని ఈ ఔషధిలో ఎక్కువభాగం గ్లూకోజ్‌వలనవుంది.

లోపలుంచు, ఈ చూర్ణము సుపాంలో సేవించవలయును నెట్టుయల్ డిన్ ఎదిరిటీలో ఈ చూర్ణములో సమభాగం లభ్యగుందాని చూర్ణమును కలిపి ఉపయోగించాలం వాడవలెను శతావరి సంస్కృతం ఎర్లిప్పీవలగడ్డ తెలుగు అస్పరాగస్ రేసిమోసస్, విష్ణు లాదిని.

ఈ మూలిక మన రాష్ట్రంలో అన్ని ప్రదేశములో లభ్యమగుచున్నది. అడుక్కోవడంలో దీనికి మించిన దాదిక్ మరొకటి లేదు.

డాక్టరు తలుపూరు నాగేశ్వరరావు, (మాజీ)వార్డెటినర్ ఆస్థాన వైద్యులు బ్రాహ్మణవీధి, వి. కోటపాడు, పందు నేరు తాలూకా, విశాఖపట్నం–517424.

అభ్యుదయానికి నిరోధం

అయ్యా. కవిరాజు త్రిపురనేని రామస్వామిగారు స్త్రీ సంఘ పౌరోహిత్యం స్థాపించి బాలవిధవ నిర్ధారణానికి ప్రచారం చేశారని కొన్ని పత్రికలు, కొంతమంది పండితులు ప్రచారం చేయుచున్నారు. ఇది దుష్ట ప్రచారమే గాక అర్థం లేని ప్రచారం ఆయన వివాహాలు బ్రాహ్మణ పురోహితులేగాక ఏ కులం వారైన, ఎవరైన పౌరోహిత్యం జరుపుటకు అర్హులని వారి అభిప్రాయం. సర్వ సంఘ పౌరోహిత్యాన్ని ప్రవేశపెడతారు. ఆచేశాక అర్థం కాని సంస్కృత పదాలో వివాహములు జరుపుట సమంజసం కాదు అని వారి నిర్వికారి ప్రాయం మధురమైన, అర్థవంతమైన, సరళమైన మన తెలుగు పదాలో అందరు అర్థమయ్యే భాషలో చేయించుట సమంజసమని వారి అభిప్రాయం. రెండు భాగ పంచలో జరుపుతున్నవారో వివాహములు జరుపుట సంచితని వారి అభిప్రాయం. వారు యీ పద్ధతిలో 1920 సంలో కూర్మా వేణుగోపాలస్వామిగారి వివాహం చేయించారని, గోపాలస్వామిగారే నాతో చెప్పారు అనాడు కొంతమంది బ్రాహ్మణ పురోహితులు రాళ్ళలో కొట్టినట్లు చెప్పారు. అది పట్టకూడదు అని వారికి తగులు లేదు. అప్పటికి ఆయన వివాహ విధి పుస్తకం వ్రాయలేదు. కాగితం మీద వ్రాసుకొని వచ్చి ప్రవేశాలు చేయించి, వివాహం చేయించారట. 1942లో మరో వివాహం. నా వివాహం జరిపించారు. ఆనాటి ఆయన ఉపన్యాసం నా చెవులలో గింగిరుమనుచున్నది. చలాలు లేనిది, దాటిని కొంతమంది స్వార్థపరులు కల్పించారని చెప్పారు. ఆయన ఉపన్యాసాన్ని కొనసాగించుట మరణము మాట మౌనం అది అనేక అనర్థాలకు దారి తీయుచున్నదని చెప్పారు. ప్రస్తుతమా హిందూ మతం అనుకూలాలే అన్ని గోవలనియు అలే జారి పరచనంటున్న, అవైద్యులు కారణమని చెప్పి పుస్తకాలు మూసిరాడు. అట్టి నిష్కలంక దేశభక్తునకు, భావ విప్లవ వైతాళికునకు, సంఘ సంస్కర్తకు మరి చెప్పి ఉన్నవని చెప్పుట, మహాత్మాంతర పూర్వమైన అభ్యుదయ నిరోధకులన్న మాట.

డాక్టర్ ప్రభుగారిని చేంబోలు రామారావు, గుడివాడ.

రైతుప్రపంచం

అయ్యా, వారంలో శుక్రవారం ప్రచురిస్తున్న సరికొత్త శీర్షిక "రైతు ప్రపంచం" ముఖ్యంగా రైతాంగ సోదరులకు ఉపయోగకరంగా ఉంటుంది, రాష్ట్రంలోని పంటలను, కోళ్లు, పశువులను సంబంధించిన సమాచారాన్ని నీలుంకేపోలోనుగా ప్రచురిస్తే సమంజసంగా ఉంటుందని మనవి.

ఏం. శివాజీ, తండ్రి ఏం. వి. భాగవతరావు, మోదుగూడెం (గుంటూరు)

సెయిలోసరియల్

నిర్ణయం

మల్లాది ఉష

(గత సంచిక తరువాయి)

"31 మా అమ్మా, నాన్న మన పెళ్ళికి ఒప్పుకున్నారు. మనం చాలా హేపీగా ఉంటారి. నాకు చాలా సంతోషంగా ఉంది."

"మన పెళ్ళి జరగకపోతేనే మంచిదిలేండి" నీలిమ చప్పున అంది.

–"ఎందుకు?" ప్రసాద్ అడిగాడు ఆశ్చర్యంగా.

"నేను చాలా కష్టజాతకురాలిని. పుట్టి తల్లిని పోగొట్టుకున్నాను. పెళ్ళంటూ మొదలుపెట్టి తండ్రిని పోగొట్టుకున్నాను. నా దరిద్రపు జాతకం మీకు ముడిపెడ్తే మీ జీవితం ఏమౌతుందో అని నాకు భయంగా ఉంది" నీలిమ కళ్ళనుండి నీళ్ళు జలజలా రాలాయి.

ప్రసాద్‌కు నీలిమపైన జాలి కలిగింది.

లేచి ఆమె పక్కన కూర్చుని నీలిమ చేయిపట్టుకుని "నీలూ! అటువంటి సెంటిమెంట్స్ నాకేంలేవు. దేవుడు ఎవరినుదుట ఎలారాస్తే అలానే జరుగుతుంది" మృదువుగా చెప్పాడు.

ప్రసాద్ ఎంత చెప్పినా నీలిమ పెళ్ళికి అంగీకరించలేదు. ప్రియ కాఫీ తీసుకుని వచ్చింది. ప్రియనుచూసి నీలిమ గబుక్కున లేచి పక్క కుర్చీలో కూర్చుంది.

"ప్రసాద్! నేను ఎంత చెప్పినా నీలిమ పెళ్ళికి ఒప్పుకోవటం లేదు. మీ అన్నగారుకూడా చెప్పారు. ఆమె మొండిపట్టు వదలంలేదు" కాఫీ కప్పు ప్రసాద్‌కి ఇస్తూ చెప్పింది.

"ఎలాగో అమ్మా, నాన్నను ఒప్పించాను ప్రియా! నీకోసమాత్రం ఒప్పించలేకపోయాను. నష్టజాతకం అంటూ పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోంది".

ప్రియ, ప్రసాద్ మధ్యాహ్నందాకా చెప్పగా, చెప్పగా చివరకు విధిలేక నీలిమ ఒప్పుకుంది.

"మీ ఇద్దరిమాట ఇక కాదనలేను. కానీ తరువాత ఏదైనా జరిగితే పాపిష్టి జాతకురాలంటూ నన్ను నిందిస్తే నేను భరించలేను" అంటుండగానే నీలిమకు తిరిగి దుఃఖం ముంచుకువచ్చింది.

తండ్రి మరణం, సవతితల్లి నిరాదరణ, అశగా ఎదురుచూసిన పెళ్ళి విఘ్నంకావటం ఆమె భరించలేకపోతోంది.

"నీలిమా! అంతా నీ భయమే. ఏమీ జరగదు. ఒకవేళ ఏదైనా జరిగినా అది దైవలిఖితమేకానీ నువ్వు బాధ్యురాలవి ఎలా అవుతావు?" ప్రియ అడిగింది.

"అవును నేనూ అలానే అనుకుంటాను" అన్నాడు ప్రసాద్.

చంపతి, లలితమ్మ నీలిమ పెళ్ళి పెద్దలుగా నీలిమ వివాహం ప్రసాద్‌తో నిర్విఘ్నంగా జరిగిపోయింది. చంపతి సంతోషాన్ని నీలిమ రాజమండ్రిలోఉన్న తమ బంధువులందరికీ పేరుపేరున శుభలేఖలు పంపింది. చాలామంది వచ్చారుకూడా. నవతితల్లి అనసూయకు ప్రత్యేకంగా లెటర్‌కూడా రాసింది. కానీ అవిరాకానీ, కూరుళ్ళుకానీ రాలేదు. నీలిమకు పదునకు దాదాపు అయిన శేషవ్‌కూడా వచ్చాడు. అందరూ తల్లీ, తండ్రి లేని పిల్ల అని నీలిమకు కానుకలు బాగా ఇచ్చారు. పెళ్ళి భద్రు అంతా రావుగారూ, మోహన్ భరించారు. చంపతి డబ్బు పాయం చేయలేకపోయినా పెళ్ళి పెత్తనం అంతా లక్షణంగా నిర్వహించారు. రాఘవరావు కూతురి అత్తవారికి ఇస్తానన్న యాభై వేలు సొమ్ము మినహాయించి మిగిలినవన్నీ ఘనంగానే చేసారు. ఆరోజంతా నీలిమ తండ్రిని తలచుకుని కళ్ళనీళ్ళు పెట్టుకుంటూనే ఉంది. ఆ శుభసమయంలో మాటకు అలా కళ్ళనీళ్ళు పెట్టుకోకూడదని అందరూ తేలకలేస్తూనే ఉన్నారు.

తమ మాట కాదని ప్రసాద్ నీలిమకోసం అంత అరాటపడి చేసుకోవటం ప్రసాద్ తల్లీ, తండ్రికి అసలు ఇష్టంలేదు. కొడుకును వదులుకోలేక ఎలాగో ఒప్పుకున్నారు. అందరూ కలసి పెళ్ళి ఎంత బాగా చేసినా యాభై వేలు లేవే! అని వాళ్ళ మనసుల్లో అసంతృప్తి రాజుకోసాగింది.

అనాడు రావుగారు వాళ్ళను ఒప్పించటానికి కట్నకానుకలు తాను ఇస్తానన్నాడే కానీ, ప్రసాద్‌మాత్రం అయన్ని సొమ్ము ఏమీ ముట్టజెప్పొద్దని తల్లీ, తండ్రి తృప్తికోసం సేవలం పెళ్ళిమాత్రం జరిపించవని కోరటంతో మౌనంగా ఉండిపోయాడు.

"కట్నంసొమ్ము ఇస్తానన్నారుగా మీరు" అంటూ అయన్ని నిలేసి అడిగే సాహసం ఆనకపుట్టుకగానీ, గోపాలరావుకుకానీ లేకపోయింది.

మన బంగారం మంచిది కానప్పుడు కంసాలిని అనటం దేనికి? తమ కొడుకే పెళ్ళి వాళ్ళలో చేరినప్పుడు ఇక తమ మాట సాగుతుందా? అనుకుని దుడుకున్నారు.

ప్రసాద్ అక్క, తమ్ముడుకూడా పెళ్ళికి వచ్చారు. వాళ్ళుకూడా ఈ పెళ్ళిపట్ల ఏమంత ఉత్సాహం చూపించలేదు.

ఏలాగైతేనేం బంధుమిత్రులమధ్య నీలిమ వివాహం జరిగిపోయింది. నీలిమను అత్తవారింటికి తీసుకువచ్చారు. వెంట ప్రియ వచ్చింది. అత్త



కలెక్టర్‌గారి అబ్బాయి నాగార్జున, రజని

పుంజుకొంటున్న కలెక్టరుగారిఅబ్బాయి

ఎన్. ఎస్. క్రియేషన్స్ నిర్మిస్తున్న రెండవ చిత్రం తాలూకు ప్రోగ్రెస్‌ను మద్రాసు పాత్రికేయులకు తెలిపాడు నిర్మాత శ్రీ సురేంద్ర

కస్తూరి రంగనివాసులోని వారి కార్యాలయంలో జనవరి 26 న ప్రెస్ మీట్ జరిగింది.

"నటసమ్రాట్" నాగేశ్వరరావు కలెక్టరుగా, వారి అబ్బాయిగా నాగార్జున నటిస్తున్న ఈ చిత్రానికి మూడు షెడ్యూల్స్ పూర్తయినట్లు, 60 శాతం చిత్రంపూర్తయినట్లు,నిర్మాత సురేంద్ర చెప్పాడు.

కొడైకెనాల్, నాగార్జున రజని పాల్గొన్న పాటను జనవరి షెడ్యూలులో పూర్తిచేసినట్లు, దర్శకుడు గోపాల్ తెలిపాడు.

జనవరి 27 నుంచి, ఫిబ్రవరి 8 వరకు జరిగేది నుగింపు షెడ్యూలని ఉగాది చిత్రాన్ని విడుదల చేసే వుద్దేశ్యం వుందని, సురేంద్ర తెలిపాడు.

నీతి, న్యాయం, ధర్మంయొక్క విలువలను పరిరక్షించే కలెక్టర్‌గా శ్రీ అక్కినేని, నిష్ఠాంతరీత్యా తండ్రిలో ఏకీభవిస్తూ, అవరణ రీత్యా మరో మార్గాన్ని అనుసరించిన అబ్బాయిగా నాగార్జున నటిస్తున్న "కలెక్టరుగారి అబ్బాయి" చిత్రంలో ఫ్యామిలీ డ్రామాకు ఎక్కువ ప్రాముఖ్యత వున్న నిజాన్ని, నిర్మాత వివరించాడు.

"తండ్రిగారితో నటించడానికి మొదట్లో కాస్త భయపడ్డాను. వారం రోజులు నిద్ర కూడా పట్టింది కాదు. మొదటి రోజు షూటింగు కాగానే అడ్జెస్టు అయ్యాను అన్నాడు నాగార్జున

"ఈచిత్రంలో డైలాగ్ డ్రామాకు ఎక్కువ ప్రాధాన్యం వుండడం ఒకవైపైతే తండ్రి గారితో కలిసి పని చెయ్యడం ఒప్పేషాలిటీ" అన్నాడు "ప్రేమ సామ్రాట్" నాగార్జున తండ్రికి తన యుడికి నటనలు నరిగిపోయే శ్రీ మూర్తిగా "ఊర్వశి" శారద ఉదాత్తమైన పాత్రను పోషిస్తున్నారు.

"చిలికి చిలికి గాలి వాన అయినట్టు చిన్న అభిప్రాయ భేదంతో ప్రారంభ మైన తండ్రి కొడుకుల సంవాదం; భూకంపంగా మారడం ఈచిత్రంలోని ప్రధాన యితి వృత్తం" అన్నాడు సురేంద్ర.

ఈ చిత్రం తరువాత నాగార్జున నిటి స్తున్న చిత్రాంగూర్చి, అయనే చెప్పిన వివరాలు.

1) అన్న పూర్ణా స్టూడియోస్ "అగ్నిపుత్రుడు" శ్రీ రాఘవేంద్రరావు 2) వి. ఎం. సి. ప్రొడక్షన్స్ తొలి చిత్రం, శ్రీప్రాంతిమూర్. 3)అన్న పూర్ణా స్టూడియోస్ కొత్త చిత్రం. శ్రీ దాసరి నారాయణరావు. 4) సురేష్ ప్రొడక్షన్స్ కొత్త చిత్రం. 5) స్వాప్నికా క్రియేషన్స్ కొత్త చిత్రం.

"మజ్ను" చిత్రంలో నాకు యింత పేరు వస్తుందని వూహించలేదు. ఈ విజయం నాదికాదు, శ్రీ దాసరిది. ప్రతి షాటు వారు చేసిమనుంచారు, అన్నాడు నాగార్జున.

"మరో సంవత్సరం వరకు "మజ్ను" వంటి కరుణరస భరితమైన పాత్రను పోషించను. ఈసారి శ్రీ దాసరి నన్ను డి లెజర్‌గా చూపిస్తున్నాడు.

"ప్రేమాభిషేకం, మజ్ను, దేవదాసు" చిత్రాలను అనుకరించారా అని



ఈ విలేకరి అడిగిన ప్రశ్నకు నేను "మజ్ను"గానే నటించాను, అన్నాడు నాగార్జున. "మజ్ను" చిత్రం విజయాన్ని సాధిస్తుంది అని నాన్నగారికి గట్టి నమ్మకం. కారణం "ప్రేమ నగర్" చిత్రం పూజ ఓ చిన్న అనుమానమీద అల్లబడిన కథ గనుక.

"కలెక్టరుగారిఅబ్బాయి"గా డాడితో నటనలో పోటీకానడం ఓ మధురమైన సంగతం, అన్నాడు.

ఈ చిత్రంలో నటిస్తున్నవాళ్ళు. సాంకేతిక సారథ్యం వహిస్తున్న వాళ్లు ఎవరన అక్కినేని-కారద, నాగార్జున రజని, నూతన్ ప్రసాద్-కోట, పుదర్-"పుభలేఖ" సుధాకర్, చేలు-వి. ఎల్. నారాయణ, రమాప్రభ-శ్రీంతిమ్మ నద్రా. నిర్మాత: యార్లగడ్డ సురేంద్ర, దర్శకత్వం: వి.గోపాల్, రచన: గణేష్‌పాత్రో, సంగీతం: చక్రవర్తి, కెమెరా: గోపాలరెడ్డి ఎస్,కదు: కె. గణపతిరావు- ఎ. పుష్పానంద్, ఎస్, రామ్మోహనరావు.

—శ్రీనివాస్

నేతాజీతో కొన్ని జ్ఞాపకాలు

[గతసంచిక తరువాయి]

జీవన్‌లాల్ కంపెనీలోని బద్ధిలాల్ గారింట నుండి గుజరాతీ భోజనం కొనిరాబడింది. కాని ఆయన ఆంధ్రా భోజనం రుచిమాదాలనుకుంటున్నా అన్నాడు. వెంటనే ప్రత్యేకంగా ఆంధ్రాపదార్థాలు పంపించి పద్ధింపచేశాడు. విందు ప్రారంభమైంది. పులిహోర మీదకు వెళ్ళింది బోస్‌బాబు దృష్టి. కరెంటు పోయింది. చీకట్లో పాపం పచ్చిమిరపకాయ కొరికేశాడు. అంతే కన్నులు, ముక్కు నీరుకారడం తుమ్ములు నానాఅవస్థ పడ్డాడు. దగ్గు, నాలుక మంట, పాపం పాయసం రుచి చూచేదాకా సడుపాలుంచుకోపోయాడు. ఆరోజు కరెంట్ ఫెయిలవ డానికి కారణం వెనుక ఏదో కుంభకోణం జరిగే ఉంటుందని గుసగుసలు వినపడ్డాయి. అనాటినుండి నేటి వరకు మా ఉద్యోగ రీతి అనుయాయితీ కొనసాగుతూనే ఉంది పరిశీలనా దౌర్యం మిగిల్చి అన్ని గ్రామాలకు కూడా ప్రాకింది కదా! (మన ముఖ్య పట్టణం జంటనగరాలను కూడ మినహాయించలేదు. బహుశా దీనికి పరిష్కారం అడుపు వుండునా?)

ఆ తరువాత నన్ను ఏకాంతంగా, ఆదరణగా, ఆప్యాయంగా, ఆసక్తిగా, అనురాగంలోనూ అందర్ని గురించి మా యింటి పరిస్థితులు అడిగి తెల్సుకున్నారు మా యింటికి వచ్చి మా తల్లిగార్ని చూడాల్సిన బాధ్యత చదువున్నవని, కాని అనివార్య కారణాల వల్ల రాలేక పోయినందుకు బాధ పడుతున్నాగని, క్షమించమని నా చేతులు పట్టుకుని ఎంతగానో విచారించి, అప్పటికే అర్ధరాత్రి 1న్నర గంటలు దాటిపోయింది. తెల్లవారు జామునే రైలు బోస్‌బాబు 3న్నర గంట దాటినా లేవనేలేదు. వివరతెలాగైతేనేం బాబే మేల్కొనిది, లేచిందే తడువు లేడీవిల్లలా క్షణాలలో తయారై నార్లంగర్లో నాలు గంటల పోవగానే మేళమెట్లుదిగేసి పచ్చిపాడులో తండ్రిగా కెడీనా కూడున్నాడు.హూడో ఈ మాటు అన్నపూర్ణయ్యగా బాబ మరిది శాస్త్రిగారు, అల్లూరివారు ఉన్నారు స్టేషనొకెళ్ళాం.

ఆ సరికి రైలు కదులుతూనే ఉంది. బోస్‌బాబుగారే పరుగెత్తికెళ్ళి "స్టాప్, స్టాప్" అని గట్టిగాఅర్చాడు. వారోగాడ్డ దగ్గరకే పరుగు తీసి ఆ పచ్చింది బోస్‌బాబు గారని చెప్పగానే హడావుడిగా రెడ్‌లైట్ చూపించడిని ఆపించేశారు. ఇప్పటి నుండి ఏలాగు వెళ్ళాడు. అప్పుడే నన్నుకూడా రైలుఎక్కమని పద్రాపురమ్మనమని, సుబ్బారావుగార్ని తన పత్రికలో పనిచేయుటకై కంకణకట్టి రమ్మన్నాడు. కాని ఇద్దరంకూడా ఆయనతో వెళ్ళలేకపోయాం రైలుగార్డయం మరోవిధంగా ఉంటే బుద్ధిపుట్టుకోగా అదే వార్ని అరిపిరాగా చూడడం కూడా అదే చివరిచూపవుతుందని మేం అనుకోనూలేదు. ఊహించనూ లేం పోయాం. ఆ సంఘటన బాధాకరమైన కరమైంది నిజానికి. కాని నేను కాబట్టుకుపోయా మాత్రమే ఉండి బాబన్ పచ్చేశాం వెంపురిగుయని.

"ఆజాద్‌హింద్ ఫౌజ్" పరిపాలన, పరోక్షిస్థి, బ్రైహింద్ అన్న నినాదాల సృష్టికర్త- నేతాజీబోస్ చిరస్మరణీయుడు అయిన మన సుభాష్‌చంద్రబోస్ హఠాత్తుగా అంతర్ధానం అయ్యాడు. ఈ విషయంలోని చిదంబర రహస్యం నేటికీ సమాధానం రాని ప్రశ్నార్థకాలు గానే నిల్చివున్నవి. వారే కనుక తానాడుంటే దేశచరిత్ర సరోపాలుపు తిరిగివుండి ఉండేదికదా! 1928 కలకత్తా కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన మోతీలాల్ నెహ్రూగారు పచ్చి నప్పుడు బోస్‌బాబు పూర్తి మింటరీ యూనిఫారంలో మంగోలీ కోర్ట్ కేప్టన్ "గార్డ్ ఆఫ్ ఆనర్"గా ఇచ్చినట్టు బంబీ దాదామహాదాయిని. ఆరోజుల్లోనే అయన మిలటరీలో తీవ్రగా ఉన్నా విధంగానే ఉండగానే రీనిగ్ర ఆయన దాదాపు నేటి యువతకు తెల్సి

దేశ స్వరాజ్యానికై విదేశీ పాలన నుండి విముక్తికై మాడవేషాంలో అయనపడ్డ పాట్లుగూర్చి వదువుతూంటే బాధేకాదు, కంఠనీరుకూడా వారును. అనాటి దేశభక్తులు అన్ని ఇన్నికాదు ఎన్నో అగడాట్లు పడ్డారు. ప్రాణాలేవి ఏకోశాన లేనేలేదుగా. సర్వం త్యాగం చేసి అనారికి ప్రాణాలు దేశమాత పాదాలవద్ద పణంగాపెట్టిన వారెందరో మహానుభావులు వారందరికిని నా పాదాభివందనములు. దోపుడుబుకు విదేశీపనితవల్ల ఓ కుమార్తె కల్గెను. అజాద్‌హింద్‌ఫౌజ్ (ఐ.యన్.ఎ) లోని రెజిమెంట్స్‌కు మనదేశనాయకు లెందరో పేర్లో ఉంచెను మన నేతాజీ బోస్‌బాబు. చిరస్మరణీయుడు బోస్‌బాబు.

నిస్వార్థ త్యాగానికి బోస్‌బాబు నాటి మహా నాయకులేవర్కిని తీసిపోరు. నిష్కలంక చరిత్రను స్థాపించుకున్న మహనీయుడు, ఇంతటి మహనీయుని కళకం అనాటి 2వ ప్రపంచ యుద్ధం ముమ్మరంగా సాగుకాలంలో అప్పుడప్పుడు బాగా ప్రొద్దుపోయిన రాత్రుళ్ళు "ఫ్రీ ఇండియా రేడియో"లో విన్న వప్పుడు చాలా బాధగాను ఉద్రేకంగాను, విచారంగాను ఉంటూండెడిది. ఇట్టి నుపుత్రుని చరిత్ర మాటు మనుగు పోతుందా అనిపించు చున్నది. కన్యాకుమారి (దేశాగ్రం) వద్ద ఉదయాస్తమాలు ఒకేసారిగా అగుపించినట్లుగానే వెలుగు నీడలు సాగిపోయాయి. ఆత్మవిశ్వాసం, చిత్తశుద్ధి, దేశభక్తి, సమైక్యత, నీతి, నిజాయితీలు, పట్టుదల, కార్యదక్షతలకు ఆదర్శవంతం నేటి యువతకు ధ్రువతారలకు- మన నేతాజీ బోస్ చరిత్ర.

(అయిపోయింది.

— వి. జి. ఆర్. బాబు

AP weekly 4 February

ఈ నెల శీతోష్ణ పరిస్థితి

ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద ఈ నెలంతా చల్లగానే ఉండగలదు. తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలలో ఉత్తర మధ్య భారతం నుంచి వీచే చల్లగాలుల ప్రభావంవల్ల రాత్రి పూట ఉష్ణోగ్రత గణనీయంగా పడిపోగల అవకాశం ఉంది. రాయలసీమ, తీరప్రాంతాలు- ఇక్కడమాత్రం మామూలుగా నుంచి పగటిపూట ఉష్ణోగ్రత పెరగగలదని అంచనా.

—దేశిరాజు కృష్ణారావు

వాడవాడలా రిపబ్లిక్ దినోత్సవాలు



ఈ వ్యక్తిని పట్టుకోండి బహుమతి పొందండి!

తణుకు, ఫిబ్రవరి 3 : సర్వజనా ప్రభుత్వ ఆసుపత్రిలోనిచ్చిన దీనదశ్యమూలో సరైన సంచికపోలు పట్టిచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడునని విత్తూరు జిల్లా ఎస్. పి. శ్రీజి. ఆర్ ప్రేమ్ తెలుపుచేశారు.

1985 అక్టోబరులో నిచ్చింది దీనం నిల్లుతో సబ్‌రిజిస్ట్రారికి చెప్పి సొమ్ము చేసుకొని మూడుమైన ఈ వ్యక్తికై 15 నెలలుగా పోలీసులు ఎంత గాలించినా పట్టుకోలేక పోయారు. అనుపత్రి నిచ్చింది దీనం రు 32 వేలు రీసువాలి మాయమైన ఈ ఘటనాదొంగ ఆచూకీకి సంబంధించి నిశ్చితమైన సమాచారం లభించిన సత్యమేమ పోలీసులు తెలియ చేయవలసినదిగా ఎస్. పి. శ్రీ రామచంద్రయ్య కోరారు.

చోడవరం మండల అభ్యర్థులు

మాడుగుల ఫిబ్రవరి 3 : విశాఖపట్నం జిల్లా చోడవరం మండలస్థానం జనరల్‌కు కేటాయించినట్లుగా తెలియటంతో, వివిధ పార్టీలవారు వివిధ గ్రామాలువెళ్ళి, నాయకులను, ప్రజలను కలుసుకోవటం పార్టీ కార్యకర్తలసమావేశాలు ఏర్పాటు చేయటం, పార్టీల కార్యాలయాలు ఏర్పాటు చేయటంవంటి కార్యక్రమంలోనిమగ్నమై ఉన్నారు.

చోడవరం మండలంలో ప్రధానంగా తెలుగుదేశం, కాంగ్రెస్‌పార్టీ మధ్య గట్టి పోటీ ఉంటుంది. ఈ మండలం నుండి వి.జె.పి. ఒంటరిగా తన బలాన్ని నిరూపించుకోవటానికి ప్రయత్నిస్తుందని చెప్పవచ్చు.

ఈ మండలంలో కుల ప్రాతిపదికపై ఎన్నికలు జరుగునని ప్రజలు భావిస్తున్నారు. చోడవరం మండల కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ మంత్రి అధ్యక్షులు శ్రీ వి. సత్యారావు. చోడవరం సర్పంచ్ శ్రీ ఎస్. వెంటారావు, పార్టీ నాయకుడు శ్రీ డి. సన్యాసిరావు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ టిక్కెట్ శ్రీ వి. సత్యారావుకు ఇస్తే పార్టీకి విజయావకాశం ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇక తెలుగుదేశం పార్టీ టిక్కెట్టు కోసం, పార్టీ నాయకుడు శ్రీ కె. బలరామ పాత్రుడు, శ్రీ అయినాల సన్యాసిరావుతో పాటు మరి కొందరు పార్టీ కార్యకర్తలు కూడా తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చింది. "దేశం" టిక్కెట్టు శ్రీ కె. బలరామ పాత్రునకు వచ్చే అవకాశముందని పార్టీ వర్గాల భోగట్టా.

భారతీయ జనతాపార్టీ తరపున శ్రీ వి. అప్పారావు, శ్రీ ఎ. ఆర్. డి. శర్మ పేర్లు వినబడుతున్నాయి. వీరుకాక మరికొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులుకూడా పోటీలో వుండవచ్చునని ప్రజలు భావిస్తున్నారు. (కృ)

అమడగూరు

అమడగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో చినగానపల్లె మాజీ కరణం శ్రీ జి. లక్ష్మణరావు పతాకా విష్కరణ గావించారు.

శ్రీరాజు క్రిష్ణారెడ్డి అధ్యక్షత వహించగా ప్రధానోపాధ్యాయులు శ్రీ నారాయణరెడ్డి శ్రీనివాసరావు, రామచంద్రారెడ్డి ప్రసంగించారు. వి. ఇ. టి. శ్రీ టి. రామాంజులు నిర్వహించిన పోటీలకు, దాత శ్రీ ఎస్.వెంకటరెడ్డి (తిరెడ్డిపల్లె)తదితరులు అందజేయగా శ్రీ ఎల్. క్రిష్ణారెడ్డి అటలలో గెలుపొందిన వారికి, విజేతలకు బహుమతులుపంపిణీచేశారు.విద్యార్థి వి. గోపాలరెడ్డి ప్రార్థన చేశారు.

శ్రీ విశ్వే వందన సమర్పణ చేశారు. అమడగూరు మండల కార్యాలయంలో ఎం. ఆర్. ఒ. శ్రీ కె. వెంకటరత్నం జాతీయ పతాకావిష్కరణ గావించారు.

మండల కార్యాలయ సిబ్బందితోనూ, స్థానిక చెక్ పోస్టు సిబ్బంది, డిప్యూటీ తహసీల్దార్ శ్రీ వి. అశ్వత్థనారాయణ ప్రభృతులతో మండల కార్యాలయం కిటకిటలాడి పోయింది. అమడగూరు ఉన్నత పాఠశాల అవరణలో మిషనరీ ట్యుటోరియల్స్‌లో చిన్న చిన్న విద్యార్థులతో "అన్నం పెట్టని చదువు" అనే ఒక సాంఘిక నాటకం ప్రదర్శించి గ్రామస్థుల నుంచి ప్రశంస లందు కొన్నారు.

26వ తేది ఉదయం మిషనరీ ట్యుటోరియల్స్ అవరణలో ముఖ్య అతిథి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. నారాయణరెడ్డి పతాకా విష్కరణ గావించారు.

మిషనరీ ట్యుటోరియల్స్‌కెదిచిన శ్రీ కె.ఎస్. క్రిష్టఫర్‌నువారిసోదరబృందాన్ని గ్రామస్థులేకాక ఇతరఉపాధ్యాయబృందం ఉద్యోగస్థులు అభినందించారు.

నిర్మల్

డ్యాంకర్స్ క్లబ్ నిర్మల్ 38 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ డ్యాంక్రం ఉద్యోగులకు ఆటల, పాటలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వి జేతలకు పంచాయతీ సమితి హాలులో జరిగిన ఒక సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ అనిస్ అహమ్మద్ (జనరల్ మేనేజర్, నటరాజ్ స్పిన్నింగ్ వీవింగ్ మిల్స్) బహుమతి ప్రదానం చేశారు, స్థానిక స్టేట్ బ్యాంకు అఫ్ హైదరాబాద్ మేనేజర్ శ్రీ శివరామయ్య స్వాగతం పలికారు. త్వరలో నిర్మల్ సి. ఏ. ఐ. ఐ. టి. శిక్షణ క్లాసులు నిర్వహించడం, పరీక్ష కేంద్రాం సాధించడం కోసం కృషిచేయడం. నిర్మల్‌లో క్లియరింగ్ హౌస్ స్థాపన వంటి అంశాలపై తమ కృషి కొనసాగుతుందన్నారు. క్లబ్ ఉపాధ్యక్షులు, స్థానిక స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా మేనేజరు శ్రీ సాంబశివ సాలు ముఖ్య అతిథిని సభకు పరిచయం చేశారు.

ధర్మపురం

రిపబ్లిక్ దినోత్సవంనాడు ధర్మపురం సైనిక్‌కాలనీలో పురప్రముఖుల సమక్షంలో అర్. డి. వో శ్రీ కె. రామసుబ్బయ్య పతాక అవిష్కరణగావించారు. ఈ సందర్భంలో అయన మాట్లాడుతూ మాజీ సైనికులు ప్రభుత్వ సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

తాలూకా మాజీ సైనిక సంఘం ప్రెసిడెంట్ శ్రీ జె. నాగన్న, కార్యదర్శి శ్రీ వై. గురోజేగౌడ విసతి పత్రం సమర్పించారు. అందులో ఇరత పరకు పరిష్కృతం కావి విగ్యాదులు పరిశీలించి ఇండ్ల పట్టాలు వ్యవసాయ భూమి పట్టాలు, ప్రభుత్వ సహాయం మంజూరు చేయడంలో ఆలస్యం చెయిక తక్షణం గట్టు సమస్యం నుంచి తమను అదుకోవాలనిని విన్నవించారు. కార్యదర్శి వంటన సమర్పణ చేశారు. రాయదుర్గం మాజీ సైనిక సంఘ సర్వజన సమావేశం ప్రెసిడెంట్ శ్రీ కాలి విశ్వనాథరెడ్డి అధ్యక్షతన జరిగింది.

ఇందిరా పార్కులో టి.వి.

ధర్మవరం మునిసిపల్ ఆఫీసు దగ్గర ఇందిరా పార్కులో జనవరి 26 తేదీన ప్రజలు లింకించేందుకు టి.వి. ప్రారంభించారు. ధర్మవరం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. నాగిరెడ్డి అధ్యక్షతలో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం కమిటీ అధ్యక్షులు శ్రీ డి.వి. క్యామ్ రావు అర్‌డిలో శ్రీ కె. రామసుబ్బయ్య పాల్గొన్నారు. మిస్సిపాలిటీ ప్రజా సంక్షేమం కోసం త్వరలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించగలం దని కమిషనర్ శ్రీ వై. వి. సీరరామమూర్తి తెలిపారు. మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ ఎమ్. పెద్దయ్య స్థానిక తెలుగుదేశం కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

జనవరి22నుండి26వరకుధర్మవరం-జూనియర్ కళాశాలగ్రౌండ్స్‌లో జరిగిన పోటీలలోగెలుపొందినవిజేతలకుఅర్‌డిలో శ్రీ కె. రామసుబ్బయ్య బహుమతులు ఇచ్చారు. ప్రిన్సిపాల్ శ్రీ వి. జయరామిరెడ్డి ప్రసంగించారు క్రీడల నిర్వహణకు ఫీజినల్ డైరెక్టర్ శ్రీ వి. యస్. రాయుడు వందనసమర్పణ గావించారు.

మదకశిర

మదకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మదకశిర సర్పంచ్ శ్రీ ఎస్. ఎస్. కృష్ణమూర్తి ప్రసంగంలో విద్యార్థులు దేశ భవిష్యత్తుకు విద్యార్థులు ప్రమాణికతో మెలగాలని నేటి దేశ పరిస్థితులదృష్ట్యా భవిష్యత్ నిర్ణయానికి విద్యార్థులు వారసులని శ్రీ కృష్ణమూర్తి ఉద్బోధించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. హరి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ శ్రీ కృష్ణమూర్తి, ఉపన్యాసకులు శ్రీ ఎస్. పీలుగోపాలాచార్ విద్యార్థులకు పక్కటి సందేశం తెల్పారు.

ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వారి వారికం హాస్టళ్ళ విద్యార్థులు ప్రవాక్ భేరికో అనందోత్సాహాలతో రిపబ్లిక్ దినోత్సవం జరుపుకొన్నారు. ప్రభుత్వ అనుపత్రిలో రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. స్థానిక సరస్వతీ విద్యామందిరం బాలవారికం ఉరేగింపు పట్టణ ప్రజలను అకర్షించింది.

మదపల్లె

మదనపల్లెలో రిపబ్లిక్ దినోత్సవసందర్భంగా సబ్‌కలెక్టర్ కార్యాలయ అవరణలో సబ్‌కలెక్టరు శ్రీ ఎ. అర్. సుబ్బయ్య పతాకావిష్కరణ, పంగనూరు మునిసిపాలిటీ నీటి సరఫరా నిల్పింది వివాసగృహ ప్రారంభోత్సవం చేశారు.

పుంగనూరు

స్థానిక శాసన సభ్యుడు శ్రీ ఎస్. రామకృష్ణారెడ్డి పతాక అవిష్కరణ చేశారు. శ్రీ కె. యస్. సిద్దారెడ్డి, అడ్వోకేట్ మునిసిపల్ స్టాండింగ్‌కౌన్సిల్ అధ్యక్షత వహించారు. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎం. నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పలు శిల్పి, ఆహ్వానినున్ని కొత్తగా విచ్చేసిన శ్రీ కె. వెంగటరామయ్య, కమిషనర్ ప్రసంగించారు.

కరీంనగర్

కరీంనగర్‌లో శ్రీ తోలిన పల్లి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన రిపబ్లిక్ దినోత్సవసభలో కరీంనగర్ ఎం. ఎల్. ఎ శ్రీ సి. ఆనందరావు, ఎం. ఎల్. ఏ శ్రీ డి. వెంకటరావు. ప్రముఖ స్వాతంత్రసమరయోధుడు శ్రీ కె. వి. నరసింహారావు. శ్రీ జి. రమాపతిరావు, శ్రీ వి. విజయ రంగారావు, డా॥ రామచంద్రం ప్రసంగించారు.వీరందరికీ సన్మానములు జరిగాయి.

శ్రీ కె. వి. అమ్మిరెడ్డి, శ్రీ రియాజ్ అహ్మద్ అతిథులకు స్వాగతంపలికారు. శ్రీ డి. వెంకట్రావు అంబేద్కర్ చిత్రపటాన్ని అవిష్కరించారు. శ్రీ కె. రాజలింగం వందనసమర్పణ చేశారు. స్వాతంత్రసమరయోధుల కార్యాలయాల వద్ద శ్రీ జి.హనుమంతరావు పతాకావిష్కరణ చేశారు. (క్రం)



వయస్సు 25 సంవత్సరాలు. జీతం 1800/ వందలు (నెక్షియస్) (19 లేజ.20) వయస్సు అమ్మాయి కావలెను. కులమత పట్టింపు లేదు. వరకట్నాం ప్రసక్తి లేదు మాంసహారుపై వుండవలెను.పోటోంతో సంప్రదించవలెను. బాక్స్‌నెం. 126 ఆంధ్రపత్రిక, విజయవాడ.

* * *

చదువు అందము గం 26 సం॥ కాపు యువతికి అదే కులమునకు చెంది కృష్ణా, గోదావరి జిల్లాలలో ఉద్యోగము లేక వ్యాపారము చేయు 28 సం॥లుపై వయస్సు గం. వరుడు కావలెను. ఇంటిపేరు వగైరా తెలుపుతూ వివరములతో సంప్రదించవలెను. బాక్సు నెం.127 కేరాఫ్ ఆంధ్రపత్రిక విజయవాడ.

* * *

హరిజనగోత్రం.ఎత్తు 5.4. ఎడుపు రంగు.ఎం.కాం.చదివి బెంగుళూరులోని ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్న 28 సంవత్సరాల బ్రాహ్మణ యువతికి అదేకులానికి చెందిన భార్యను పోషించుకోగల ఉద్యోగస్థుడు కావలెను (రెండవ సంబంధమైనా అభ్యంతరం లేదు.) బాక్స్ నెం. 128, ఆంధ్రపత్రిక, విజయవాడ.

* * *

సోదరులు లేని గ్రామ్యయేటు వదువుకు హైదరాబాద్‌లో స్థిరమైన ఉద్యోగము కలిగిన 28-32 సం॥లు ఎత్తు5అ 6.6అం. శ్రీవత్సగోత్రము కాని అదేపేట నియోగి కులము గ్రామ్యయేటు అయిన వదుకు కావలెను వదువుకు యున్న స్వంత యింటిలో వుండుటకు ఇష్టమున్న ప్రాధాన్యత. వివరములతో బాక్సు నెం. 129 కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ.

తె.దే. అవినీతిని ఎదిరించండి : పి.

గుత్తి, ఫిబ్రవరి 3 : తె. దే. ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను, అవినీతిని ఎదిరించే సమయం అసన్నమైందని మాజీ మంత్రి, జిల్లా కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ పి. వి. చౌదరి కాంగ్రెస్ (ఐ) కార్యకర్తల సమావేశంలో అన్నారు.

కాంగ్రెస్ చేతనుండి జారిపోయిన రాష్ట్ర పాలనను మండల ఎన్నికలలో తిరిగి సాధించాలని. సంస్థలో చిత్తశుద్ధితో పనిచేసేవారికే మండలాధ్యక్ష పోటీకి టిక్కెట్లు యిస్తామని ఆయన అన్నారు. యువకులు ముందుకువచ్చి తె.దే అక్రమాలను, అవినీతిని ప్రజలకు తెలియజేయాలని శ్రీ చౌదరి విజ్ఞప్తిచేశారు.

అధ్యక్షుడును ఎంపిక చేయటానికి కాంగ్రెసు సంఘం మండలాలలో సర్వే టిస్తోందని. యీ ఎన్నికలలో కాంగ్రెసు విజయం తథ్యమని ఆయన విలేకరులతో అన్నారు, ఆయన వెంట జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ రెడ్డప్ప రెడ్డి, జిల్లా మహిళా కన్వీనరు శ్రీమతి శమంతక మణి. మాజీమంత్రి శ్రీ అగిశం వీరప్ప తదితరులు పున్నారు.

మంచి రోళ్ళు కావాలి

కేంద్ర ప్రభుత్వ సహకారంతో 40 మంది స్థానిక హరిజనులు ఏర్పాటు చేసిన రోళ్ళ పారిశ్రామిక కేంద్రానికి మేలు జాతి రోళ్ళు సరఫరా చేయాలని వారు కోరుతున్నారు.

కేంద్రం సరఫరా చేసిన రోళ్ళు అడు నెలంకు మించి గ్రుడ్లు పెట్టడం లేదని, వాటికి మేత కూడా సరిగా సరఫరా చేయటం లేదని హరిజన, గిరిజన సంఘ కార్యదర్శి శ్రీ లక్ష్మన్న విమర్శించారు. తీసుకువెళ్ళిన గ్రుడ్లకుకూడా పి. ఎం. సి. వారు పరైన ధర నిర్ణయించకపోవటంవల్ల హరిజనులు నష్టపోయన్నారని ఆయన ఆరోపించారు.

గుర్రపుపందాల నిర్వాహకుల అరెస్టు

గుత్తిలో గుర్రపు పందాలను నిర్వహిస్తున్న 73 మందిని పెనుగొండ ఎ. ఎస్. పి. శ్రీ సత్యేంద్ర ప్రతిహస్త. స్పెషల్‌బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ జగదీశం ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా 69 మందికి రు. 40లు వంచున జుల్మానా విధించారు. నలుగురు తనుపై ఆరోపణలను సవాల్ చేస్తున్నారు.

నిందితులనుండి పోలీసులు రు. 1.41 లక్షం నగదు, వస్తువులు స్వాధీనం చేసుకున్నారు, మొత్తం రు.9791 నగదు,రెండుపుంగాలు, 12 చేగిడీయారాలు, ఒక జీపు, ఒక స్కూటర్, ఒకమోటారుసైకిలు, రెండు గుర్రాలు, గుర్రపుబండ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అష్టావధానం

ఆదోని కళాశాల ఎన్. విద్యార్థులు మంత్రాలయంలో చిన సేవాశిబిరం ముగింపు సభ శ్రీ అశావాది ప్రభాకరరావు నిర్వహించారు.

సభకు స్థానిక సంస్కృత వ్యాకరణశాస్త్రి ప్రధానోపాధ్యాయ గణపతిభట్టు అధ్యక్షత వహించగా సర్వశ్రీ పి. వెంకటేశ్వరశర్మ, ప్రాణేశధారణి, కె. చంద్రమోళ్ళేశ్వరస్వామి, కె. వి. నారాయణ, పి. మధుసూదనరావు, ఆర్. అప్పాశాస్త్రి, కె. వాచిరాజాచార్ వి. వీరేశకుమార్ పృచ్ఛకులుగా వ్యవహరించారు. శ్రీ గణపతిభట్ట అవధానిని నూతనవస్త్రాలతో సత్కరించారు.

జ్యోతిష్య శాస్త్రవేత్త సలహా సమాధానాలకు ప్రశ్న పంపువారు జతపరచవలసిన కూపన్

కత్తిరించవలెను

జనన తేది, సమయం

జనన ప్రదేశం

జనన కాలం

దశా శేషం సం. నె. రో.

రాశి

అంశ

ప్రశ్న :

.....

.....

.....

పేరు.....

ఊరు.....

డిఫెన్స్ మెటలర్జికల్ రీసర్చ్ లేబోరేటరీ

పి. వో. కంచన్‌బాగ్,
హైదరాబాద్-500258

T.N. DMRL/ST/OGL/111/OT/30/86-87. అల్రా మాటిక్ కోర్ అండ్ మాల్ట్ మాటింగ్ మెషీన్ (1 నంబరు) నమూనా సీలు వేసిన టెండరు డైరెక్టరు డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లేబోరేటరీ, పి.వో. కంచన్‌బాగ్, హైదరాబాద్-500258 (ఏ.పి.) వారిచే కోరబడుచున్నవి. డైరెక్టర్, డిఎంఎల్‌ఎల్ హైదరాబాద్-500258 వారి పేర్న తీసుకొన్న రూ. 50 లక్ష (తిరిగి యివ్వబడదు) డ్రాఫ్టు చేసినపక్షమందే డ్రాఫ్టును యిచ్చిన మీపట్ల వ్రాత మూలకంగా అభ్యర్థన పెట్టుకొని డైరెక్టర్, డిఎంఎల్‌ఎల్, హైదరాబాద్-500258 వారి మందు 4-3-87 నాటి వరకు టెండరు పారములు మరియు వివరమైన స్పెసిఫికేషన్లు/డ్రాయింగులు పొందవచ్చును టెండర్లు 5-3-1987 నాడు మ. 2 గం.కు తెరువబడును. ఇతర వివరాలు 28-1-87 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 686 (331) 86

ఆల్ ఇండియా రేడియో

టెండర్ నోటీసు పొడిగింపు

No. EE (E)/M/W-3/86-87/Ac/హైదరాబాద్ వద్ద టి.వి. స్టుడియోనకు మూవబుల్ లైట్ బాటెన్ సిస్టమ్ (Movable light batten system) ను ఏర్పాటుచేయు పనికి ఏ.ఇ. డబ్ల్యుడి, ఎం ఇ ఎస్, రాష్ట్ర పిడబ్ల్యు డి, వి&టి (ఎలక్ట్రికల్) మరియు రైల్వేలకు చెందిన అమోదిత మరియు అర్హతగల కాంట్రాక్టర్ల నుండి సీలు చేసిన టెండరు నోటీసు గడువు తేదీ 18-2-1987 నాడు మ. 3 గం.ం వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) సివిల్ కన్‌స్ట్రక్షన్ వింగ్, ఆల్ ఇండియా రేడియో, మద్రాసు-4 వారిచే పొడిగింపబడినది. అందచేయబడిన టెండరు రూ. 16,77,210 రూపాయల్లో రూ. 20,000 టెండరు షెడ్యూలు ఫీ రూ. 158-25లను నగదు/డిడి ద్వారా చెల్లించి (తిరిగి యివ్వబడదు) జనరల్ నిబంధనలు మరియు టెండరు ఫారములను రూ. 100+ఎస్.టి. నగదుగా చెల్లించి (తిరిగియివ్వబడదు) యుటీలిటీ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్ జాబితాపర్చి సైదాబాద్ కార్యాలయం నుండి 6-2-87 నాటి వరకు ఏ పనిరోజునైనా సా. 4గం వరకు పొందవచ్చును.

DAVP 635 (1285)86

నోటీసు, బహిరంగప్రకటన

జిల్లా మున్సిఫ్ కోర్టు
తాండూరు
రంగారెడ్డి జిల్లా

I. A. No. 376/85
in
O. S. No. 92/79

శివప్ప తండ్రి తిరప్ప. వాది
మరియు
గింగుప్తి స్టోన్‌కంపెనీ S.N. 163
మరియు ఇతరులు ప్రతివాదులు

To

శ్రీమతి కిరణ్‌శర్మ D/o షేడ్ ప్రకాశ్‌శర్మ నివాసం తాండూరు, రంగారెడ్డి జిల్లా. యిందుమూలంగా తెలియచేయవది ఏమనగా పైన తెలుపబడిన కేసు 10-2-1987వ తేదీ వరకు వాయిదా చేయబడినది. కాబట్టి పై తేదీనాడు ఉ. 10.30 సమయ పై కోర్టులో హాజరు కాగలరు. లేనిచో పై దావా ఏక పక్షమున నిర్ణయించబడును.

వారి తరపున న్యాయవాది
విజయకుమార్ తిర్మల్
బి.కాం.ఎల్.ఎల్.బి.
& మోహన్‌రావు
అడ్వకేట్స్ వికారాబాద్

హైదరాబాద్ జిల్లా కలక్టర్ వారి కార్యాలయం

మెమో నెం. D3/7154/83 తేది : 12-11-85
వుంబర్ చేస్తూర్ నం. 31, తేది : 21-1-86

ఫారం నెం. - 5

ఇనామ్ వెన్యూ డిపార్టుమెంటు జి. వో. ఎం. ఎస్ నం. 713 తేది 1982 ద్వారా యివ్వబడిన అధికారాలను జనియాగిండకొని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ వారు భూసేకరణ చట్టము 6 వ సెక్షను ప్రకారము ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన భూములు నిర్దిష్టము 1985-86 వ. గజములు ప్రయోజనకర కార్యములు అగాన పద్మావతీ మార్గంనుండి హిమాయత్‌నగర్ వరకు రోడ్డును వెడల్పు చేయుటకొరకు కావలసియున్నదని యిందుమూలంగా తూర్చిగా ప్రకటించబడ్డదైనది.

భూసేకరణ చట్టములోని 3, 7 విభాగము క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎల్.ఎ-ఎం.సి.హెచ్, హైదరాబాద్ గారిని నియమిస్తూ, ఆ భూమిని సేకరించే నిమిత్తం దత్తస్వీకారం జారీచేయవలసిందిగా అదేశించడం అయినది. కలక్టర్ గారు ఆ చట్టంలోని 17 వ విభాగపు (1) వ ఉప విభాగం క్రింద ఆ చట్టంలోని 9 వ విభాగపు (1) వ ఉపవిభాగములో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట/తరువాత ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడ ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానులు అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలక్టర్ భూసేకరణ (ఎం.సి.హెచ్) హైదరాబాద్ కార్యాలయములో ఉంచబడియున్నది. దానిని కార్యాలయ పనివేళలలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : హైదరాబాద్ మండలం : ముషీరాబాద్ గ్రామం : నల్లకుంట

భూమి వివరణ పెట్టా లేదా మాగాణి లేదా పొరంబోకు స. నెం. లేదా సైమాస్ నెం. లేదా టి. ఎస్. నెం.	యజమాని లేదా ఆక్రమణదారుని పేరు	తీసుకోవలసిన విస్తీర్ణం
హిమాయత్‌నగర్ మండల గ్రామం స. నెం. 3-6-269 (టి. ఎస్. నెం. 10/2 బ్లాక్ నెం. H వార్డ్ నెం. 60)	1) వి. నరసింగరావు (యజమాని & ఆక్రమణదారు) ఎస్. డి. రిజర్వుదారుని కాలం నెం. 5 నందు ప్రస్తుత రిజిష్టర్డుదారుని పేరు 'అబ్దాదీ'గా మారబడింది. కాలం నెం. 20 నందు ప్రస్తుత అనుభవదారుని నర్సింగరావు తండ్రి నామోదరమాపుగా చూపబడింది.	861.00 చ. అడుగులు లేదా 95.66 చ. గజములు

[సం] కలెక్టర్
హైదరాబాద్ జిల్లా

రిపబ్లిక్ దినోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 3.

శ్రీ కె. లక్ష్మణ్ (బి. జ. పి ముషీరాబాద్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి) నేతాజీనగరు (జవహర్ నగర్) రామంగూడలోని హాల్‌దాగు, దీన్‌దయాల్ నగరు, నేతాజీ సుభాష్ చంద్రబోసు నగరులలో రిపబ్లిక్ దే సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తల సమక్షంలో జాతీయ పతావిష్కరణ గావించారు.

సివిడబ్ల్యుడి, హైదరాబాద్

హైదరాబాద్ వద్ద జి.ఎస్.ఐ.పరుకవన పమదాయం నిర్మాణం పనికిగాను ఆమోదిత పరియు అర్హతగల కాంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు అయిటం రేటు టెండర్లు 9-2-87నాడు మ. 3 గం.ం వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్-II, సెంట్రల్ పిడబ్ల్యుడి, హైదరాబాద్ వారిచే తిరిగి కోరబడుచున్నవి. సబ్ హెడ్ : స్థలమును అభివృద్ధి పర్చుట, భారీమొత్తంలో నీళ్ళు సులు, వెలుపలి రోడ్లు వగైరా. దశ-I. భాగం-II. అంచనా విలువ రూ. 5,84,324 రూపాయల్లోమ్ము రూ. 11,686. కాంపరిమితి 120 రోజులు. నిబంధనలు మరియు టెండరు ఫారములను రూ. 100+ఎస్.టి. నగదుగా చెల్లించి (తిరిగియివ్వబడదు) యుటీలిటీ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్ జాబితాపర్చి సైదాబాద్ కార్యాలయం నుండి 6-2-87 నాటి వరకు ఏ పనిరోజునైనా సా. 4గం వరకు పొందవచ్చును.

DAVP 635 (1285)86

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్

సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

టెండరు నోటీసు

No. CED/CNE/D 86370 84/86-87

షార్ (SHAR) వద్ద మెయిన్ ఎంట్రన్స్ గేటునకు అభివృద్ధి పనులు ఎస్ టి ఎం ఏర్పాటు (మెయిన్‌గేటు వెలుపల) - దశ I - ఏర్పాటు చేయుటకు సి.పి.డబ్ల్యుడి. ఎం.ఇ.ఎస్. రైల్వేలు & రాష్ట్ర పిడబ్ల్యుడి. లకు చెందిన తగిన తరగతిలోని కాంట్రాక్టర్ల నుండి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. అంచనావిలువ రు. 1.145 లక్షలు. పని పూర్తికాలం 1 నెం.

నిబంధనలు మరియు టెండరుడాక్యుమెంట్లనుండి 107/-+4.5%అమ్మకం పన్ను చెల్లించి తగిన తరగతి కాంట్రాక్టరుగా నమోదైనట్లు నిరర్హతంచాలు పర్చి, 4-2-87 నుండి 13-2-87 వరకు ఏపని రోజునైనా ఉ. 10 గంటల నుండి మ. 4 గం.ం మధ్య కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్ శ్రీహరికోట-524124 నెల్లూరుజిల్లా వారినుండి పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపవలసిందిగా కోరే అన్యర్థనలో పాటు అకౌంట్సుఆఫీసర్ II. CED శ్రీహరికోట వారి పేర్న మనియార్డరు గాని లేదా డిమాండు డ్రాఫ్టును పంపవలెను. తపాలా ఖర్చులలో అందకపోయిన/అంత్యంగా అందినను ఈ డిపార్టుమెంటు బాధ్యత వహించదు. టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్ శ్రీహరికోటవారిచే 16-2-87 నాడు మ. 3 గంటల వరకు అందుకోబడి అదేరోజు మ.3. గం.ంతర్వాత హాజరైన టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. దరఖాస్తు సొమ్ము రు. 2863/-లను టెండరు డాక్యుమెంట్లలో నిర్దేశించిన ప్రకారం టెండరునకు జతపర్చవలెను. లేని పక్షంలో టెండర్లు తిరస్కరించబడును. davp 643(368)86

ఆదిలాబాద్ జిల్లాలో కుటుంబ నియంత్రణపై నుకంజ

ఆదిలాబాద్, ఫిబ్రవరి 3 : అదిలాబాద్ జిల్లాలో 1986-87 సంవత్సరంలో 16వేల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలన్నది లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం అయిదువేల ఆపరేషన్లు మాత్రం జిల్లాలో నిర్వహించినందుకు జిల్లా కలెక్టరు శ్రీ లాల్‌రోజెం అసంతృప్తి ప్రకటించారు. జిల్లా వైద్య శాఖాధికారులు సమీక్షసమావేశానికి అయన అధ్యక్షత వహించారు.

జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంతానికి వదివేల కుటుంబనియంత్రణ ఆపరేషన్లు నిర్వహించాలని, ఫిబ్రవరి మార్చి నెలలోజిల్లాలోని వివిధప్రాంతాలలో శిబిరాలను నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఈలక్ష్యం సాధించడానికి వైద్య శాఖాధికారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని కలెక్టరు హామీ ఇచ్చారు. ఆపరేషన్లు చేయించుకొన్నవారికి అభివృద్ధి కార్యక్రమాలు అమలులో ప్రాధాన్యం కల్పించి, సహాయం అందించడంద్వారా ప్రోత్సహిస్తామని అయన అన్నారు.

విభిన్న సహకార సేవా సంస్థలద్వారా చేపడుతున్న సహాయ కార్యక్రమాలలో ఆపరేషన్లు చేయించుకొన్న వారికి మొదటి అవగాశం ఇచ్చి సహాయం అందించాలని కలెక్టరు ఆదేశించారు. బలహీన వర్గాలకు ఇండ్లపట్టాల మంజూరీలో కూడాపీరికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల నిర్వహణలో స్వచ్ఛంద సేవా సంస్థలు సహకారం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికోరారు. కార్యక్రమ ప్రయోజనాలను ప్రజలకు వివరించడానికి తగిన ప్రచారం లభించాలని ఆయనఅన్నారు. కుటుంబనియంత్రణ కార్యక్రమాలకు కావలసిన నిధులను జిల్లా యంత్రాంగం మంజూరు చేస్తుందని, జిల్లాలోని ఆయా ప్రాంతాలలో డాక్టర్ల ప్రజలకు తగిన సూచనలు ఇవ్వాలని వైద్యశాఖాధికారులను జిల్లా కలెక్టరు కోరారు.

పోలింగ్ స్టేషన్లు

ఆదిలాబాద్ జిల్లాలోజిల్లాప్రజాపరిషత్తు 51 మండల ప్రజాపరిషత్తులలోరానున్న ఎన్నికలకు జిల్లాలో 1345 పోలింగు స్టేషన్లు ఏర్పాటుచేయడం పోలింగు స్టేషన్ల ఏర్పాటు విషయంలో జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా అధికారులు చర్చించారు. ఎన్నికల అధికారులతో చర్చించిన పోలింగు స్టేషన్ల యదిఆధిత ప్రకటిస్తామని కలెక్టరు తెలిపారు. జిల్లాలోని 51 మండలాలలో ప్రజాపరిషత్ ఎన్నికల నిర్వహణకు మండలాభివృద్ధి అధికారులతో పాటు ప్రత్యేక సహాయ ఎన్నికలఅధికారులనునియమించారు. ఎన్నికల సమయంలో సమస్యలు తలెత్తే గ్రామాలను గుర్తించి తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటుచేస్తామని కలెక్టరుతెలిపారు.

శాసనసభ్యులు శ్రీ ఎస్. టేణు గోపాలాచారి, శ్రీ హనుమంతరెడ్డి,జిల్లా అభివృద్ధి అధికారి శ్రీహరి, జిల్లాఎస్పీ శ్రీ విజేకీదూడే, ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి శ్రీ రత్నకిషోర్, అసిస్టాంట్ సబ్ కలెక్టరు శ్రీ గోపాల్ తదితర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. (కం)

వీసీబీ అధికారుల సోదాపెట్టి వంచన

హైదరాబాద్, ఫిబ్రవరి 3 : కబేళాలకొందరు వ్యక్తులు అవసరిత నిరోధక శాఖ (ఎసిబి) అధికారుల మనిషోడ్ కాట్టి ప్రభుత్వోద్యోగులు నుండి లాభం పొందుతున్నట్లు తెలిసిందని ఎ.సి.బి. డైరక్టర్ జనరల్ ఒకప్రకటనలో తెలిపారు. ఎసిబి ఉద్యోగులకు గుర్తింపు కార్డులు ఉంటాయని వాటివి రగు సమయంలో అడిగితే చూపుతారని, గుర్తింపు లేనివారిని చేరనివ్వరాదని దొరికితే పోలీసువారికి అప్పజెప్పాలని డైరక్టర్ జనరల్ విజ్ఞప్తి చేశారు.

మిలిటరీఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నంవద్ద నావికుల పనికి వర్కిషాప్ ఏర్పాటు చేయుటకు టెండర్లు ఆహ్వానించుటకై తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్లనుండి దరఖాస్తులు 14-2-87 నాటి గారిసన్ ఇంజనీర్ (ప్రాజెక్టు) (ఐ) నం. 1, విశాఖపట్నం - 520004 వారిచే కోరబడుచున్నవి. అంచనా విలువ రూ. 7.86, రూపాయలు. 11,600 ఇతర వివరాలను 4-2-87 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్లో చూడండి.

davp 683 (2244)86.

ఆదిలాబాద్‌లో 64 పోలింగ్ స్టేషన్లు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 3 : అదిలాబాద్ మునిసిపల్ ఎన్నికలకు కొత్తగా ఏర్పాటు చేసిన 32 వార్డులలో స్త్రీలకు ఒకటి, పురుషులకు ఒకటి చొప్పున మొత్తం 64పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని మునిసిపల్ కమీషనరు శ్రీ రాజేశ్వరరావు తెలిపారు. రుదినిర్ణయం తీసుకొనేందుకు ఏమైనా సంహాలు, పిర్యాదులు ఉంటే ఈ నెల 6వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా మునిసిపల్ కార్యాలయంలో అందచేయాలని ప్రజలను అయన కోరారు.

గతంలో ఉన్న 19 వార్డులను 32 వార్డులుగా విభజించి ప్రతి వార్డులో సుమారు 1200 ఓటర్లను ఉంచారు. మొత్తం 32 వార్డులలో మహిళా ఓటర్లు 18282, పురుష ఓటర్లు 19637 మంది ఉన్నారు. ఓటర్లలో 42 శాతం పోటోలు తీయించుకొన్నారని. మిగిలిన వారుకూడా తమ ఓటు హక్కును వినియోగించుకొనడానికి పోటోలు తీయించుకోవాలని కమీషనరు విజ్ఞప్తి చేశారు. (కం)

ఆదిలాబాద్ జిల్లాలో 1345 పోలింగ్ కేంద్రాలు

అదిలాబాద్, ఫిబ్రవరి 3 : అదిలాబాద్ జిల్లా, జిల్లా, మండల పరిషత్తు ఎన్నికలు సంబంధంగా 1345 పోలింగ్ కేంద్రాలను తెరుస్తారని, జిల్లాలో 52 మండల ప్రజాపరిషత్తులున్నాయని జిల్లా కలెక్టరు చెప్పారు.

ఉచితఆరోగ్య చికిత్సలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3 : సికిందరాబాద్ గయాబస్‌బాగ్ రాంగోపాల్‌పేటలో తెలుగు సంజీవని శకటం ఆరోగ్య శిబిరం డా.నారాయణదాస్, డా.శాస్త్రీయ్ అధ్వర్యంలో జరిగింది. ఈ శకటంలో ఎక్సరేయూనిట్‌కూడా ఉంది. ఈపథకం పాయానికి నోచుకోని పేదప్రజలు అనేక మంది వచ్చి చికిత్స పొందారు. ఉపవాతకమ్మనగర్‌లో మరో బిరం జరిగింది. ఈకార్యక్రమానికి శ్రీఎస్. రాజేశ్వర్ (ఎం.ఎల్.ఎ) అధ్యర్యం వహించారు. సనత్‌నగర్‌లో కూడా ఈ శిబిరం ఏర్పాటుచేస్తారు. ఈసందర్భంగా వాద్యప్రెసిడెంట్లు సర్వశ్రీ వి. ఎస్. ప్రకాశరావు, జి. శ్రీనివాస్ డి. కృష్ణకుమార్, గోపాల్‌రావు, జి.ఎం.చంద్రకాంత్ సహాయపడినట్లు ఎం. ఎల్. ఎ రాజేశ్వర్ తెలిపారు.

నాగార్జునసాగర్‌వద్ద ఉచితనేత్ర చికిత్స

ఎన్.డి. అస్పత్రి నేత్ర చికిత్స శకటం నాగార్జునసాగర్‌వద్ద ఫిబ్రవరి 7, 8తేదీలలో శిబిరం నిర్వహిస్తోంది.

రాష్ట్రప్రభుత్వం. నా.సా.రోటరీక్లబ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిబిరంలో 7వతేదీన కంటిపరీక్ష 8వతేదీన శస్త్రచికిత్సలు జరుగుతాయి. శస్త్రచికిత్స చేయించుకొన్న వారికి ఉచితగ్రాసవాసాలను రోటరీక్లబ్ ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలు పంచిపెడుతుంది.

మిర్యాలగూడ - బీబీనగర్ మార్గంలో పాసింజర్ రైళ్ళు నడపరా?

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 : మిర్యాలగూడ - బీబీనగర్ మార్గంలో పాసింజరు రైళ్ళను గత సెప్టెంబరు నుంచి నడపుతామని అధికారులు యిచ్చిన హామీ యిప్పటివరకూ నెరవేరలేదు.

బీబీనగర్ - నడికుడి రైలు మార్గం మొదటిదశ నిర్మాణం నల్లగొండ వరకు 1980లో పూర్తయింది. నల్లగొండ - బీబీనగర్ మధ్య అనాడే ఆమార్గంలో పాసింజరు, గూడ్సు రైళ్ళ రాకపోకలు ప్రారంభమయ్యాయి. రెండోదశ నిర్మాణం (నల్లగొండ - మిర్యాలగూడెం) 1984లో పూర్తయింది. అప్పటినుంచి గూడ్సు రైళ్లు నడుస్తున్నాయి. రైలు మార్గంలో కంకర వేయనందున పాసింజరు రైళ్ళను నడపడంలేదు.

రైలుమార్గంలో కంకరవేసేందుకు 1985లో దక్షిణమధ్య రైల్వే వారు రు. 30లక్షలు కేటాయించారు. ఈపని యిప్పటికి మూడునెలల క్రితమే పూర్తయింది. అయినా పాసింజరు రైళ్ళను నడపడం లేదు.

బోధన్‌లో ఉచిత ఇఎన్‌టి శిబిరం

బోధన్, ఫిబ్రవరి 3 :

బోధన్‌లో గత 25వ తేదిన ఉచిత ఇ.ఎన్.టి పరీక్ష శిబిరం లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో జరిగింది. నిపుణులైన వైద్యులు 58మందికి పరీక్షించారు. అనేకమందిని పరీక్షించారు.

ఆ మర్నాడు క్లబ్ క్విజ్‌పోటీ నిర్వహించింది. స్థానిక కళాశాలలు పాల్గొన్నాయి. దయానంద కళాశాలవద్ద 28న రోడ్డుభద్రతపై సదస్సు నిర్వహించింది, శ్రీ జేమ్స్ హెర్మాన్ అధ్యక్షత వహించారు. రోడ్‌పై నడిచే వారికి జాగ్రత్తపడ వలసిన మార్గదర్శకాలు పంచిపెట్టారు.

హెూండెలివరీలో నీళ్లపాలు: నిందితులపై కేసు

హైదరాబాద్, ఫిబ్రవరి 3 : పాలసాంకేట్లలో పాలుకొంత తీసి, అదాగాన్ని నీళ్లతో నింపి తిరిగి పాకెట్లను మోసపుత్తిదీపం సహాయంతో అతికించి హోం డెలివరీ చేస్తున్నట్లు సికిందరాబాద్ కలాశిగూడ ప్రాంతం నుండి పిర్యాదు అందగానే పాడిపరిశ్రమాభివృద్ధికార్పొరేషన్ సమాఖ్య మార్కెటింగ్ అ ఫీ స డా. వి. వి. రామారావు, డా. ఎస్ శ్రీరాంరెడ్డి, సుమంతకాళి పోలీసు సహాయంతో కలాశిగూడాలోని 1-4-95 ఇంటిపైదాడిచేశారు. శ్రీఆర్. బాలయ్య, శ్రీ కాశీనాథ్ అనే ఇద్దరు ఈ అక్రమానికి పాల్పడ్డట్లు తెలుసుకున్నారు. వ్యాధి నివారణ వైద్య సంస్థ అక్రమిక తనిఖీ అధికార్లు నిందితులపై కేసుపెట్టారు.

సత్యమ్మ నరసింహారావు స్మారక గ్రామీణ ఆటల పోటీలు

వరంగల్ (కరీంనగర్) ఫిబ్రవరి 3 : కరీంనగర్‌జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర శైలజ్య యూత్ ఆ సో సి యేషన్, కబ్బరల్ వింగ్ వ్యక్తీయ సత్యమ్మ నరసింహారావు స్మారకజిల్లా స్థాయి గ్రామీణ క్రీడలు, సాంస్కృతిక పోటీలు ఫిబ్రవరి 12 నుండి 15 వరకు నిర్వహిస్తుంది. వాడ నిర్వహించే క్రీడలకు ప్రవేశ దుసుం ఉంటుంది. వాలీబాల్ రు 30. కబడీ రు 30. షటిల్ బాడ్మింటన్ (డబుల్స్) రు 60. సింగిల్స్ రు 50.

సాంస్కృతిక పోటీలలో నాటిక (45 నిముషాలు నుండి గంటవరకు) రు 40. ఇంకా వివిధ రకాల పోటీలు ఉన్నాయి. ఫిబ్రవరి 10 లోగా కోశాధికారి శ్రీ ఆర్. వెంకటరెడ్డికి ప్రవేశ రుసుం చేరాలి.

పత్తికొండ పాలశీతల కేంద్రం పునఃప్రారంభం

పత్తికొండ, ఫిబ్రవరి 3 పత్తికొండ పాలశీతలీకరణ కేంద్రాన్ని ఈనెల 20వ తేదీన కర్నూలుజిల్లా కలెక్టరు శ్రీ కె. సత్యరాజు పునఃప్రారంభించారు. రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య అధ్వర్యంలో సుమారు రు. 18 లక్షల అంచనా వ్యయంతో 1982 లో ప్రారంభించిన ఈ కేంద్రం మూడు నెలలలోనే మూతపడింది.

పాడి పరిశ్రమలో కర్నూలుజిల్లా అగ్రస్థానం వహించాలనికలెక్టరుకోరారు. పాడి పరిశ్రమాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం ఇస్తున్న రుణాలనుపైతులు సద్వినియోగం చేసుకొని, పంపిణీ చేసిన పాడి గేదెలను సరిగా పోషించి లాభపడాలని అయన కోరారు.

ముర్రాజాతి గేదెలు ఇక్కడి వాతావరణానికి పడట్టుకొనే లేకపోవడం కేంద్రం మూసివేయడానికి కారణమని జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీ నారాయణచౌదరి చెప్పారు. వాతావరణానికి సరిపడే పాడిగేదెలు అందించి, పశువులమేత కొరతను నివారిస్తే ఈ కేంద్రం అభివృద్ధిలోకి వస్తుందని అన్నారు. అదేసమయంలో ఎమ్మిగనూరు ప్రాంతాలకు దేశవాళీ ఆవులు సరిపడతాయని, గుడూరులో పాడిపరిశ్రమ అభివృద్ధి ఎక్కువగా అవుతుందని ఆదారపడిఉందని తెలిపారు. కేంద్రం సక్రమంగా పని చేయడానికి పాలసొసైటీలు సహకరించాలని ఆయనకోరారు. మహిళలు ముందుకు వచ్చి పాలసొసైటీలు నిర్వహించాలని అన్నారు. పత్తికొండలో పాలఖూతను నెలకొల్పుతామని శ్రీచౌదరి తెలిపారు.

కర్నూలుజిల్లాలో ప్రస్తుతం 160 పాల సొసైటీలు ఉన్నాయని, వీటిని 300లకు పెంచాలని పాల ఉత్పత్తి ప్రాజెక్టు జనరల్ మేనేజరు శ్రీ అంజనేయులు అన్నారు. ప్రభుత్వం మేలుజాతి పశుగణాభివృద్ధికి, కృత్రిమ పశు గర్భోత్పత్తికి రు.20 కోట్లు కేటాయించిందని, సొసైటీలద్వారా పశువులమేత సరఫరా, ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తుందని చెప్పారు. ఈ కేంద్రం అభివృద్ధి చెంది ఆయిదు పేలిటర్లస్థాయికి చేరేలా రైతులు కృషిచేయాలని ఆయన కోరారు.

పత్తికొండ సర్పంచ్ శ్రీ బి. సి. సంజీవరాయుడు రైతులకు దాంపరుడణాలు ఇవ్వాలని కోరారు. కేంద్రం అసిస్టెంటు డైరెక్టరు శ్రీ డి. ఎస్. ఎస్. మూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యాబోధకుల గోడు

కర్నూలుజిల్లా పత్తికొండ సమితిలో 1981లో 60 అనియత విద్యా కేంద్రాలు ప్రారంభించారు. కేంద్రానికి ఒక విద్యాబోధకుని నియమించి గౌరవ వేతనంగా రు. 105లు, కిరోసిన్‌వాచ్మెన్‌గా రు. 23లు చెల్లిస్తున్నారు. వీరికిచ్చే నామమాత్రపు జీతాలుకూడా సకాలంలో అందక, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అనియత విద్యాబోధకుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. వెంకన్న, కార్యదర్శులు శ్రీ కె. జె. మదార్‌సాహెబ్, శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. నెలసరి వేతనం రు. 300లకు, కిరోసిన్, భారీలను రు. 50కు పెంచి వేతనాలతో సక్రమంగా ఇవ్వాలని వారుకోరారు. బోధకుల సర్వీసును గుర్తించి ప్రమోషన్లు. టి.టి.ఐ.లో సీట్లుఇచ్చి ప్రోత్సహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తుగ్గలి పశువైద్యశాల భవనం ప్రారంభం

తుగ్గలి మండలంలో ఎన్.ఆర్.ఇ.పి. పథకంకింద రు. 50వేల వ్యయంతో నిర్మించిన పశువైద్యశాల భవనాన్ని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎం. తిమ్మారెడ్డి ప్రారంభించారు. తుగ్గలి పశువైద్యశాల అధికారి డా॥ ఎ.సి.రామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీ భవనం

పత్తికొండ-సమితి కప్పట్రాళ్ళలో పంచాయతీ నిధులనుండి రు. 50వేల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సమితి బి.డి.ఓ. శ్రీ ఎన్. మాధుద్దీన్ ప్రారంభించారు. కొడుమూరు ఘాజీసర్పంచి శ్రీ కె. ఇ. వెంకటస్వామి అధ్యక్షత వహించారు. పత్తికొండసమితి మాజీ అధ్యక్షుడు శ్రీ సి. వెంకటప్ప సభ్యుడు ప్రసంగించారు. సమితి వి. డి. వో. శ్రీ జి. నజారప్ప ధన్యవాదాలు తెలిపారు.

నాగోబా జాతర

అదిలాబాద్, ఫిబ్రవరి 3 : అదిలాబాద్ జిల్లా ఉట్నూరు తాలూకాలోని సేవలాపూర్ గ్రామంలో గోండుల కుండేవత "నాగోబా" జాతర జనవరి 29 నుంచి 31 వరకు వైభవంగా జరిగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర నుంచి వచ్చిన వేలాది మంది గిరిజనులు జాతరను సందర్శించి పూజలు నిర్వహించారు.

జాతర సందర్భంగా నిర్వహించిన అంబుల్ పరేడ్‌ను జిల్లా కలెక్టరు శ్రీ లాల్‌రోజెం ప్రారంభించారు. సమాచార శాఖ ఇతర ప్రభుత్వ శాఖలు నెలకొల్పిన ప్రదర్శనను కూడా కలెక్టరు ప్రారంభించారు. అర్టిసి అధికారులు జాతర సందర్భంగా ప్రత్యేక బస్సులు నడిపారు.

పశు సంవర్ధక శాఖ 31వ తేదీన పశువుల ప్రదర్శన నిర్వహించింది. (కం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఆర్ సి H/173/86 21-1-87

సవరణ

భూసేకరణ చట్టములోని 6 సెక్షను క్రింద కర్నూలు జిల్లా కలెక్టరు వారి ఉత్తర్వులు ఆర్ సి హెచ్ 172/86 తేది 25-9-86 కర్నూలు జిల్లా గజెట్ (ఎక్స్‌ట్రాఆర్డినరీ) తేది. 27-9-86 పేజి నెం 1 మరియు 2లో ప్రచురించబడిన అర్లబండ గ్రామములోని బంజారా వర్గములు నిమిత్తం సంబంధించిన ప్రకటనకు ఈ క్రింది సవరణ యివ్వడమయినది.

బదులుగా	చదువుము
S. No. 87/2 S. No. 87/5	S. No. 87/2 B S. No. 87/5 B

మరియు అదే నోటిఫికేషన్ క్రింద చూపబడిన షెడ్యూలులో

బదులుగా	చదువుము
S. No. 87/2 S. No. 87/5	S. No. 87/2 B S. No. 87/5 B

(సం) కె. సత్యరాజు
జిల్లా కలెక్టరు కర్నూలు

తెలుగు సమాచారం Ro. No. 277/Ad I/C2/86

అవినీతి నరికివేత పైనుంచి ప్రారంభం; కొత్త చట్టం

కలకత్తా, ఫిబ్రవరి 3: అవినీతికి పాల్పడేవారిపై త్వరితగతిని దురింపతగిన చర్యలు తీసుకోవడానికి వీలుగా ప్రస్తుత అవినీతి నిరోధక చట్టాన్ని పటిష్ఠంచేందుకు కేంద్ర ప్రభుత్వం త్వరలో ఒక బిల్లు ప్రవేశ పెడుతుందని దేశీయాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ వి. చినంబరం ప్రకటించారు.

తూర్పు ప్రాంతానికి చెందిన చీఫ్ విజిలెన్స్ అధికారుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన ప్రస్తుత చట్టం, అనుబంధ శాసనాల స్థానే ప్రవేశ పెట్టబడే కొత్త శాసనం అవినీతిపై అవిశ్రాంతంగా పోరాటం జరుపుతూనే ఉంటుందని స్పష్టం చేస్తుందని, ఈ విషయంలో ఎవరికి ఎటువంటి సందేహాలు తన్నా లేకుండా పోతాయని వివరించారు.

ప్రభుత్వం సి.బి.ఐ దూకుడును గుర్తించి ఆ సంస్థ కార్యకలాపాలను విస్తరింపజేసి పటిష్టం చేస్తున్నదని, ఆ విధంగా అవినీతి నిర్మూలన కృషికి తోడు సి.బి.ఐ చేస్తున్న సేవనిరోధక కృషిని క్రమబద్ధం చేస్తున్నదని ఆయన తెల్పారు.

సి.బి.ఐ. పట్టుకున్న కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని. ఈ పథకం వచ్చే ఆర్థిక సంవత్సరంలో అమలులోకి వస్తుందని ఆయన చెప్పారు.

బి.పి.ఎస్‌లో ఒక విభాగం పోలీసు సర్వీసు అధికారుల సి.బి.ఐలో చేరడానికి విముఖత చూపినందున సి.బి.ఐ,లో శాశ్వత ప్రాతిపదికపై వివిధ ఇతర సర్వీసుల నుండి అధికారులను చేర్చుకోవాలని తాను ఆదేశాలిచ్చినట్లు సహ మంత్రి చెప్పారు.

60మందికిపైగా చీఫ్ విజిలెన్స్ అధికారులు, ఇతరులు సమావేశానికి హాజరయ్యారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇటువంటి సమావేశంలో ఇది నాలుగవది, చివరిది, తూర్పు ప్రాంతంలో మొట్టమొదటిది.

మచ్చలేని స్వచ్ఛమైన పరిపాలనను అందివ్వడానికి అవినీతిపై అవిశ్రాంతంగా పోరాటం సాగుతుందని శ్రీరాజీవ్ గాంధీ దేశప్రజలకిచ్చిన వాగ్దానాన్ని గుర్తు చేస్తూ ఆయన, ఈ విషయంలో తాము ఎంతో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని. అవినీతిపై పోరాటం ఆగదని ప్రతిపక్షాలకి ఈ సమావేశం స్పష్టం చేయాలని శ్రీ చిదంబరం కోరారు.

ప్రభుత్వంఅవినీతిని ప్రోత్సహించే పెకలించి వేయడానికి కంకణం కట్టుకున్నదని. అత్యున్నతస్థాయినుండి ఈ పోరాటాన్ని పూర్తిగా, బిచ్చితంగా ప్రారంభించాలనుకుంటున్నదని ఆయన తెల్పారు. ఏదో కొద్దిమందిని పట్టుకోవడం కాదు ఈసంస్కరణ అత్యున్నత స్థాయిలో ప్రారంభం కావాలని ఆయన అన్నారు.

అత్యున్నత స్థాయిలో ఈ కృషి ప్రారంభమైనప్పుడే అది క్రింద వరకు ప్రాకుతుందని ఆయన స్పష్టం చేశారు. అవినీతి నిరోధక సంస్థలు గతంలో కన్న ఎక్కువ చోట్ల దాడులు,సోదాలు జరిపి, ఉన్నత స్థాయి అధికారులపై చర్యలు తీసుకున్నాయని, 1987లో ఈ కృషి మరింత విస్తృతం చేయబడుతుందని మంత్రి తెల్పారు. 1986లో ప్రభుత్వం పన్నెన్నడూ ప్రయోగించని చట్టాలను ప్రయోగించిందని ఆయన చెప్పారు.

1987లో ప్రభుత్వం అవినీతి నిర్మూలనకు ప్రస్తుత చట్టాలను ప్రయోగించడమే కాకుండా పాత చట్టం, అనుబంధ శాసనాల స్థానే కొత్త శాసనాన్ని తీసుకురావాలనుకుంటున్నదని ఆయన తెలియజేశారు,

మూడు సంస్థలు అవినీతిపై పోరాటం సాగిస్తున్నాయని, అవి కేంద్ర సమాచార సంఘం, మంత్రిత్వ శాఖ, సి.బి.ఐ అని ఆయన చెప్పారు.

ఇవిగాక ప్రభుత్వరంగ సంస్థలు, కాంపెనీల డైరెక్టర్ల బోర్డులు తమ సంస్థలలో అవినీతి గురించి జాగ్రత్త వహించాలన్నారు. డైరెక్టర్లు కూడా అవినీతికి దూరంగా ఉండేటట్లు మాడాలన్నారు.

అవినీతిపై జరుగుతున్న పోరాటంలో కేంద్రసమాచార సంఘం గట్టి ప్రభావాన్ని చూపిస్తున్నదని మంత్రి తెల్పారు. అవినీతి పడుసలే తప్ప అమాయకులను శిక్షించరాదని ఆయన స్పష్టం చేశారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3: ఏలేరు ప్రాజెక్టు నిర్మాణపు పనులు చురుకుగా సాగుతున్నాయనీ, ఈ ప్రాజెక్టు నుండి 1988 జూన్ నాటికి విశాఖ ఉక్కు కర్మాగారానికి అవసరమైన నీటిని పట్లలు చేస్తామని రాష్ట్రపతి, మధ్యతరహా నీటి పాడుదల శాఖామంత్రి శ్రీ తె.ఇ. కృష్ణమూర్తి పునరుద్ఘాటించారు.

ఏలేరు ప్రాజెక్టు నిర్మాణం గూర్చి రాష్ట్రప్రభుత్వానికి సరైన అవగాహన లేదనీ, ఉక్కు కర్మాగారానికి ఈ ప్రాజెక్టునుండి సకాలంలో నీరు ఇవ్వలేదని ఇటీవల విశాఖపట్టణంలో కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ జంగం వెంగళరావు చేసిన ప్రకటనను శ్రీ కృష్ణమూర్తి ఖండించారు.

శ్రీ కృష్ణమూర్తి మంగళవారం నగర వాయంలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఈ ప్రాజెక్టులో జరుగుతున్న జరగవలసిన పనులను వివరించారు.

ఏలేరు ప్రాజెక్టును పరిశీలించిన అంచనా ప్రకారం రు. 222.93 కోట్లు వ్యయం అవుతుంది. ఇప్పటికి దీనిపై రు. 83 కోట్లు వ్యయం చేశారు. ఇంకా అవసరమైన రు. 140 కోట్లలో సగం అనగా రు. 70 కోట్లు రుణ రూపేణా సహాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

1986-87లో ఈ ప్రాజెక్టుకు కేంద్రం రు. 20 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రు. 10 కోట్లు, వచ్చే ఏడాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరొక రు. 38 కోట్లు 88-89లో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలుచెరొక రు. 12 కోట్లు వంతున చేయిస్తాయని శ్రీ కృష్ణమూర్తి వివరించారు.

ఈ 140 కోట్లలో ప్రాజెక్టు పనులను రు. 88 కోట్లు, భూసేకరణకు రు 12 కోట్లు, ఎస్టాబ్లిష్ మెంట్ కు రు. 15 కోట్లు మిసిలీనియస్ పనులకు రు. 25 కోట్లు ఖర్చు చేయాలని సంకల్పించారు.

ఏలేరు రిజర్వాయర్ నుండి విశాఖ ఉక్కుకర్మాగారం వరకు 15 కి.మీ మీటర్ల పొడవుగల మూడు కాలువలు ప్రధాన కాలువ, లింక్‌కాలువ, వాటర్ కాలువ ప్రవహిస్తున్నాయి. ప్రధాన కాలువలో (113 కి.మీ)-77 శాతం. వాటర్ కాలువ (35 కి.మీ)లో 88 శాతం పని పూర్తికాగా, లింక్‌కాలువ (5 కి.మీ) పూర్తిగా ప్రవహించింది.

కాలువల తవ్వకంలో రోజు 8 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారనీ, అంతేగాక 10 వేల మంది పనిని చేయగల పని టైర్లేయులు పనిచేస్తున్నారని ఆయన చెప్పారు.

విశాఖ ఉక్కు కర్మాగారం అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఏలేరు ప్రాజెక్టు నిర్మాణం పనులను చూసి, సకాలంలో ఉక్కు కర్మాగారానికి నీరు అందించగల దన్నవిశ్వాసాన్ని వ్యక్తం చేశారనీ, అయితే గతంలో అర్థికఇబ్బంది ఉండేదనీ, అదిగూడా కేంద్రప్రభుత్వం రు 70 కోట్లు ఇవ్వడానికి అంగీకరించడంలో తీరి పోయిందని మంత్రి చెబుతూ, ఉక్కు కర్మాగారానికి నీరు సకాలంలో ఇవ్వలేమని సమ్మకం వారికి కలిగితే కేంద్రం ఆర్థిక సహాయం చేసేదే కాదని శ్రీ కృష్ణమూర్తి అన్నారు.

విశాఖ ఉక్కుకు 88 జూన్‌కు నీరు

విశాఖ ఉక్కు కర్మాగారానికి ఈ ప్రాజెక్టు నుండి రోజుకు 73 మిలియన్ గాలన్ల నీరు సప్లయి చేయవలసి వుంది, రిజర్వాయర్‌కు క్రెస్ట్ గేట్లు ఏర్పాటుచేయక పోయిన 6 శతకోటి మనపుటమగుం నీరు నిల్వ చేయవచ్చు. అందులో ఉక్కుకర్మాగారానికి అవసరమైన 4,5 శ.కో.ఘ. అడుగుం నీరని 1988 జూన్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా సప్లయిచేయవచ్చుననితెలిపారు.

సరిహద్దులలో పాక్ సేనల కందకాలు



పోలీస్ డ్యూటీ మీట్ సందర్భంగా పోలీసులు నుంచి మంగళవారం నాడు గోషామహల్ స్టేడియంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న పోలీస్ డైరెక్టర్ జనరల్ శ్రీ సర్దానా

అమృతసర్, ఫిబ్రవరి 3: సరిహద్దులో ఉద్రిక్తతలు పెరగకుండా నివారించడానికి ఢిల్లీలోజరుగుతున్న చర్చలు కీలకదశకు చేరుకుంటుండగానే వాగా సరిహద్దులవు. ఇచ్చోగిల్ కాలువ వెంబడి పాక్‌సేనలు యుద్ధానికి సిద్ధపడుతున్నాయి.

సరిహద్దులోని నియాల్‌కోట్ షక్కర్ నగర్ ప్రాంతంలోను, గుర్దాస్‌పూర్ జిల్లా బట్లేల్, పాల్‌పూర్ గ్రామం వెంట పాక్ సేనలు పెద్దఎత్తున కేంద్రీకరించాయని ఆప్రాంతాలలోని ప్రజలు తెలిపారు. ఈ ప్రాంతానికి దారి ఎత్తున మారణాయుధాలు: మందుగుండు సామాగ్రిని చేరవేస్తూన్న దాఖలాలు స్పష్టంగా కనిపించాయి. సరిహద్దుకు బాగా దూరంగానున్న గ్రామాలకు దారి శకటాలు, టాంకులు పద్దగ్యనగర్భరావాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

భారతదేశంలోని ఖేమ్‌కరన్ ప్రాంతం సమీపంలోని రామూల్ ప్రాంతంలోనూ పాక్ సేనలు కేంద్రీకరించాయి. వైన్యం అదేశం మేరకు శకక్రిగార్ తహసీల్ ప్రాంతంలోని 40 నుంచి 50 గ్రామాలకు చెందిన ప్రజలు తమ నివాసాలను ఖాళీచేశారు.

పంజాబ్ వెంబడి సియాల్ కోట్ లాహోర్, కాసూర్, కంగన్‌పూర్ ప్రాంతాలలో పాక్ సేనలు కందకాలు, సొరంగాలు తవ్వుకొని వాటిలో పొంచి వున్నాయి. ట్రక్కులు. ట్రాలీలు, గుర్రాలబండ్లు, యితర వాహనాలలో దేరాబాబానానక్ ప్రాంతంలోని భారతీయులు తమ వస్తువాహనాలతో తరలిపోతున్న దృశ్యం కనిపిస్తోంది.

యుద్ధానికి ముందుగా ఎదిరి పక్షం బలాన్ని అంచనా వేసేందుకు నిర్విరామంగా సంచరించే విమానాలు విన్యాసాలు సరిహద్దులో నిరవధికంగా కొనసాగుతున్నాయి. అయితే యుద్ధ సమయంలో పౌరులను హెచ్చరించేసైరన్ మోతలు మాత్రం వినిపించలేదు.

నీలంతో ఎన్టీఆర్ భేటి

హైదరాబాద్, ఫిబ్రవరి 3. లేక్‌వ్యూ గెస్ట్ హౌస్‌లో బసచేసిన మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డిని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు మంగళవారం కలిసారు.

శ్రీ రెడ్డి కిందటి అదివారం ఇక్కడకు వచ్చారు.

సభలు-సమావేశాలు

సాయంకాలం 6 గంటలకు రాజ్ భవన్ సచివాలయం దర్బారు హాలులో డాక్టర్ పైడి లక్ష్మయ్య జ్ఞాపకాలు — వ్యాసకాలు॥ గ్రంథావిష్కరణ ముఖ్య అతిథి శ్రీమతి కుముద్‌బెన్‌జోషి, అధ్యక్షులు లోకాయుక్త శ్రీ అవుల సాంబశివరావు, శ్రీమతి ఆర్. పేదవతి ప్రభాకరరావు రాగతరంగిణి.

* * *

సాయంకాలం 6 గంటలకు శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో మునిమాణిక్యం నరసింహారావు 14వ వర్ధంతి : ''మునిమాణిక్యం దీధితులు'' డా. రామగిరి మాధవరావు సిద్ధాంత వ్యాసం. గ్రంథావిష్కరణ డా. పోణంగి శ్రీరామప్పారావు అధ్యక్షులు. అంకితం డా. చిదుదుబాబు రామరాజు దంపతులకు.

అధికారభాషాసంఘం తె.విశ్వవిద్యాలయంలో విలీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3 :

క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు అన్ని ప్రభుత్వకార్యాలయాలలో తెలుగు భాషను అమలు చెయించటానికి 1966లో ఏర్పడిన తెలుగు అధికార భాషా సంఘాన్ని తెలుగు విశ్వవిద్యాలయంలో విలీనం చేయటానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు యోచిస్తున్నట్లు తెలిసింది.

గత కొన్నేళ్ళ నుంచి తెలుగును పూర్తిస్థాయిలో అమలు చేయించటంలో విఫలంఅవుతున్న అధికార భాషా సంఘం యొక్క నియమ నిబంధనలను సమూలంగా మార్చాలనీ లేదా ఈ బాధ్యతను కూడా తెలుగు విశ్వవిద్యాలయానికే అప్పగించాలని అయన అనుకుంటున్నారట.

గత డిసెంబర్31న అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా పదవి విరమణ చేసిన ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావు అంధనగరాలలోని డైరెక్టరేట్‌లన్నిటినీ సందర్శించి కేవలం 10శాతం తెలుగు మాత్రమే అమలులో వుండటం మూలాన విచారాన్ని వ్యక్తం చేస్తూ నివేదిక సంపారట.

ఇది ఇలావుండగా డిసెంబరు31లో శ్రీ వీరభద్రరావు పదవీ కాలం ముగియటంతో "వెంటనే రిలీవ్ చేయండి, పైలు పంపండి" అని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అధికార భాషా సంఘానికి ఆదేశాలు రావటంతో ఆయనను రిలీవ్ చేశారు. కనుక అయన పదవీకాలాన్ని పొడిగించే ప్రసక్తిలేక పోవచ్చని తెలుస్తోంది.

ఒకవేళ కొత్త సైర్మన్ నియమించబడుతుంటే ఆ పదవిలో డా. కొంకలూరి ఇనాక్ డా.జి.వి. సుబ్రహ్మణ్యం లేదా "ఫ్రి హ్యూ ష్ విశ్వామిత్ర"కు మాటలు రాస్తున్న నాగభైరవ కోటేశ్వరరావు వుండవచ్చునని వినబడుతోంది అనుకుంటున్నారట. అయితే తెలుగు విశ్వవిద్యాలయం లోనే దీనిని విలీనం చేసే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయని కూడా అంటున్నారు.

3ఏళ్ళలో సచివాలయంలో పూర్తిస్థాయిలో తెలుగు

హైదరాబాద్, ఫిబ్రవరి, 3: వచ్చే రెండుమూడేళ్ళలోగా సచివాలయంలో పూర్తిస్థాయిలో తెలుగుభాష అమలులోకి వస్తుందనీ, అమీరుగ తగిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ మంత్రి శ్రీగారి మద్దుకృష్ణమనాయుడు చెప్పారు.

ప్రభుత్వోద్యోగం నిమిత్తం తెలుగు షార్టుహైడింగ్ శిక్షణా కార్యక్రమాన్ని శ్రీ మద్దుకృష్ణమనాయుడు సంగళవారం నాడు చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటయిన సమావేశంలో శ్రీనాయుడు మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో వుండే విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో రాతకోతలన్నీ తెలుగులోనే జరిగే విధంగా ఇంగ్లీష్ టైపిస్టులందరికీ యుద్ధ ప్రాతిపదికమీద పన్నెండు నెలల్లోగా శిక్షణ ఇవ్వటానికి సంకల్పించామన్నారు. ఈ మేరకు ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ప్రతి బ్యాచికి 320 మంది శిక్షణ పొందుతారని అయన తెలిపారు.

తెలుగు షార్టుహైడ్ నేర్చుకున్న టైపిస్టుకు రు. 150 లు అదనంగా ఇవ్వటానికీ, ఇక ముందు ఇంగ్లీష్ టైపు రైటర్లు కొనుగోలు చేయకూడదని ప్రభుత్వం నిర్ణయించుకున్నదని అయన తెలిపారు.

ఇది పరకే 350 ఇంగ్లీష్ టైపు రైటర్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదనీ, మరో 350 టైపు రైటర్లను స్వాధీనం చేసుకోవటానికి నిర్ణయించుకున్నదని అయన చెప్పారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామచంద్రమూర్తి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. సర్వ శ్రీ వెంకట స్వామి, ధర్మారావు కూడా ఈసమావేశంలో ప్రసంగించారు.

ఇది వారుణవాహిని ప్రభావం: వి. హెచ్.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు,ఫిబ్రవరి 3: కాంగ్రెస్ హయాంలో రాత్రిపూట మాత్రమే తాగే అలవాటున్న రెవిన్యూమంత్రిశ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి తెలుగు దేశం సహాయంతో వారుణవాహినిపై ఆంక్షలు కారణంగా పగటిపూటే తాగుతూ రాష్ట్ర గవర్నరుపై అనాకులు, చవాకులు ప్రేలుతున్నారని పి.సి.సి. (ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు ఆరోపించారు. రాష్ట్ర గవర్నర్‌పై శ్రీ శ్రీనివాసులురెడ్డి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు శ్రీనివాసులురెడ్డి రాష్ట్ర గవర్నర్‌పైన, కేంద్రమంత్రి శ్రీ జంగం వెంగళరావుపైన జానేమి మాట్లాడుతున్నారో కూడా తెలియకుండా శ్రీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతున్నారని ఉస్మానియా ఆస్పత్రిలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన విమర్శించారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి మాజీకాంగ్రెసువాదియైనందువల్ల ఆయన సంగతి తమకు బాగా తెలుసని ముఖ్యమంత్రి మరిన్ని వారుణ వాహిని సీసాలను అందిస్తే ఆయననే తిట్టిపోయగల సమర్థుడని ఆరోపించారు.

రాష్ట్ర గవర్నరుకు నియమావళి కావాలని కోరే శ్రీ శ్రీనివాసులు రెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ రామారావు ముందు తమకుతామే ప్రవర్తన నియమావళిని ఏర్పరచుకోవాలని చెప్పారు. కాంగ్రెస్ వారిని. గవర్నపను తిడుతూ కాలక్షేపం చేసే బదులు ప్రజా కార్యక్రమాలకు సమయాన్ని వెచ్చించాలని ముఖ్యమంత్రి ఆయన కోరారు. రాష్ట్రగవర్నర్ పేదల సంక్షేమ కార్యక్రమాలకు నిర్విరామంగా కృషి చేస్తున్నారని. వరదలకు గురైన ప్రాంతాలలో ముఖ్య మంత్రి వెళ్లని గ్రామాలకు సైతం అమె వెళ్ళారని అన్నారు.

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ జరిపిన సభలు విజయవంతం కావడంతో ముఖ్యమంత్రి: శ్రీ శ్రీనివాలురెడ్డిబెంధెత్తిపోయి ఈవిధంగా మాట్లాడుతున్నారని అన్నారు, పత్రికాప్రకటనలు చేసేకంటే కాంగ్రెస్ మాదిరిగానే సభలు జరిపి సవాళ్ళనుఎదుర్కోవాలని ఆయన అన్నారు,

మండలాలఎన్నికలకుకాంగ్రెస్‌భయపడదం లేదని. పూర్తివిజయం సాధిస్తామని అయన చెప్పారు. పరిస్థితి ఎదురు తిరుగుతుందనే భయంతో ఎన్నికలు జరపాలా, వద్దా అని ముఖ్యమంత్రి పునరాలోచిస్తున్నారని అన్నారు.

షోయిబ్ సెంచరీ: పాకిస్తాన్ 247/5

మద్రాసు, ఫిబ్రవరి 3 : స్థానిక చిదంబరం స్టేడియంలో భారత — పాకిస్తాన్ జట్లమధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్ట్ పోటీలో పాకిస్తాన్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. పాకిస్తాన్ బ్యాట్సమెన్ షోయిబ్ మహమ్మద్ తన టెస్టు జీవితంలో మొట్టమొదటి సెంచరీ చేశాడు. పది బౌండరీలతో మొత్తం 101 పరుగులు చేసిన షోయిబ్ మహమ్మద్, మనీందర్‌సింగ్ బౌలింగులో అవుటయ్యాడు. మరో బ్యాట్సమెన్ రిజ్వాన్ ఉజ్జమాన్ ఒక్క పరుగుచేసి రాజు కుంబ్లే బౌలింగ్‌లో అవుటయ్యాడు. పాకిస్తాన్ స్టార్ బ్యాట్స్‌మెన్ జావేద్ మియాందాద్ ఎనిమిది పోట్లు, ఒక సిక్సరతో మొత్తం 94 పరుగులుచేసి రనౌట్ అయ్యాడు.

రమీజ్ రాజా 24, ఇజాజ్ అహ్మద్ 3 పరుగులు చేసి మనీందర్ బౌలింగ్‌లో అవుటయ్యారు. అట ముగిసే సమయానికి సలీంజాఫర్ 14, అబ్దుల్ కాదిర్ 2 పరుగులతో ఆడుతున్నారు. ఎక్స్‌ట్రాలు : 8.

మనీందర్ సింగ్ నేడు మరో సారి తన స్పిన్ బౌలింగ్ ప్రతిభను చూపించాడు. మనీందర్ 31 ఓవర్లలో 67 పరుగులిచ్చి, 3 వికెట్లు పడగొట్టాడు. మైదానంలో 31 ఓవర్లలో 9 ఓవర్లు మైడెన్లు. రాజు కుంబ్లే ఒక వికెట్టు పడగొట్టాడు.

పాకిస్తాన్ టాస్‌నెగ్గి బాటింగ్ ఎన్నుకొంది.

వెస్టిండీస్‌పై ఇంగ్లాండ్ గెలుపు

డెవన్ పోర్ట్, ఫిబ్రవరి 3 : ఇక్కడ జరిగిన ఒకరోజు ప్రపంచ సీరీస్‌కప్ క్రికెట్ పోటీలో ఇంగ్లాండ్ జట్టు వెస్టిండీస్ జట్టును 29 పరుగుల తేడాతో ఓడించింది.

ఇంగ్లాండ్ జట్టు 9 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. వెస్టిండీస్ జట్టు 148 పరుగులకు అంతా ఔటయ్యాడు.

11 మంది బలి

నీలాబారి(దక్షిణత్రిపుర) ఫిబ్రవరి3: చిట్టగాంగ్ పర్వత సానువులలోని ఖగ్రాచారి జిల్లాలో తబల్‌చరి. జైచంద్ బారిచద్ద కాంతవాహిని గెరిల్లాలు 11 మంది బి.డి.ఆర్. సైనికులను చంపి, వేసవకట్లు పరిహద్దు గూడచారి వర్గాలు తెలిపాయి.

25మంది మృతి

లెస్‌గ్రేడ్, ఫిబ్రవరి 2: ఇక్కడకు 300 కిలోమీటర్ల దూరంలోని, 'విస్' పట్టణం సమీపంలో బస్సు ఒక లోయలోకి పడిపోవడంతో 25 మంది చనిపోయారు. చాలా మంది గాయపడ్డారు.

స్కాలర్‌షిప్‌లు స్వాహా: నల్గురు వార్డెన్ల సస్పెన్షన్

నల్లగొండ, ఫిబ్రవరి 3: నల్లగొండ జిల్లా సాంఘిక సంక్షేమశాఖలో విద్యార్థుల స్కాలర్‌షిప్పులను రు. 4 లక్షల వరకూ స్వాహా చేసిన ముగ్గురు వార్డెన్లనూ, ఒక ఇన్‌స్పెక్టరును సాంఘిక సంక్షేమ డైరెక్టరు సస్పెండు చేశారు.

మి. క్రైనిమల్, అనంతయ్యగూడెం, శ్రీమతి బాలా అనే వార్డెన్లు, ఎస్. ఎ. రషీద్ అనే ఇన్‌స్పెక్టర్ గత కొన్నేళ్ళుగా సాంఘిక సంక్షేమశాఖ ఉద్యోగులలో కలసి పోస్టరీ సంతకాలు చేసి, విద్యార్థులకు చెల్లించవలసిన రు.3లక్షల స్కాలర్‌షిప్పులను స్వాహా చేశారనే ఆరోపణలు బయటకు రావటంతో యీ చర్య తీసుకున్నారు.

అయితే స్కాలర్‌షిప్పులలోబాలికల వసతి గృహాలకు కాపలాగా వుండే కుక్కలు కాసుగోలులోకూడా వార్డెన్లు రకరకాల ఉద్యోగులు అవినీతికి పాల్పడుతున్నారని, గత 10 ఏళ్ళ లెక్కలుతీస్తే దర్యాప్తు జరిపితే మరో రు50 లక్షల మేరకు దుండకోణం బయటపడగలదని ప్రజలు అంటున్నారు. (వి)

గెటౌట్ అనిపించుకోవడం స్వేచ్ఛా?

(ఆంధ్రపత్రికా ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 3: ముఖ్యమంత్రిచే నోరుముయ్, గెటవుట్ అనిపించుకునే తెలుగుదేశం మంత్రులకు స్వేచ్ఛవుందా, కాంగ్రెస్ ముఖ్యమంత్రులపైనే ఫిర్యాదుచేయగల కాంగ్రెస్ వారికి స్వేచ్ఛ వుందా అని మాజీమంత్రి శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి మంగళవారం ఇక్కడ తె.దే. మంత్రి శ్రీ సల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డిని సూటిగా ప్రశ్నించారు.

తె.దే. ప్రభుత్వంలో నెంబరు వన్ అయిన శ్రీ ఎన్.టి.ఆర్, అదాయం పన్ను ఎగవేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వం మళ్లీ దర్యాప్తు చేయిస్తున్నదని, తె.దే. ప్రభుత్వంలో 'నెంబరుటు'గా వుంటూ అనేక అవకతవకలు జరిపిన శ్రీనివాసులు రెడ్డిపై ముఖ్య మంత్రి న్యాయమూర్తిగా, చేయిస్తారా అని శ్రీ జనార్దనరెడ్డి మంగళవారం ఇక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ప్రశ్నించాడు.

తనపై అరోపణలు గురించి న్యాయ విచారణ జరిపించి దమఖుచేస్తే తాము రాజకీయాల నుండి నిష్క్రమించగలమని శ్రీ జనార్దనరెడ్డి సవాలు చేశాడు. పత్రికాగోష్ఠిలో శ్రీ శ్రీనివాసులు రెడ్డిని శ్రీ జనార్దన రెడ్డి తీవ్ర పదజాలంతో నిందించాడు.

మంత్రివర్గంలో వున్న శ్రీ శ్రీనివాసులురెడ్డి గుండా, బ్లాక్‌మెయిలర్, హంతకుడు, వ్యభిచారి, త్రాగుబోతు, చరిత్రహీనుడూనని శ్రీ జనార్దనరెడ్డి ఆరోపించాడు. కాంగ్రెస్ మంత్రులు కట్టుదాటినలని, వాడు ముఖ్యమంత్రి చెన్నారెడ్డి పనసతోనలు, నిమ్మతోనలు వలిచి పెట్టడం శ్రీ శ్రీనివాసులురెడ్డి ఏ కంతలోంచి మొరాలని శ్రీ జనార్దన రెడ్డి అడిగాడు.

శ్రీ శ్రీనివాసులు రెడ్డి కాంగ్రెస్‌లో వున్నప్పుడు మంత్రులపైన, ముఖ్యమంత్రిపైన అరోపణలు చేసే అవకాశయినా వుండేదని. ఇప్పుడు తెలుగుదేశంలో అన్వేచ్ఛ ఎక్కడుందని శ్రీ జనార్దనరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ముఖ్యమంత్రిని ఏమైనా అనగలుగుతున్నారా అని శ్రీ జనార్దన్‌రెడ్డి ప్రశ్నించాడు.

మంత్రి అయ్యన్న పాత్రుడు, మంత్రి శ్రీ రాజగోపాలాచార్యను కూడా ముఖ్యమంత్రి చేస్తేగాక పందర్భాల్లో 'షటప్' అని మంత్రి వర్గం నుండి పొమ్మనప్పుడు వాడు రాజీనామాలు చేయగా, చంద్రబాబు సర్దుబాటు చేయలేదా అని శ్రీ జనార్దనరెడ్డి శ్రీ శ్రీనివాసులురెడ్డిని ప్రశ్నిస్తూ ఇదంతా స్వేచ్ఛ ఎనా అని అడిగాడు,

విశాఖపట్నం మహానాడులో మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి పచ్చ బొక్కా ధరించి వేదికనెక్కబోగా, మీ స్థానం ఇక్కడకాదు, కింద అని శ్రీ ఎన్.టి.ఆర్, అంటే శ్రీ శ్రీనివాసులురెడ్డి ఏమి చేయగలిగారనీ.తె.దే మంత్రులు కట్టుదాటినపుడు కాంగ్రెస్ వారా అని శ్రీ జనార్దనరెడ్డి అడిగాడు.

1983లో జానసపరలో శ్రీ కుగ్గిడి గోపాల్‌ను కొట్టిన విషయం శాసన మండలిలో తాము లేవనెత్తినప్పుడు సభాధ్యక్షుడు శ్రీమునిసిపా కాంగ్రెస్ పక్షన తమను, శ్రీ లోకయ్యను దర్శనం అహ్వానించారని శ్రీ జనార్దన్‌రెడ్డి తెల్పారు.

తె. దే. తరపున ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు, శ్రీ శ్రీనివాసులు రెడ్డి హాజరయ్యారని, ముఖ్యమంత్రి అ సంఘటనప్పుడు న్యాయమూర్తిగే వ్యవరణ చేయిస్తామనగా, అడ్వకేట్ జనరల్‌ను పిలిపించి అడుగుదామని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారని అప్పుడు ఎన్.టి.ఆర్. ఇదిన ప్రభుత్వం, నా ఇష్టం. నువుపోరుదుయ్ 'షటప్' అని శ్రీశ్రీనివాసులురెడ్డి ఉద్దేశించి అన్నారని అప్పుడు ఏమి చేశారని శ్రీజనార్దన్‌రెడ్డి అడిగాడు,

శ్రీ అంజయ్య శ్రీ భవనం వెంకట్రామ్ మంత్రి వర్గాల్లో చేరడానికి తాము నిరాకరించగా, శ్రీ గుండూరావుచే శ్రీమతి గాంధి కటుడు పంపగా శ్రీ అంజయ్య మంత్రి వర్గంలోను శ్రీ పోలేదారును పంపినందువల్ల మంత్రి వర్గంలో ద్వితీయ స్థానంలో శ్రీ భవనం మంత్రి వర్గంలోను చేరి తమ సహచరులందరికీ, మంత్రివర్గంలో స్థానం లభించేట్లు చేయ గలిగామని శ్రీ జనార్దనరెడ్డి వివరించాడు,

తనపై వేణుగోపాల్ దర్యాప్తు గురించి శ్రీ శ్రీనివాసులురెడ్డి చేసిన ప్రస్తావనను శ్రీ జనార్దన్‌రెడ్డి ఖండిస్తూ, వేణుగోపాల్ నివేదిక ప్రాథమిక మయినదని, రాజగోపాల్ దరిమిలా యిచ్చిన నివేదికలో కూడా తప్ప తమపై ఏమీలేదని శ్రీ జనార్దన్ రెడ్డి అన్నాడు, ఈ కేసు తిరగతోడిన దర్యాప్తునకు తాము సిద్ధమని, ఆయన సవాలు చేశాడు.

తె.దే. మంత్రులకు స్వేచ్ఛ వుంటే ఎన్. టి. ఆర్.చే రామకృష్ణ స్టూడియోస్‌లో అక్రమణ గురించిన ఫైలుపై తాము వ్రాసిన నోట్ గురించి దర్యాప్తు చేయించాలని శ్రీ శ్రీనివాసులు రెడ్డిని శ్రీ జనార్దన్

జూన్‌లోగా సహకారసంస్థల పునర్వ్యవస్థీకరణ

తిరుపతి, ఫిబ్రవరి 3 : ప్రస్తుతం నష్టాలుగా పునర్వ్యవస్థీకరించి వాటిలో వున్న 6800 ప్రాథమిక సహకార ఎన్నికైన ప్రతినిధులకు అప్పగిస్తామని సంస్థలను 1987 జూన్ లోగా 4000 రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. వి. ప్రసాద్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లిమిటెడ్ ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభిస్తూ ప్రాథమిక సహకార సంస్థల ద్వారా రు 170 కోట్లు స్వల్పకాలిక ఋణాలు, రు 30 కోట్లు మధ్యకాలిక ఋణాలు, రు 70 కోట్లు దీర్ఘకాలిక ఋణాలు యిస్తామని ఆయన చెప్పారు.

నూతనంగా ప్రవేశ పెడుతున్న "సింగిల్ విండో" విధానంలో అధికార అనధికారులకు, మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ యిస్తామని ఆయన తెలిపారు. వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలలో గ్రామీణుల అవసరాలను తీర్చటంలో సహకార సంస్థలు ప్రధాన స్థానం వహిస్తాయని ఆయన అన్నారు. వ్యవసాయేతర ప్రయోజనాలకు కూడా యీ సంస్థలు సహకరిస్తాయని ఆయన తెలిపారు.



మాదిగల దళితులు అఖండ తీర్పులో ప్రజాసేవ చేసిన శ్రీ పోతుకూచి సాంబశివరావు అభినందన సభలో మాదిగమంత్రి శ్రీ దేవానందరావు వారిని అభినందిస్తున్న దృశ్యం

పోతుకూచి సినిమాల్లోదిగితే బాగు:

న్యాయసంస్థ అధ్యక్షుని సలహా

హైదరాబాద్, ఫిబ్రవరి 3 : 2 : పోతుకూచి సాంబశివరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని, సాహిత్యంలో పరిపూర్ణత పొందారని శ్రీ కె. వి. భాస్కర్రావు పోతుకూచి అభినందన సభకు అధ్యక్షత వహిస్తూ ప్రశంసించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులుగా డా॥ సి. హెచ్. దేవానందరావు పోతుకూచికి యువజన మిత్ర, విశ్వాంధ్ర సందాత బిరుదులు ఇచ్చి వారి సేవలు ప్రశంసించారు. శ్రీ వి. జగన్మోహన్ (ఐ.పి.ఎస్.) పోతుకూచి సాహిత్యదర్శనం గ్రంథాన్ని ఆవిష్కరించారు. పారిశ్రామిక న్యాయ సంస్థ అధ్యక్షుడు శ్రీ జె. వేణుగోపాలరావు మాట్లాడుతూ పోతుకూచి న్యాయవాదిగా, పాయింట్స్ తప్ప అనవసరంగా మాట్లాడరని ఆయన ప్రతిభలో పాటు ఫిలింస్‌లో రంగప్రవేశం చాలా హృదయమని అన్నారు. డా॥ చోయి భీమన్న పోతుకూచి అభినిత్ వంటి అనంతమైన జ్యోతి తార వంటివారని కీర్తించారు.

శ్రీ ఎ. చక్రపాణి ప్రసంగించారు. పోతుకూచి కార్యక్రమాలు అనంతంగా పెరిగాయని అన్ని కార్యక్రమాలుకూడా ఆయన చెయ్యగల్గితానికి కారణం ఆయన వ్యక్తికాదు శక్తి అని శ్రీ ఎమ్.వి. సుబ్బారావు సూత్రీకరించారు. పోతుకూచి సాహిత్యదర్శనం రచయిత శ్రీ యస్. జవహర్ లాల్‌ను డా॥ సి.హెచ్. దేవానందరావు సత్కరించారు. పోతుకూచి ఈ సందర్భంలో జన్మరాహిత్య ప్రబోధము పత్రికను కర్నూలు జ్యోతిష్య విద్యా కేంద్రాన్ని ఆవిష్కరించారు. తనకు జరిగిన అభినందనకు సమాధానమిస్తూ విద్యా సాంస్కృతిక రంగాలలో సేవచేసేవారికి సహాయం చేయడానికి పోతుకూచి ట్రస్టు ఏర్పాటు చేస్తున్నారని త్వరలో అంతర్జాతీయరచయితల సదస్సు హైదరాబాద్‌లో ఏర్పాటుచేయగలమనిపోతుకూచిఅన్నారు. నటరాజు రామకృష్ణ శిష్యురాలు కుమారి జి.యల్. పద్మ నృత్య కార్యక్రమం ఆకర్షణీయంగా ఉంది. శ్రీ కళాకృష్ణ నట్టువాంగం, శ్రీమతి రమ సంగీతం నిర్వహించారు.

హరిజనవాడలో పోలింగ్ బూత్‌కై వినతి

అత్మకూరు, ఫిబ్రవరి 3 : కర్నూలు జిల్లా అత్మకూరు పట్టణంలోని హరిజన వాడలో వచ్చే మండల ఎన్నికల పోలింగు బూతును ఏర్పాటు చేయక పోవడంపట్ల, స్థానిక హరిజనులు విచారం వ్యక్తం చేశారు. 1952వ సంవత్సరం నుంచి ప్రతి ఎన్నికలకు హరిజనవాడలోనే పోలింగు బూతును ఏర్పాటు చేసేవారని, అయితే ఈసారి ఎన్నికలకు ఇక్కడినుంచి బూతును మార్చడంవల్ల స్త్రీలు, వృద్ధులు చాలా కష్టపడవలసి వస్తుందని వారన్నారు.

హరిజన ఓటర్లందరూ వారి ఓటు హక్కును పూర్తిగా వినియోగించుకోవాలన్న సదుద్దేశ్యం ప్రభుత్వానికి ఉంటే హరిజనవాడలో పోలింగు బూతును ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టరుకు వినతిపత్రం పంపామని అత్మకూరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ అగస్టీన్ తెలిపారు. (కం)

నేటి టి.వి.లో

9-55 నుండి 12-05వరకు
1-45 నుండి 4-35 వరకు భారత–పాకిస్తాన్ జట్ల మధ్యన ద్రా సు.లో జరుగుతున్న క్రికెట్ మాచ్ ప్రత్యక్ష ప్రసారం
12.45 ఉన్నతవిద్యా కార్యక్రమం
6.30 భావ పల్లవి లలిత సంగీతం
6.56 వ్యవసాయ కార్యక్రమం
7.10 జై. సుజాతకూచిపూడి నృత్యం
7.20 అభివృద్ధికార్యక్రమం
7.30 వార్తలు
7.40 సాహిత్యకార్యక్రమం
8:05 చిత్రహార్

జాతీయ కార్యక్రమాలు

8.40 సమాచార్
9.00 సుబహ్
9.30 అంగ్లంలో వార్తలు
9.50 బోవింగ్ బ
10.20 పూర్వాయి
10.40 భారతీయ సంస్థలు: భారతసాంఘిక సంక్షేమ,వ్యాపార నిర్వహణ సంస్థ
11.15 ముఖ్యవార్తలు

నల్లగొండజిల్లా అభివృద్ధి కార్యక్రమాలు

నల్లగొండ, ఫిబ్రవరి 3 : నల్లగొండ జిల్లాలో ఎన్.ఆర్.ఇ.పి., ఆర్.ఎల్.ఇ.జి.పి. పథకాల అమలులో గత సంవత్సరంరాష్ట్రంలో ప్రథమస్థానాన్ని ఆక్రమించిందని జిల్లాకలెక్టరు శ్రీ వి. సత్యనారాయణ తెలిపారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా పోలీస్ గ్రౌండ్స్‌లో పతాకావిష్కరణ చేసి ఆయన ప్రసంగించారు. గ్రామీణ మంచినీటి సరఫరాను ప్రధానరంగంగా గుర్తించి నీటి యిబ్బందిని తీర్చటానికి 8000 గొట్టపు బావులను, 149రక్షిత మంచినీటి పథకాలు నెలకొల్పామని ఆయన తెలిపారు.

ఇదికాక 5 కోట్ల 80లక్షల రూపాయలతో 200 రక్షిత మంచినీటి పథకాలను శరవేగంతో పూర్తి చేస్తున్నామని ఆయన అన్నారు. గ్రామీణ రహదారుల మరమ్మతుకు దాదాపు రు 3 కోట్ల అంచనాతో 386 పనులను చేపట్టామని, బంగారువర్ధాల గృహ నిర్మాణ పథకంలో గత సంవత్సరం 10 వేల యిళ్ళు నిర్మించి రాష్ట్రంలో మూడవ స్థానం పొందామని ఆయన తెలిపారు.

ఈ సంవత్సరం 8500 పక్కా యిళ్ళ నిర్మాణం చేపట్టారని, తెలుగు గ్రామీణ క్రాంతిపథం క్రింద డిసెంబరు నెలాఖరువరకూ రు. 2కోట్ల 45 లక్షలతో 4242 సామూహిక వ్యవసాయ బావులలో ఇన్‌వెల్‌జోర్లు త్రవ్వామని ఆయన వివరించారు.

దారిద్ర్యరేఖ దిగువనకల 10200 నిరుపేద కుటుంబాలకు రు 1.42 కోట్ల సబ్సిడీతో అనేక ఉపాధి పథకాలు చేపట్టామని, జిల్లాలో రు 2 కిలో బియ్యం పథకం ద్వారా ప్రతినెలా 7200 మెట్రిక్‌టన్నుల బియ్యం, 450 మెట్రిక్ టన్నుల గోధుమలు, 900 మె.టన్నుల చక్కెర, 360 టన్నులనూనె 1500 లీటర్ల కిరోసిన్ సరఫరా చేస్తున్నామని ఆయన వివరించారు. (కం)

విజయవాడ, ఫిబ్రవరి 3: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసి) రెండు మూడు చక్రాల వాహన యజమానుల సౌకర్యార్థం దక్షిణాదిలో లూబ్రికేటింగ్ ఆయిల్‌ను త్వరలో సంచులు,పొట్లాలలో సరఫరా చేస్తుంది.

తెలుగు లలిత కళాతోరణం
రోజు సా. 6-30 గం.కు
4-2-87 బుధవారం
రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర మరియు గోవా జానపద నృత్యాలు
అందరూ ఆహ్వానితులు
కమీషనర్
తెలుగు సమాచారం KT-8/87 సాంస్కృతిక వ్యవహారాలశాఖ

రేపే బ్రహ్మాండమైన విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!
రేపటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు



ఉమ్మడిమొగుడు
నిర్మాత కె.వి.వి.సత్యనారాయణ • దర్శకత్వం జి.భాస్కరరావు

దీపక్ మహల్ ఎ/సి హైదరాబాద్ 11.15 2.00 6.00 9.00
చిత్రాంజలి ఎ/సి కింగ్రాబాద్ 11.00 2.00 6.00 9.00
మేనక ఎ/సి లాల్‌దర్వాజ 11.00 2.00 6.00 9.00
సురేష్ 70mm ఎ/సి సీతాఫల్‌మండి 11.45 2.45 6.45 9.45
కోణార్క్ 70mm ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11.45 2.45 6.45 9.45
శీష్‌మహల్ అమీర్‌పేట 11.45 2.45 6.45 9.45
శోభన ఎ/సి బాలానగర్ 11.00 2.0 6.00 9.00
నవరంగ్ ఎ/సి జాంబాగ్ 11.45 2.45 6.45 9.45
కుమార్ 70mm ఎ/సి కాచిగూడ (రోజు 2ఆటలు ఉ.10.30మ 1.30గం)
శామ్ ఎ/సి కైరతాబాద్ (ఉ॥ 10.45 గంలకు)
సుభాష్ ఎ/సి ముషీరాబాద్ (ఉ॥ 10.45 గం.కు)
శ్రీనివాస ఎ/సి రామచంద్రాపురం 12.00 3.30 7.00 9.30
కాకతీయ 70 ఎం ఎం ఎ/సి వరంగల్
వెంకట్రామ ఎ/సి వరంగల్
విజయ ఎ/సి హన్మకొండ
పవన్ 70 ఎం ఎం ఎ/సి సికింద్రాబాద్
పూర్ణాపిక్చర్ ప్యాలెస్ కొత్తగూడెం
అడ్వాన్సు బుకింగ్:— దీపక్ ఎ/సి, సుభాష్ ఎ/సి నందు 11.00 గం. నుండి 1.00 గం. వరకు 4.00 గం. నుండి 6.00 గం. వరకు అడ్వాన్సు బుకింగు
— శ్రీ సాయిరాం ఫిల్మ్స్

చదవండి